




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 27 గురువారం ఫిబ్రవరి 2025 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 163

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


# సాయం చేయండి

- కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు... పెండింగ్ అంశాలపైన సీఎం చర్చ
- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి 5 అంశాలపై ప్రధానికి నివేదిక
- అనుభవజ్ఞులు రంగంలోకి..ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపైన వివరణ..
- ఆర్ఆర్ఆర్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైల్ వేస్ టుకు
- రూ.24269 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి
- మూసీ నదికి పునర్జీవం కోసం రూ.20 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సాయం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. బుధవారంనాడు ప్రధాని మోదీతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపైన చర్చ జరిగింది. కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు... పెండింగ్ అంశాల పైన సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఐదు అంశాలపై ప్రధానికి నివేదిక ఇచ్చారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపైన రేవంత్ వివరించారు. మరింత అనుభవం ఉన్న వారిని రంగంలోకి దించే అంశంపైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానికి వినతులు ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రధానితో భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు ఇద్దరి మధ్య సమావేశం జరిగింది. రేవంత్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయాల గురించి వివరించారు. ఆర్ఆర్ఆర్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైల్ వేస్ టుకు రూ.24269 కోట్లు ఇవ్వాలని రేవంత్ విజ్ఞప్తి చేసారు. అదే విధంగా 55 కిలోమీటర్ల మేర పొడవు ఉన్న మూసీ నదికి పునర్జీవం కల్పించడం మూసీ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇందు కోసం మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని ప్రధానికి వివరించారు. ఈ ప్రాజెక్టు అవసరం గురించి ప్రత్యేకంగా రేవంత్ వివరించారు. రేవంత్ అభ్యర్దన ఇక, తెలంగాణకు 29 మంది ఐపీఎస్‌ల కొరత ఉందని ప్రధానికి తెలిపారు.

# ముగిసిన మహా కుంభమేళ



- మహాశివరాత్రి రోజుతో ముగిసిన మహా కుంభమేళా మహోత్సవం
- అర్ధరాత్రి దాటిన తర్వాత పెద్ద సంఖ్యలో వస్తున్న కోట్లాది భక్తులు..
- అనేక రికార్డులను నమోదు చేసిన మహా కుంభమేళా మహోత్సవం
- త్రివేణి సంగమం వద్ద చివరిరోజు 2 కోట్ల మంది పుణ్య స్నానాలు
- చివరిరోజు హెలికాప్టర్ ద్వారా భక్తులపై పూలు చల్లించిన సర్కార్

2

**ప్రయాగ్‌రాజ్-నవభూమిబ్యూరో**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ముగిసింది. 45 రోజులపాటు ఘనంగా జరిగిన కుంభమేళా ఉత్సవాలు బుధవారం ముగిశాయి. కుంభమేళా చివరి రోజు శివరాత్రి పర్వదినం కావడంతో దేశం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో మహా శివరాత్రినాడు కుంభమేళా ముగిసింది. మహా కుంభమేళా ముగింపు వేడుకలకు పదివేల మందికిపైగా నాగ సాదువులు కాశీ వీధుల గుండా దేవతా మూర్తుల విగ్రహాలతో 'హర్ హర్ మహాదేవ్' అంటూ భారీ ప్రదర్శన చేపట్టారు. కాగా, చివరి రోజైనా శివరాత్రి నాడు మహా కుంభమేళాకు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇందుకు తగినట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కుంభమేళా చివరి రోజునాడు సుమారు 2 కోట్లకుపైగా మంది భక్తులు ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. మహా కుంభమేళా చివరిరోజున హెలికాప్టర్ ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా అనేక రికార్డులను నమోదు చేసింది. పలు దేశాల జనాభా కంటే ఈ కుంభమేళాకు హాజరైన భక్తుల సంఖ్యే ఎక్కువ కావడం గమనార్హం. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ మహా కుంభమేళా గతంలో

తెలంగాణలో

# భారీగా పెట్టుబడులు

- వేలాది సంఖ్యలో ఉద్యోగావకాశాలు,ఉపాధి అవకాశాలు లభ్యం
- బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ 'ఆమ్జెన్' రాష్ట్రంలో భారీగా పెట్టుబడి
- 'ఆమ్జెన్' వల్ల సుమారు 3 వేల మందికి ఉపాధి అవకాశాలు
- గ్రీన్ ఫార్మా సిటీలో యూనిట్ల ఏర్పాటుకు 6 సంస్థలు ముందుకు
- మరో 11 కంపెనీలు పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధం
- బయో ఏషియా సదస్సు ముగింపు సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్న సంస్థలు, పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. బయో ఏషియా సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. బయో ఏషియా 2025 సదస్సుకు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందన్నారు. బయో ఏషియా చరిత్రలో ఈ ఏడాది సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు మంత్రి శ్రీధర్ బాబు, దేశ, విదేశాల నుంచి 4 వేల మంది ఫార్మా, హెల్త్ కేర్ ఇండస్ట్రీ లీడర్స్, పాలసీ మేకర్స్, ఆవిష్కర్తలు హాజరయ్యారు. హెల్త్, ఫార్మా రంగాలకు చెందిన 100 మంది నిపుణులు ఆయా రంగాల్లో నెలకున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బయో ఏషియా సదస్సులో 200కుపైగా బీటూబీ మీటింగ్స్ జరిగాయని, గత ఏడాది కంటే ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికాకు చెందిన బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ 'ఆమ్జెన్' రాష్ట్రంలో భారీగా పెట్టుబడి పెట్టిందని తెలిపారు. ఈ సంస్థ పెట్టుబడితో సుమారు 3 వేల మందికి

# నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు

- తెలుగురాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి
- తెలంగాణ,ఏపీలలో 6స్థానాలకు నేడు పోలింగ్..
- మార్చి 2న ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల వెల్లడి
- ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ,జనసేన దూరం



**అమరావతి-నవభూమిబ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికల ఓటింగ్ సమయం వచ్చింది. ఫిబ్రవరి 27న ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు జరగనుంది. అయితే ఈ ఎన్నికల్లో ఏ పార్టీల మధ్య గట్టి పోటీ ఉంది, వీటి ఫలితాలు ఎప్పుడు వస్తాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు జరుగుతుంది. ఈ సమయంలో రాష్ట్రంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్లు తమ ఓటరు గుర్తింపు కార్డులను తీసుకుని వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసింది. పోలింగ్ కేంద్రాల్లో సెక్యూరిటీ బృందాలు, ఎన్నికల అధికారులు, వాలంటీర్లను నియమించింది. ఓటర్లు సురక్షితంగా ఓటు వేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంది.

**తెలంగాణలో..** అయితే తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ (ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్) రెండు ఎమ్మెల్సీ స్థానాలు, అలాగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం (ఉపాధ్యాయ) ఎమ్మెల్సీ స్థానాల కోసం పోలింగ్ జరగనుంది. కరీంనగర్‌లో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు మొత్తం 56 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, ఇందులో 15 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి, 19 మంది నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్నారు.

**ఏపీలో ఎంత మంది..** ఇక ఏపీ విషయానికి వస్తే గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి

# ఇక అందరికీ పెన్షన్

- దేశంలోని పౌరుల కోసం కేంద్రం కొత్త పింఛను పథకం
- 60ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్ అమలు
- ఈ పథకంలో ఉద్యోగులు,ఉద్యోగంలేని వారు చేరొచ్చు
- ప్రస్తుతమున్న పొదుపు, పింఛను పథకాలను హేతుబద్ధీకరించి కొత్త పథకానికి శ్రీకారం

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

60ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్ అందించే ఉద్దేశంతో సార్వత్రిక పెన్షన్ పథకంపై కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి సామాజిక భద్రత పథకానికీ నోచుకోని నిర్మాణరంగ కార్మికులు, గిగ్ వర్కర్లు వంటి వారికి ప్రయోజనం కల్పించే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు కార్మిక శాఖ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

పదవీ విరమణ అనంతరం పింఛను అందించేందుకు ఉద్యోగులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఉంది. ఏదైనా కంపెనీలో వ్యక్తి పనిచేస్తున్నప్పుడు.. అతడి వేతనం నుంచి 12 శాతం చొప్పున అతడి ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. పనిచేస్తున్న సంస్థ సైతం అంతే మొత్తంలో జమ చేస్తుంది. ఇక్కడ ప్రభుత్వం ఎలాంటి జమ చేయడం

## ఇంగ్లండ్‌పై ఆఫ్ఘనిస్థాన్ సంచలన విజయం

- ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంగ్లండ్ అవుట్
- 50 ఓవర్లలో 7 వికెట్లకు 325 పరుగులు చేసిన ఆఫ్ఘన్ టీమ్
- 49.5 ఓవర్లలో 317 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్
- జో రూట్ సెంచరీ వృథా
- 5 వికెట్లతో రాణించిన అజ్మతుల్లా ఒమర్జాయ్

2



**దుబాయి-నవభూమిబ్యూరో**

ఛాంపియన్స్ ట్రోఫీలో నేడు సిసలైన సంచలనం నమోదైంది. ఆఫ్ఘనిస్థాన్ జట్టు అద్భుత పోరాటంతో ఇంగ్లండ్‌ను ఓడించింది. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘన్ జట్టు 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఇంగ్లండ్ జట్టును ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంటికి పంపింది.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘన్ టీమ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 325 పరుగులు చేసింది. ఓపెనర్ ఇబ్రహీం జాద్రాన్ రికార్డు సెంచరీ (177)తో అదరగొట్టాడు. అనంతరం 326

# పోసాని కృష్ణమురళి అరెస్ట్

- హైదరాబాద్ రాయదుర్గంలోని స్వగృహంలో పోసానిని అరెస్టు చేసిన ఏపీ పోలీసులు
- గతంలో సినిమా పరిశ్రమపై పోసాని చేసిన వ్యాఖ్యలపై అన్నమయ్య జిల్లా ఓబులవారి పల్లె పీఎస్‌లో కేసు నమోదు
- ఓబులవారిపల్లెకు పోసానిని తరలించి,రాజంపేట కోర్టులో హాజరుపర్చే అవకాశం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

సినీనటుడు పోసాని కృష్ణమురళీ అరెస్టయ్యారు. హైదరాబాద్ నగరంలోని రాయదుర్గంలో బుధవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో ఆయనపై ఏపీలో పలు కేసులు నమోదైన నేపథ్యంలో రాయచోటి పోలీసులు మైహోమ్ భుజా అపార్ట్‌మెంట్‌లో ఉన్న పోసాని కృష్ణమురళిని అదుపులోకి తీసుకున్నారు. రాయదుర్గం పోలీసులకు సమాచారం ఇచ్చిన అనంతరం పోసానిని అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణమురళిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో 196, 35(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద పోసానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం రాత్రి సంబేపల్లి ఎస్సై తన సిబ్బందితో రాయదుర్గం చేరుకుని పోసానిని అరెస్ట్ చేశారు. గురువారం ఉదయానికి పోసానిని ఓబులవారిపల్లెకు తరలించే అవకాశం ఉంది. ఆ తర్వాత రాజంపేట కోర్టులో పోసానిని హాజరుపరిచనున్నట్లు సమాచారం. కాగా, అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదానికి దిగారు. తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడంతో అతికష్టం మీద పోసానిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే, పోసానిని భోజనం కూడా చేయనీయకుండా పోలీసులు అరెస్ట్ చేశారని ఆయన కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. పోసాని కృష్ణమురళి అరెస్ట్ పోసానిపై ఏపీ వ్యాప్తంగా కేసులు కాగా, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లపై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణమురళీపై పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. కొన్ని చోట్ల నాన్ బెయిలబుల్ కేసులు నకూడా పోసానిపై నమోదు కావడం గమనార్హం.

# రంగంలోకి 'మార్కోస్'

- నేడు రెస్క్యూ ఆపరేషన్లో కీలకదశ..సంఘటనాస్థలానికి చేరుకునే అవకాశం
- అధునాతన కెమెరాలను, పరికరాలను ఉపయోగించడానికి అనువుగా రంగంలోకి మార్కోస్‌ను దించిన సైన్యం
- ఎక్కడైనా ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సహాయక చర్యలకు దిగే సత్తా ఉన్న ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ (మార్కోస్)తో సత్ఫలితాలు

2



**నాగర్‌కర్నూలు-నవభూమిబ్యూరో**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచిపోయినా, సొరంగంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది జాడ ఇంతవరకు తెలియలేదు. ఈనెల 22వ తేదీన టన్నెల్ ప్రమాదం జరిగిన నాటి నుంచి గత నాలుగు రోజులుగా 8 మంది కార్మికులు లోపలే చిక్కుకునిపోయారు. ప్రస్తుతం కొనసాగుతున్నప్పటికీ ఇప్పటి వరకు వీరి జాడ దొరకలేదు. టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద ప్రతికూల పరిస్థితి టన్నెల్ బోరింగ్ మిషన్ వద్ద పరిస్థితి అర్థం కాకుండా ఉండటంతో దీనిని అంచనా వేయడానికి 34 మందితో కూడిన సైన్యం, ఎన్డిఆర్ఎఫ్ ల ప్రత్యేక బృందం మంగళవారం సొరంగంలోకి వెళ్ళింది. ప్రస్తుతం అక్కడ తక్షణ సహాయక చర్యలకు పరిస్థితులు అనుకూలంగా లేనట్టు వారు అంచనా వేశారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కదిలిస్తే టన్నెల్ కూలిపోయే ప్రమాదం ఉందని వారు చెప్పినట్టుగా తెలుస్తుంది. చివరి 40 మీటర్లు సహాయక చర్యలకు సవాల్ ముఖ్యంగా 13.85 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో చివరి 40 మీటర్లు సహాయక చర్యలకు సవాల్ గా మారింది. టన్నెల్లో 15 అడుగుల ఎత్తులో పదివేల క్యూబిక్ మీటర్ల మీద బురద పేరుకుపోయిందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు. దీంతో ఆ బురదను బయటకు తీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దట్టమైన చీకటితో పాటు గాలి కూడా లేకపోవడంతో అక్కడ

# జనసేనలోకి చంద్రబాబు సన్నిహిత నేత?

- మార్చి 14న పిఠాపురంలో జనసేన ప్లీనరీలో పలువురి చేరికలు
- చంద్రబాబు మంత్రివర్గంలో పని చేసిన సీనియర్ నేత ఇప్పుడు జనసేనలోకి
- టీడీపీలో సుదీర్ఘ కాలం పని చేసి,వైసీపీలో చేరిన నేత సిద్దా రాఘవరావు
- టీడీపీలో చేరేందుకు విశ్వప్రయత్నాలు చేసి,చివరికి జనసేనలో చేరనున్న సిద్ధా



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిలో కొనసాగుతూనే రాజకీయంగా బలం పెంచుకోవటం పైన జనసేన, బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. వైసీపీ ఎన్నికల్లో ఓడిన తరువాత పలువురు నేతలు కూటమి పార్టీల్లో చేరుతున్నారు. మార్చి 14న పిఠాపురంలో జనసేన ప్లీనరీ నిర్వహించనున్నారు. ప్లీనరీ వేళ పలువురు నేతలు జనసేనలో చేరేందుకు రంగం సిద్దం అయింది. ప్రకాశం జిల్లా నుంచి గతంలో చంద్రబాబు మంత్రివర్గంలో పని చేసిన సీనియర్ నేత ఇప్పుడు జనసేనలో చేరేందుకు రంగం సిద్దమైంది. జనసేనలోకి కీలక నేత 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిన తరువాత పలువురు ముఖ్య నేతలు పార్టీ వీడారు. తమ రాజకీయ భవిష్యత్ కోసం కూటమి పార్టీల్లో చేరుతున్నారు. జగన్ బంధువు.. వైసీపీలో ముఖ్య నేతగా వ్యవహరించిన బాలినేని ఇప్పుడు ప్రకాశంలో తన బలం నిరూపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో వైసీపీలో కీలకంగా పని చేసిన నేతలను జనసేనలోకి తీసుకొచ్చే వ్యూహాలు అమలు చేస్తున్నారు. తాజాగా ఒంగోలుకు చెందిన వైసీపీ కార్పోరేటర్లను జనసేనలో చేర్పించటంలో కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు ముఖ్య నేతలపై ఫోకస్ చేసారు. టీడీపీ టు జనసేన ప్రకాశం జిల్లాలో టీడీపీలో సుదీర్ఘ కాలం పని చేసిన నేత సిద్దా రాఘవరావు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడుగానూ పని చేసారు. 2014 లో దర్శి నుంచి గెలిచి చంద్రబాబు ప్రభుత్వం రవాణా శాఖ మంత్రిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా పోటీ చేసారు. ఆ ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన మాగుంట

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం.. ఆ ప్రాంతానికి చేరుకున్న రెస్క్యూ బృందాలు..



**మహబూబ్‌నగర్-నవభూమి:** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కనుగొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. టన్నెల్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతంలో నీళ్లు ఉబికి వస్తుండటంత, బురద ఎక్కువగా ఉండట, విద్యుత్ లేకపోవడం వంటి సమస్యలతో రెస్క్యూ టీమ్‌కు అక్కడి పరిస్థితులు అడ్డంకిగా మారాయి. పైభాగంలో పెద్ద ఎత్తున జలరాశి ఉన్నదని, పై నుంచి సొరంగంలోకి వెళ్లే అవకాశం ఏమాత్రం లేదని, అక్కడ ముట్టుకుంటే కూలిపోయే ప్రమాదం ఉన్నదంటూ నేషనల్ జియోగ్రాఫిక్ సర్వే ఏజెన్సీ నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎలా ముందుకు వెళ్లాలనే విషయమై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి టన్నెల్ వద్ద ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.
కాగా, సహాయక చర్యల్లో భాగంగా ఐదో రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. టన్నెల్‌లో ప్రధాన అడ్డంకిగా ఉన్న చివరి 40 మీటర్ల ప్రదేశాన్ని కూడా సహాయక బృందాలు దాటాయి. సొరంగంలో సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి నిండిపోయింది. పూడిపోయిన మట్టి తీస్తే తప్ప టన్నెల్ బోరింగ్ మిషన్ ముందుభాగానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అయితే పైభాగంలో పెద్ద ఎత్తున జలరాశి ఉన్నదని, పై నుంచి సొరంగంలోకి వెళ్లే అవకాశం ఏమాత్రం లేదని, అక్కడ ముట్టుకుంటే కూలిపోయే ప్రమాదం ఉన్నదంటూ నేషనల్ జియోగ్రాఫిక్ సర్వే ఏజెన్సీ నివేదిక ఇచ్చింది. మరోవైపు సొరంగంలో లైనింగ్ లేని చోట డ్రిల్లింగ్ చేసిన ప్రదేశం కూడా ఏ క్షణమైనా మళ్లీ కూలవచ్చని అంచనా వేస్తున్నారు.




## కొత్త రేషన్ కార్డులపై కీలక అప్డేట్.. చిప్‌తో కొత్త కార్డులు..




**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమైంది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల ద్వారా 1.50 లక్షల అప్లికేషన్లు వచ్చాయని సివిల్ సప్లయ్స్ అధికారులు వెల్లడించారు. కులగణన సర్వే, గతంలో వచ్చిన అప్లికేషన్లు అన్నీ కలిపి ఈ సంఖ్య 10 లక్షలకు చేరినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల మార్పుల కోసం 20 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని సమాచారం. మార్చి 1న లక్ష కొత్త కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఉమ్మడి జిల్లాలను మినహాయించి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే కొత్త రేషన్ కార్డులు గతంలో మాదిరి కాకుండా.. స్మార్ట్ కార్డుల రూపంలో ఇవ్వాలని భావిస్తోంది. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్, యూనిక్ నెంబర్‌తో కార్డులు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. కార్డుల తయారీ కోసం షార్ట్ టెండర్ పిలిచే పనిలో సివిల్ సప్లయ్ అధికారులు నిమగ్నమయ్యారు. కార్డు నమూనా అప్రూవల్‌కోసం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు ఫైల్ పంపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే కార్డుల ప్రింటింగ్ ప్రక్రియను మొదలుపెట్టనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షలకు పైగా పాత రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా.. వారితో పాటుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి కార్డులు ఇవ్వనున్నారు. పాతవి, కొత్తవి అన్నీ కూడా స్మార్ట్ చిప్‌తో కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్మార్ట్ రేషన్ కార్డుపై ఎవరి ఫొటోలు ఉండవని.. కేవలం ఆధార్ తరహాలో యూనిక్ నెంబర్ మాత్రమే ఉంటుందని సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ అధికారులు చెబుతున్నారు. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్‌తో ఉండే ఈ కార్డును తయారు చేయనుండగా.. స్వైప్ చేస్తే పాయింట్ ఆఫ్ సేల్ మెషి న్‌లో లబ్ధిదారుల పేర్లు, ఆధార్ నెంబర్లు, అడ్రస్, ఇతర వివరాలు డిస్ ప్లే కానున్నాయి. యూనిక్‌నెంబర్ ఎంటర్ చేసినా, కార్డును స్వైప్ చేసినా పీఓఎస్ మెషిన్‌లో వివరాలు వచ్చేలా రూపొందిస్తున్నారు. ఈ స్మార్ట్కార్డు తో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేస్తున్నారు.

## శివనామ స్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు..



**హైదరాబాద్-నవభూమి:**మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. బుధవారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ముక్కంటికి జలాభిషేకం చేసి పత్రి సమర్పిస్తున్నారు. ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. లింగమయ్య దర్శనం కోసం క్యూలైన్లలో బారులుతీరారు. ఓం నమఃశివాయ్య పంచాక్షరీ మంత్రంతో ఆలయాలు మారుమోగుతున్నాయి. వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొన్నది. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో అర్ధనారీశ్వరుడి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతున్నది. ఆలయ అర్చకులు వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి అద్దాల మండపంలో అనువంశిక అర్చకులతో మహాలింగార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి లింగోద్భవ సమయంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శివనామస్మరణతో శైవక్షేత్రాలు మారుమోగుతున్నాయి. వేయిస్తంభాల గుడిలో స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భూపాలపల్లి జిల్లా కాళేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి శోభ నెలకొంది. కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. స్వామివారికి మారేడు దళాలు సమర్పించి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం 4.35 గంటలకు శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం జరుగనుంది. రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ జరుగుతుంది. తెలంగాణ నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు కాళేశ్వరానికి తరలివస్తున్నారు. దీంతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. నిజామాబా జిల్లాలోని కంఠేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే కంఠేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. హైదరాబాద్ శివార్లలోని కీసరకు భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకోవడానికి భారీగా తరలివస్తున్నారు. నగరంలోని పంజాగుట్టలో ఉన్న దుర్గా భవానీ ఆలయంలో.. దుర్గమల్లేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు అభిషేకంలో పాల్గొన్నారు. హర హర శంభో.. శివ శివ శంభో అంటూ భక్తులు శివలింగానికి అభిషేకం నిర్వహించారు. మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ.. రుద్రపారనం నిర్వహించారు. ఇవాళ రాత్రి శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నారు. ఓం నమ శివాయ అంటూ భక్తులు పరవశంతో పలికారు. దుర్గామల్లేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని చంద్రమౌళీశ్వర ఆలయంలో వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుంటున్నారు. ఖమ్మం జిల్లా రూరల్ మండల పరిధిలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి తొలి అభిషేకం నిర్వహించిన అనంతరం లాంఛరంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలి అభిషేక పూజలో మండల తాసిల్దార్ పి రాంప్రసాద్ దేవాలయం శేషయ్య లు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎలా వేయాలి?



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి (ఫిబ్రవరి 27న) జరగనుంది. ఈ ఎన్నికకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల బరిలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి, బీజేపీ నుంచి అభ్యర్థులు బరిలో నిలవగా.. బీఆర్ఎస్ పోటీ చేయట్లేదు. కాగా.. ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు. కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానానికి మొత్తంగా 56 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా.. పోటీ మాత్రం ప్రధాన పార్టీల మధ్యే నెకొంది. మరోవైపు.. కరీంనగర్ పట్టభద్రుల నియోజవకర్గంలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,18,060 మంది పురుషులు, 1,23,250 మంది మహిళలు, ఇతరులు ముగ్గురు ఉన్నారు. అదేవిధంగా కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొత్తం 25,921 మంది ఓట్లర్లు ఉన్నారు. అయితే.. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మిగతా ఎన్నికలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. ఓటర్ల ఎంపిక, పోలింగ్ విధానంతో పాటు ఓట్లు వేసే పద్ధతి కూడా విభిన్నంగా ఉంటుంది. ఆ వివరాలు సవివరంగా తెలుసుకుందాం..
సాధారణ ఎన్నికల్లో అయితే.. పార్టీల తరపున నిలబడిన అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తును కేటాయిస్తుంది. పోలింగ్ రోజున ఈవీఎం మిషన్లు ఏర్పాటు చేస్తారు. అందులో అభ్యర్థి పేరుతో పాటు గుర్తు కూడా ఉంటుంది.. దానిపై నొక్కితే ఓటు వేసినట్టే. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసే ఛాన్స్ ఉంటుంది. కానీ.. ఈ ఎన్నికల్లో మొత్తం బిన్నంగా ఉంటుంది. పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీల తరపున అభ్యర్థులు నిలబడినా.. వారికి ఎలాంటి గుర్తులను ఎన్నికల సంఘం కేటాయించదు. ఈవీఎం మిషన్లు అసలే ఉండవు. కేవలం బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది. ఆ బ్యాలెట్ పేపర్ మీద కూడా కేవలం అభ్యర్థుల పేర్లు మాత్రమే ముద్రిస్తారు.
ప్రత్యేకంగా.. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థుల సంఖ్య మరీ ఎక్కువగా ఉంటుంది. రాజకీయ పార్టీలకు చెందిన నేతలే కాకుండా.. స్వతంత్ర అభ్యర్థులు (కనీసం విద్యార్థత డిగ్రీ కలిగి ఉండాలి) కూడా చాలా మంది పోటీ చేసే అవకాశం ఉంటుంది. దీంతో.. బ్యాలెట్ పేపర్ కూడా న్యూస్ పేపర్ సైజులో ఉండే అవకాశం ఉంటుంది. మరోవైపు.. ఈ ఎన్నికల్లో ఓటు కూడా అందరూ వేయలేరు. కనీసం ఉన్నత విద్యార్హత (డిగ్రీ) కలిగి ఉండాలి. సదరు నియోజకవర్గానికి చెందిన పట్టభద్రులు ముందుగానే దరఖాస్తు చేసుకుంటేనే.. ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఇక.. పోలింగ్ రోజున ఓటు వేయటం ఓటర్లకు పెద్ద టాస్క్. పోలింగ్ బూతులోకి వెళ్లగానే.. అధికారి మనకు ఓ బ్యాలెట్ పేపర్, పెన్ను ఇస్తారు. ఆ పెన్నుతో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. సొంతంగా తీసుకెళ్లిన పెన్నుతోనో, స్కెచ్‌తోనే వేస్తానంటే కుదరదు. అలా వేసినా ఆ ఓటు చెల్లకుండా పోతుంది. ఇక.. పదుల సంఖ్యలో ఉండే అభ్యర్థుల పేర్లతో న్యూస్ పేపర్‌ను తలపించేలా బ్యాలెట్ పేపర్ ఉంటుంది. అందులో కేవలం అభ్యర్థుల పేర్లు ఉండగా.. ఆ పేర్లకు ముందు ఓ బాక్స్ ముద్రించి ఉంటుంది. అయితే.. సార్వత్రిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరో ఒక్క అభ్యర్థికి మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుంది. ఒకరి కంటే ఎక్కువ మందికి ఓటేస్తే.. అది కాస్త చెల్లకుండా పోతుంది. కానీ.. ఇక్కడ మాత్రం వాటికి పూర్తి భిన్నం. ఒక ఓటరు ఎంత మందికైనా ఓటు వేసుకోవచ్చు.. కానీ అది ప్రాధాన్యత క్రమంలోనే వేయాల్సి ఉంటుంది.
పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నుతో.. అభ్యర్థుల పేర్లకు ముందున్న బాక్సుల్లో 1, 2, 3, 4, 5 ఇలా ప్రాధాన్యత క్రమంలో నెంబర్లు వేయాల్సి ఉంటుంది. మొదటి ప్రాధాన్యత ఓటు మాత్రం తప్పక వేయాల్సి ఉంటుంది. ఒక్కరికి మాత్రమే ఓటు వేయొచ్చు.. లేదా అందులో కొంత మందికి వేయొచ్చు... లేదా అందరికీ వేయవచ్చు. అది మన ఇష్టం. కానీ.. ప్రాధాన్యత క్రమం మాత్రం కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. ఉదాహరణకు.. మొదటి ప్రాధాన్యత వేసి, రెండో ప్రాధాన్యత ఓటు వేయకుండా.. మూడో ప్రాధాన్యత వేస్తే మాత్రం ఓటు చెల్లకుండా పోతుంది. కాబట్టి.. ఎంత మందికి ఓటు వేసినా.. ప్రాధాన్యత క్రమాన్ని జాగ్రత్తగా చూసుకుని వేయాల్సి ఉంటుంది. ఇక.. బ్యాలెట్ పేపర్పై కేవలం 1, 2, 3, 4, 5 అంకెలను మాత్రమే రాయాల్సి ఉంటుంది. రోమన్ అంకెలు కానీ, ఒకటి, రెండు అని తెలుగులోనో.. వన్, టూ, త్రీ అని ఇంగ్లీషులోనో.. ఇవన్నీ కాదని.. టిక్ (రైట్ మార్క్) పెట్టటమో చేస్తే.. ఆ ఓటు కూడా చెల్లదు. కచ్చితంగా 1, 2, 3 అంటూ ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేయాల్సి ఉంటుంది. అలా.. మనం వేయాలనుకున్న వారికి ఓటు వేసి.. ఆ బ్యాలెట్‌ను మళ్లీ ఎప్పటిలా మడిచి.. బాక్సులో వేస్తే సరిపోతుంది.
ఇక.. ఓటు వేసేందుకు వెళ్లినప్పుడు ఓటరు తన వెంట.. ఓటర్ ఐటీ కార్డు లేదా.. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఫొటోతో కూడిన సర్వీస్ ఐడెంటిటీ కార్డ్, పాన్ కార్డు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీలకు జారీచేసిన అధికార గుర్తింపు పత్రం, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లకు సంబంధిత విద్యా సంస్థలు జారీచేసిన గుర్తింపు కార్డు, యూనివర్సిటీలు జారీచేసిన డిగ్రీ, డిప్లొమా ఒరిజనల్ సర్టిఫికేట్లు, దివ్యాంగులకు జారీచేసిన అధికారిక గుర్తింపు కార్డు ఇలా ఏదో ఒకటి తీసుకెళ్లి.. బూతులో ఉన్న పోలింగ్ ఆఫీసర్‌కు చూపించాల్సి ఉంటుంది.

# ముగిసిన మహా కుంభమేళ

**(1వపేజీ తరువాయి)**ఎన్నడూ లేనంతగా మరింత ఘనంగా, దైవికంగా నిర్వహించారు. దేశం నంచేగాక ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. సామాన్యుల నుంచి ప్రముఖ వ్యక్తుల వరకు పవిత్ర స్నానం ఆచరించడానికి ఈ మహా కుంభమేళాకు చేరుకున్నారు. చివరి రోజు అర్ధరాత్రి వరకు మహా కుంభమేళాలో భక్తులు స్నానమాచరించారు. మంగళవారం వరకు త్రివేణి సంగమంలో 66 కోట్లకు పైగా ప్రజలు పవిత్ర స్నానాలు ఆచరించారు. ఫిబ్రవరి 13న ఫెయిర్ అడ్మినిస్ట్రేషన్ డేటా ప్రకారం, 2025 మహా కుంభమేళాలో 45 రోజుల్లో 66.21 కోట్ల మంది త్రివేణి సంగమంలో స్నానం చేసి, ప్రపంచంలోని మరే ఇతర కార్యక్రమంలోనూ లేని చారిత్రక రికార్డును సృష్టించారు. ఈ సంఖ్య భారతదేశ జనాభాలో దాదాపు 50%, ఇది అనేక యూరోపియన్ దేశాల జనాభా కంటే ఎక్కువ. ఈ 45 రోజుల కార్యక్రమంలో ఆరు ప్రధాన స్నానోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. మహా కుంభమేళాలో పలువురు రాజకీయ నాయకులతోపాటు బాలీవుడ్ ప్రముఖులు పవిత్ర స్నానాలు ఆచరించారు. బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, విక్కీ కౌశల్, కత్రినా కైఫ్, పంకజ్ త్రిపాఠి వంటి ప్రముఖులతో పాటు రెమో డిసౌజా, షాన్, కైలాష్ ఖేర్, శేఖర్ సుమన్, ఉదిత్ నారాయణ్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. మహా కుంభమేళాకు తరలివచ్చిన ప్రముఖులు దేశంలోని కోటీశ్వరులైన వ్యాపారవేత్తలు మహా కుంభమేళాకు వచ్చారు. ముఖేష్ అంబానీ తన కుటుంబంతో పాటు, గౌతమ్ అదానీ, అనిల్ అంబానీ, ఓలాకు చెందిన భవిష్ అగర్వాల్, లక్ష్మీ మిట్టల్, ఆనంద్ పిరమల్, అశోక్ హిందూజా వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సహా రాజకీయ నాయకులు కూడా మహా కుంభమేళాకు తరలివచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అనేక మంది కూడా పవిత్ర స్నానాల కోసం సంగం చేరుకున్నారు. వీరితోపాటు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర మంత్రులు, అసెంబ్లీ స్పీకర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, రాష్ట్ర మంత్రులు కూడా ఇందులో పాల్గొన్నారు.

# జనసేనలోకి చంద్రబాబు సన్నిహిత నేత?

**(1వపేజీ తరువాయి)**శ్రీనివాసుల రెడ్డి గెలుపొందారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరు వాత సిద్దా ఆ పార్టీలో చేరారు. 2024 ఎన్నికల్లో సిద్దా దర్శి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించారు. కానీ, అక్కడ బూచేపల్లి ఉండటంతో సీటు దక్కలేదు. ప్లీనరీ వేదికగా ఇక, 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సిద్దా రాఘవరావు వైసీపీకి రాజీ నామా చేసారు. తిరిగి టీడీపీలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. చంద్రబాబుతో సిద్దాకు మంచి సాన్నిహిత్యం ఉంది. జిల్లాకు చెందిన టీడీపీ నేతలు తిరిగి పార్టీలోకి తీసుకునేందుకు చేసిన ప్రయ త్నాలు ఫలించలేదు. ఇప్పుడు బాలినేని శ్రీనివాస రెడ్డి తాజాగా సిద్దా రాఘవరావును జనసేనలోకి తీసుకెళ్లేందుకు పవన్ తో చర్చించినట్లు సమాచారం. సిద్దాం సైతం జనసేనలో చేరేందుకు వచ్చే నెల 14న ముహూర్తంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. పిఠాపురంలో జరిగే జనసేన ప్లీనరీ వేదికగా సిద్దా జనసేన కండువా కప్పుకోవటం లాంఛనంగా తెలుస్తోంది.

# ప్రొడ్యూసర్ మృతిపై రేవంత్ సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్-నవభూమి:**'గం గం గణేశా' నిర్మాత కేదార్ మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత కొంతకాలంగా డ్రగ్స్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న వారు చనిపోతున్నారని అన్నారు. కేదార్ మృతి వెనుక కూడా కుట్రకోణం దాగి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.
దుబాయ్ లో కన్నుమూసిన తెలుగు సినిమా నిర్మాత కేదార్ మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దుబాయ్ లో ఓ వివాహ వేడుక కు హాజరైన కేదార్ సెలగంశెట్టి ఆ తర్వాత తాను విడిది చేసిన హొటల్ లో తుది శ్వాస విడిచారు. నిద్రలోనే ఆయన కన్నుమూశారన్నది ప్రాథమిక సమాచారం కాగా మాదక ద్రవ్యాలను అతిగా తీసుకున్నారనే వార్తలూ వచ్చాయి. అంతేకాదు... బీఆర్ఎస్ కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కూడా కేదార్ తో పాటు అదే రూమ్ లో ఉన్నారని కొన్ని మీడియా వర్గాలు కథనాలను ప్రసారం చేశాయి. అయితే... తనపై వచ్చిన ఈ ఆరోపణలను తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఖండించారు.
కేదార్ సెలగంశెట్టికి తెలుగు సినిమా రంగంలోని ప్రముఖులతో పరిచయాలు బాగా ఉన్నాయి. గతంలో ఓ పబ్ ను నిర్వహించిన ఆయన గత యేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ రాడిసన్ హొటల్ లో జరిగిన ఓ పార్టీలో డ్రగ్స్ వాడిన కేసులో విచారణ ఎదుర్కొన్నారు. ఆయనే డ్రగ్స్ సప్లయ్ చేశారని తొలుత ఆరోపించిన పోలీసులు, ఆ తర్వాత కేదార్ డ్రగ్స్ బాధితుడని గుర్తించారు. గతంలో సుకుమార్ డైరెక్షన్ లో విజయ్ దేవరకొండ హీరోగా ఓ సినిమా నిర్మిస్తున్నట్టు కేదార్ ఓ ప్రకటన చేశారు. కానీ అది కార్యరూపం దాల్చలేదు. ఈ లోగా విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ హీరోగా 'గం గం గణేశ' మూవీని కేదార్ నిర్మించారు. రకరకాల కారణాలతో విడుదలలో జాప్యం జరిగిన ఈ సినిమా పరాజయం పాలైంది. అయితే... తాజా పరిణామాలతో కేదార్ నుండి తీసుకున్న అడ్వాన్స్ ను విజయ్ దేవరకొండ వెనక్కి తిరిగి ఇచ్చాశాడని తెలుస్తోంది.
ఇదిలా ఉంటే... బుధవారం న్యూఢిల్లీ వెళ్ళిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడ మీడియాతో కేదార్ మరణం గురించి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. గత కొంతకాలంగా డ్రగ్స్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తులు చనిపోతున్నారని, దీనిపై మీడియా దృష్టి పెట్టాలని ఆయన కోరారు. తమకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే... దీనిపై కూలంకషంగా విచారణ జరుపుతామని అన్నారు. తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్... ఇలాంటి విషయాలపై ఎందుకు విచారణ కోరరని రేవంత్ ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో చనిపోతున్న వారికీ, కేటీఆర్ కు అనుబంధం ఉందనే అనుమానం వచ్చేలా రేవంత్ రెడ్డి మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల 'పుష్ప-2' విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన నేపథ్యంలో సీఎం తీవ్రవ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి చిత్రసీమకు చెందిన నిర్మాత మృతి సందర్భంగానూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి.

## సాయం చేయండి

**(1వపేజీ తరువాయి)**సెమీ కండక్టర్ మిషన్, అడ్వాన్స్ సెమీ కండక్టర్ అండ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చర్ హబ్బుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని మోదీకి వెల్లడించారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్ట్‌ల స్థితిని ప్రధానికి వివరించారు. అన్నింటిని విన్న ప్రధాని కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎస్ఎల్ బీసీ ఘటన పైన రేవంత్ ఈ సమావేశంలో వివరించారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఆపరేషన్.. ఈ ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మంది గురించి ప్రధాని ఆరా తీసినట్లు సమాచారం. టన్నెల్ సహాయక చర్యలు.. ఎదురవుతున్న ఆటంకాల గురించి సీఎం రేవంత్ సాంకేతిక అంశాలను వివరించారు. టన్నెల్ సహాయక చర్యల కోసంఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్‌ను రంగంలోకి దించే అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసిన రేవంత్.. రాష్ట్రంలో వాటి అవసరాలను వివరించారు. అదే విధంగా ఏపీ పునర్విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. పలువురు కేంద్రమంత్రులను కూడా రేవంత్ కలవనునున్నారు.

## భారీగా పెట్టుబడులు

**(1వపేజీ తరువాయి)**ఉపాధి లభిస్తుందని చెప్పారు. సదస్సులో మొత్తం 84 స్టార్టప్స్ సదస్సులో పాల్గొన్నాయన్నా రు. ఆవిష్కరణలకు అండగా ఉండేందుకు, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేం దుకు, పరిశ్రమలతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు పిలు పునిచ్చారు. తెలంగాణకు భారీ పెట్టుబడులు బయో ఏషియా సదస్సులో భాగంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. గ్రీన్ ఫార్మా సిటీలో తమ యూనిట్ల ఏర్పాటుకు ఆరు సంస్థలు ముందుకు వచ్చాయి. తాజాగా, మరో 11 కంపెనీలు పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ సంస్థలు రూ. 5445 కోట్ల పెట్టుబడితో కొత్తగా 9800 ఉద్యోగాలు కల్పిస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

## ఇక అందరికీ పెన్షన్

**(1వపేజీ తరువాయి)**లేదు. దీంతో పాటు సంఘటిత రంగంలో పనిచేసే వారి కోసం అటల్ పెన్షన్ యోజన, వీధి వ్యాపారుల కోసం ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్థాన్ యోజన, రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ మాన్థాన్ యోజన వంటి పథకాలు ఉన్నాయి. వీటికి కొంత మొత్తం పౌరులు చెల్లిస్తుండగా. ఇంకొంత మొత్తం ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో పౌరులందరికీ ఒకటే తరహా పెన్షన్ పథకం తేవాలని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న పొదుపు, పింఛను పథకాలను హేతుబద్ధీకరించి ఈ కొత్త పథకానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉద్యోగ చేస్తున్న వారితో పాటు ఉద్యోగంలో లేనివారు సైతం ఈ స్కీమ్లో చేరొచ్చు. అంటే స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నవారూ దీంట్లో చేరొచ్చన్నమాట.

## ఇంగ్లండ్‌పై ఆఫ్ఘనిస్థాన్ సంచలన విజయం

**(1వపేజీ తరువాయి)**పరుగుల లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ దాదాపు గెలిచినంత పనిచేసింది. చివరి ఓవర్లో ఆ జట్టు గెలవాలంటే 13 పరుగులు అవసరం కాగా... కేవలం 4 పరుగులే చేసి ఓటమిపాలైంది. ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 317 పరుగులకు ఆలౌట్ అయింది.
ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో సీనియర్ ఆటగాడు జో రూట్ సెంచరీ సాధించాడు. రూట్ 111 బంతుల్లో 120 పరుగులు చేశాడు. బెన్ డకెట్ 38, కెప్టెన్ జోస్ బట్లర్ 38, జేమీ ఓవర్టన్ 32, హ్యారీ బ్రూక్ 25 పరుగులు చేశారు. ఆఫ్ఘన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ 5 వికెట్లు తీయడం విశేషం. మహ్మద్ నబీ 2, ఫజల్ హక్ ఫరూఖీ 1, రషీద్ ఖాన్ 1, గుల్బదిన్ నాయబ్ 1 వికెట్ తీశారు.
ఈ విజయంతో ఆఫ్ఘనిస్థాన్ గ్రూప్-బి నుంచి సెమీస్ అవకాశాలు మెరుగుపర్చుకోగా... ఇంగ్లండ్ వరుసగా రెండు ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## రంగంలోకి 'మార్కోస్'

**(1వపేజీ తరువాయి)**సహాయక చర్యలకు ఇబ్బంది నెలకొంది. రంగంలోకి మార్కోస్ అధునాతన కెమెరాలను, పరికరాలను ఉపయోగించడానికి అవకాశం లేకుండా ఉంది. దీంతో కార్మికుల కోసం నేడు ఆపరేషన్ చేపట్టనున్నారు. నేల మీదైనా, నీటి మీదైనా, ఆకాశంలోనైనా, ఎక్కడైనా ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సహాయక చర్యలకు దిగే సత్తా ఉన్న ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ సభ్యులని మార్కోస్ అని పిలుస్తారు. కార్గిల్ తో పాటు కాశ్మీర్ తదితర ప్రాంతాలలో ప్రతికూల పరిస్థితులలోనూ ఫలితాలను సాధించిన చరిత్ర మార్కోస్ టీంకు ఉంది. మార్కోస్ తో పాటు బీఆర్వో టీం కూడా మార్కోస్‌తో పాటు బోర్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ టీం కూడా సొరంగంలో చిక్కుకున్న వారి కోసం రంగంలోకి దిగుతుంది .గుట్టలు, పర్వత ప్రాంతాలు, సొరంగాల నిర్మాణాలు నిర్వహణ రికార్డ్ బీఆర్వోకు ఉంది. ఈ రోజు అత్యంత కీలకమైన రెస్క్యూ ఆపరేషన్ జరుపుతున్నారు. దీని కోసం మార్కోస్ టీం రంగంలోకి దిగింది.

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు

**(1వపేజీ తరువాయి)**పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు, విశాఖ-విజయనగరం, శ్రీకాకుళం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో 60 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 939 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఎన్నికలు జరుగనున్నాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 6,62,100 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్ కాస్టింగ్ అమలు చేస్తున్నామని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు.
**ఫలితాలు ఎప్పుడంటే..**ఈ ఎన్నికల ఫలితాలు మార్చి 2న విడుదల కానున్నాయి. ఈ ఫలితాలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారనున్నాయి. ఎందుకంటే ఇటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ కూడా ఈ ఎన్నికల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నాయి.
**టీడీపీ, బీజేపీ మధ్య..**మరోవైపు ఈ ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కూడా కీలకం కానున్నాయి. ఎందుకంటే ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ, బీజేపీ మధ్య పోటీ జరుగుతోంది. వైసీపీ, జనసేన తమ అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో ఆయా పార్టీల గెలుపు తర్వాత విభేదాలు వస్తాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఇక గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ, పీడీఎఫ్ అభ్యర్థి మధ్య పోటీ నెలకొంది. ఈ స్థానంలో కూడా అధికార టీడీపీకి విజయం సాధించడం చాలా కీలకం. ఈ నేపథ్యంలో ఓటర్లు కొత్తగా వచ్చిన ప్రభుత్వం విషయంలో ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి మరి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




## విద్యార్థుల ఆత్మహత్యలకు చెక్.. కోటాలోని హాస్టళ్లకు కొత్త మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ-నవభూమి:**పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు వచ్చే విద్యార్థుల జీవన వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ ప్రచారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో ఉన్న మొత్తం 4 వేల హాస్టళ్లలో భద్రత, జాగ్రత్తలపై చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గతంలో వసతి గృహాల యాజమాన్యాలు డిపాజిట్‌గా ఏడాది మొత్తం ఫీజును మొదట్లోనే వసూలు చేసేవి. ఇకపై ఆ ఫీజును రూ.2 వేల వరకు మాత్రమే వసూలు చేసేలా నిబంధనలు విధించారు.కోటా జిల్లా కలెక్టర్ డాక్టర్ రవీంద్ర గోస్వామి ఈ మేరకు మార్గదర్శకాలను ప్రకటించారు. కోటా కేర్స్ క్యాంపెయిన్‌లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా హాస్టల్ గదుల్లో స్ప్రింగ్ తరహా సీలింగ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వసతి గృహాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తామన్నారు.ఇది మాత్రమే కాకుండా.. విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు వీలుగా వన్ టైమ్ పాస్ ప్రాతిపదికన చంబల్ రివర్ ఫ్రంట్, ఆక్సిజన్ జోన్ పార్కుల్లోకి ఉచిత ప్రవేశం కల్పిస్తామన్నారు. హాస్టళ్లలో సీసీటీవీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం వంటి భద్రతా చర్యలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హాస్టల్ సిబ్బంది రాత్రిపూట మాన్యువల్ హాజరును తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు హాస్టళ్లలో వినోద ప్రదేశాలు కూడా ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్స్ వద్ద 'కోటా కేర్స్' హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వివరించారు.

## ఆర్మీ వాహనంపై ఉగ్రదాడి.. కాశ్మీర్‌లో రెచ్చిపోయిన టెర్రరిస్ట్‌లు



**జమ్మూ కాశ్మీర్ -నవభూమి:**జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి ఘాతుకానికి పాల్పడ్డారు. సైనికులు వెళ్తున్న వాహనంపై కాల్పులకు తెగబడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో సుందర్‌బానీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దట్టమైన అటవీ ప్రాంతంలో నక్కి ఉన్న ఉగ్రవాదులు.. ఆర్మీ వాహనంపై విచక్షణ రహితంగా కాల్పులకు దిగారు. దీంతో వెంటనే అలర్ట్ అయిన సైనికులు.. వారిపై ఎదురు కాల్పులకు దిగారు. సైనిక వాహనంపై ఉగ్రవాదులు 3 నుంచి 4 రౌండ్ల కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఈ కాల్పుల ఘటనతో అప్రమత్తమైన సైన్యం.. ఆ ప్రాంతం మొత్తాన్ని అధీనంలోకి తీసుకుంది. ఉగ్రవాదుల జాడ కనుగొనేందుకు ఈ అటవీ ప్రాంతం మొత్తం గాలింపు చేపడుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా లేక చనిపోయారా అనేది ఇంకా అధికారులు ధృవీకరించలేదు.

## మహా శివరాత్రి వేళ శివలింగం చోరీ.. బాహుబలిలో ప్రభాస్ లాగా పెకిలించేశారు..!



**న్యూఢిల్లీ-నవభూమి:**మహా శివరాత్రి సందర్భంగా దేశవ్యాప్తంగా శైవక్షేత్రాలు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోతున్నాయి. తెల్లవారుజామునుంచే దేవాలయాలకు చేరుకుంటున్న భక్తులు హర హర మహాదేవ్, ఓం నమః శివాయ అంటూ హోరెత్తిస్తున్నారు. భక్తులు శ్రద్ధగా ఉపవాసం చేసి.. మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు.. శివలింగాలకు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అయితే కొందరు దుండగులు మాత్రం సరిగ్గా మహా శివరాత్రి రోజునే గుడిలో ఉన్న శివలింగాన్ని ఎత్తుకుపోవడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. గుజరాత్‌లోని దేవ్‌భూమి ద్వారక జిల్లాలో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.ద్వారక జిల్లాలోని అరేబియా సముద్రం ఒడ్డున కళ్యాణ్‌పూర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన హర్సిద్ధి మాతాజీ ఆలయానికి సమీపంలో ఉన్న శ్రీ భిద్భంజన్ భవనీశ్వర్ మహాదేవ్ ఆలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ పురాతన ఆలయంలో రాతి శివలింగం చోరీకి గురికావడం అక్కడ తీవ్ర కలకలం రేపింది. రోజూ లాగే ఆలయంలో పూజలు నిర్వహించేందుకు తెల్లవారుజామున పూజారి.. ఆలయ తలుపులు తెరవగా.. అందులో శివలింగం కనిపించలేదు. అయితే శతాబ్దాల నాటి ఆ ఆలయంలో శివలింగం అతి పురాతనమైందని.. అక్కడి శివలింగాన్ని మహాదేవుడి విశ్వశక్తికి నిదర్శంగా భక్తులు విశ్వసిస్తారు. అలాంటి శివలింగం చోరీకి గురి కావడం సంచలనంగా మారింది.

ఇక శివలింగం చోరీకి గురైన విషయాన్ని ఆలయ పూజారి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. వేర్వేరు బృందాలను ఏర్పాటు చేసి.. శివలింగాన్ని వెతికేందుకు గాలింపు ముమ్మరం చేశారు. ఆ పురాతన ఆలయంలోని రాతి శివలింగాన్ని దాని స్థానం నుంచి పెకలించి తీసుకెళ్లడం అందర్నీ షాక్‌కు గురి చేసింది. కేవలం శివలింగాన్ని మాత్రమే చోరీ చేశారని.. ఆలయంలోని మిగితా వస్తువులన్నీ చెక్కు చెదరకుండా అలాగే ఉండటం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఇది చేసింది మామూలు దొంగలు కాదని అనుమానిస్తున్నారు.ఇక గాలింపు చేపట్టిన పోలీసులకు ఆలయ సమీపంలోని బీచ్‌లో శివలింగానికి చెందిన కొంత భాగం పడి ఉన్నట్లు గుర్తించారు. దీంతో శివలింగాన్ని సముద్రపు నీటిలో పడేశారేమోనన్న అనుమానంతో.. అందులో వెతికేందుకు స్కూబా డైవర్ల బృందాన్ని పోలీసులు రంగంలోకి దించారు. ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు కోసం స్థానిక క్రైం బ్రాంచ్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్, స్థానిక పోలీసులతో పాటు ఫోరెన్సిక్ నిపుణులు, డాగ్‌స్క్వాడ్‌ను రంగంలోకి దించి విచారణ జరుపుతున్నారు.

## వారిపై లైఫ్ బ్యాన్ అత్యంత కఠినం.. ఆరేళ్ల నిషేధం చాలు.. సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్



**న్యూఢిల్లీ-నవభూమి:** మన దేశంలో రాజకీయ నాయకులు ఏవైనా క్రిమినల్ కేసుల లో దోషులుగా నిరూపితమైతే వారిపై ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం ఉంటుంది. అయితే క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోదని, జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా వారిపై నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ అనే న్యాయవాది సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు.ఇటీవల ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. మీ అభిప్రాయం తెలుపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్రం ఇవాళ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించడం అత్యంత కఠినమైన చర్య అని, కాబట్టి ప్రస్తుతం అమల్లో ఉన్న ఆరేళ్ల నిషేధం సరిపోతుందని తన అఫిడవిట్‌లో పేర్కొంది.అయినా క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలా..? ఆరేళ్ల నిషేధం విధించాలా..? అనేది పార్లమెంట్ పరిధిలోని అంశమని, పార్లమెంట్ ఇప్పటికే అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ఆరేళ్ల నిషేధం విధించాలని నిర్ణయించిందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇక ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తన తుది నిర్ణయం వెల్లడించాల్సి ఉంది.

## తాగిన మైకంలో పెళ్లి కూతురనుకుని స్నేహితుడి మెడలో దండేసిన వరుడు.. పెళ్లి క్యాన్సిల్!



**బరేలి-నవభూమి:**అందమైన అమ్మాయితో పెళ్లి కాబోతుందని తాగాడో, అలవాటులో పొరపాటుగానే మద్యం సేవించాడో తెలియదు కానీ పెళ్లి రోజు కూడా ఫుల్లుగా తాగొచ్చాడు. వివాహ క్రతువులో భాగంగా అమ్మాయి మెడలో దండ వేయమని పెద్దలు చెప్పగా.. వధువుకు బదులుగా తన స్నేహితుడి మెడలో పూలమాల వేశాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పెళ్లి కూతురు వరుడి చెంపలు పగులగొట్టి.. అతడిని చేసుకోనంటూ చెప్పి వెళ్లిపోయింది. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్న ఈ వార్తపై మనమూ ఓ లుక్కేద్దాం.ఉత్తర ప్రదేశ్ బరేలీలోని క్లోడియా పోలీస్ స్టేషన్ పరిధిలోగల బరే?డా గ్రామానికి చెందిన 26 రవీంద్ర కుమార్‌కు 21 ఏళ్ల రాధా దేవితో పెళ్లి ఖరారు అయింది. ఇప్పటికే వీరిద్దరికీ నిశ్చితార్థం కాగా.. వివాహం కోసం ముహూర్తాలు కూడా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఫిబ్రవరి 22వ తేదీన వీరి పెళ్లికి మహూర్తం ఖరారు కాగా.. అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తం 300 మంది వరకు అతిథులకు ఆహ్వానాలు కూడా ఇచ్చారు.

ఈక్రమంలోనే శుక్రవారం రోజు అర్ధరాత్రి సంప్రదాయం ప్రకారం వరుడు రవీంద్ర కుమార్.. వధువు ఇంటికి వచ్చాడు. బరాత్ చేస్తూ తీసుకు రాగా.. రవీంద్ర కుమార్ ఫుల్లుగా మద్యం సేవించాడు. స్నేహితులతో పాటే కలిసి తాగిన ఈయన డ్యాన్సులు చేస్తూ వచ్చాడు. అయితే ఇంటికి చేరుకున్న తర్వాత వరమాల వేయించే కార్యక్రమం జరిగింది. అయితే ఈక్రమంలోనే వరుడు రవీంద్ర కుమార్‌కు పూలమాల ఇచ్చి.. రాధా దేవి మెడలో వేయమని చెప్పారు. కానీ అప్పటికే మందు ఎక్కువై మత్తులో ఉన్న అతడు వధువుకు బదులుగా తన స్నేహితుడి మెడలో దండ వేశాడు.దీంతో రాధా దేవి తీవ్ర ఆగ్రహానికి గురైంది. పెళ్లి రోజు కూడా ఇంతగా తాగొచ్చిన వాడు నాకొద్దంటూనే అతడి చెంప పగులగొట్టింది. పెళ్లి క్యాన్సిల్ అని అరుస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయింది. కానీ మధ్యలో కల్పజేసుకున్న వరుడి తరఫు బంధువులు, కుటుంబ సభ్యులు గొడవ చేశారు. ఇలా పెళ్లిరోజు వద్దంటే తమ పరువు పోతుందంటూ అమ్మాయి తరఫు వాళ్లతో గొడవకు దిగారు. ఈక్రమంలోనే పెళ్లి కోసం చేసిన ఏర్పాట్లన్నీ నాశనం చేశారు. అప్పటికే అతిథుల కోసం వంటలు చేయగా.. వాటిని కూడా పడేశారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసుల ఇరు కుటుంబాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తూనే.. వరుడు రవీంద్ర కుమార్‌ను అరెస్ట్ చేశారు. ఆపై అతడికి వైద్య పరీక్షలు చేయించగా.. అతడు మద్యం సేవించినట్లు గుర్తించారు. ఈక్రమంలోనే వధువు తరఫు కుటుంబ సభ్యులు వచ్చి.. రవీంద్ర కుమార్, అతడి కుటుంబ సభ్యులపై వరకట్నం వేధింపుల చట్టం కింద కేసు పెట్టారు. అదనపు కట్నం డిమాండ్ చేస్తూనే.. ఇలా పెళ్లికి ఫుల్లుగా తాగొచ్చారంటూ ఆరోపించారు. ఇప్పటికే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## పూసలమ్ముకునే మోనాలిసా నుంచి ఐఐటీ బాబా వరకూ.. జనాల్ని ఆశ్చర్యపరిచిన సంఘటనలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరికాసేపట్లో ముగియనుంది. 45 రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఇక ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక అనుభవాలనే కాదు.. విచిత్రమైన సంఘటనలూ ఎన్నో వెలుగులోకి వచ్చాయి. పలు ఘటనలు జనాల్ని ఆకర్షించాయి. కుంభమేళా ముగింపు వేళ.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందా.ఇందులో ముందుగా చెప్పుకోవాల్సింది మూసలమ్ముకునే మోనాలిసా భోస్లే గురించి. మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఆ అమ్మాయి రాత్రికి రాత్రే స్టార్ అయిపోయింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కాళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు. ఈ ఫొటోలు, వీడియోలే ఆమెను రాత్రికి రాత్రే స్టార్‌ని చేశాయి. ఏకంగా బాలీవుడ్ సినిమాలో నటించే ఆఫర్ తెచ్చిపెట్టాయి. డైరెక్టర్ సనోజ్ మిశ్రా తన సినిమాలో మోనాలిసాకు ఛాన్స్ ఇచ్చారు. డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు.

ఐఐటీ బాబా..ఐఐటీ బాంబేలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చదువుకున్న అభయ్ సింగ్ ఇప్పుడు బాబాగా అవతరించారు. ఐఐటీ బాబాగా పిలుస్తున్నారు. ప్రస్తుతం యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో ఈ ఐఐటీ బాబా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విషయం తెలిసిందే. ఐఐటీ బాబా అభయ్ సింగ్‌ది హర్యానా రాష్ట్రం. శాస్త్ర, సాంకేతిక జీవితాన్ని వదిలేసి ఆయన.. ఆధ్మాత్మిక లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఈయన్ను ఇంజినీర్ బాబా అని కూడా పిలుస్తారు. ఐఐటీ బాబా జీవిత జర్నీ ఓ విశేషమైంది. ఫోటోగ్రాఫీ, ఆర్ట్స్ పట్ల ఫోకస్ పెట్టడానికి ముందు బాంబేలో నాలుగేళ్ల పాటు ఉన్నాడు ఆ బాబా. క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా ఓ జాబ్ కూడా సంపాదించాడు. కార్పొరేట్ కంపెనీలో కొన్నేళ్లు పనిచేశాడు. ఆ జాబ్‌ను తొందరగా వదిలేశాడు. శివుడిని ఆరాధించే ఐఐటీ బాబా.. ఇప్పుడు ఆధ్యాత్మికతను ఎంజాయ్ చేస్తున్నాడు. అభయ్ సింగ్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 29 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. మెడిటేషన్, యోగా, ప్రాచీన సూత్రాలు, ఆధ్యాత్మిక విధానాల గురించి ఇన్‌స్టాలో పోస్టు చేస్తుంటాడు. మహాకుంభ్ వాతావరణం చాలా ప్రశాంతంగా ఉందని, మనస్సుకు శాంతిని ఇచ్చిందన్నాడు.

మహామండలేశ్వర్‌గా మమతా కులకర్ణి..1990ల నాటి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మమతా కులకర్ణి.. 2003 తర్వాత సినిమాల నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లిపోయారు. అయితే, ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు భారత్‌కు వచ్చిన ఆమె మహాకుంభమేళా సందర్భంగా కిన్నెర అఖాడాలో చేరి అందరినీ ఆశ్చర్యపరిచారు. తన పేరును 'మాయీ మమతానంద్ గిరి'గా మార్చుకున్నారు. మహామండలేశ్వర్‌గా నియామకం కావడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆమె అకాడా నుంచి బహిష్కరణకు గురయ్యారు. మహామండలేశ్వర్‌గా ఆమె తీసుకున్న దీక్షను రద్దు చేశారు. పలువురు మతపెద్దలు, అఖాడాల నుంచి వస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖాడాలు వెల్లడించారు.

డిజిటల్ స్నానం..భక్తుల రద్దీ, దూర ప్రయాణం చేయలేని వారికోసం ఓ వ్యక్తి వినూత్న ఆలోచన చేశారు. ప్రయాగ్‌రాజ్‌కు చెందినదీపక్ గోయల్ 'డిజిటల్ స్నాన్' ) సర్వీస్‌ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా భక్తులు సంగమంలో వర్చువల్‌గా పుణ్యస్నానం చేయొచ్చు. ఇందు కోసం వాట్సాప్ ద్వారా తమ ఫొటోలను పంపాల్సి ఉంటుంది. ఈ వర్చువల్ స్నానానికి అతడు రూ.1,100గా ధర నిర్ణయించాడు.

**భర్తకు వీడియోకాల్ చేసి.. ఫోన్‌ను గంగలో ముంచి**

తన భర్త కుంభమేళాకు రాలేకపోవడంతో ఒంటరిగా వచ్చిన ఓ మహిళ.. భర్తకు డిజిటల్ పవిత్ర స్నానం చేయించింది. త్రివేణీ సంగమంలో ఘాట్ వద్ద ఆమె తన భర్తకు వీడియో కాల్ చేసి మాట్లాడింది. మాట్లాడుతూనే ఫోన్‌ను నదీజలాల్లో ముంచి తీసింది. ఆమె వింత ఆలోచనకు కుంభమేళాకు వచ్చిన జనాలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

**కండల బాబా.. ఫిదా అవుతున్న జనం**

మహాకుంభ్‌కు అనేక ప్రాంతాల నుంచి రకరకాల సాధువులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ విదేశీ సాధువు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఆత్మ ప్రేమ్ గిరి మహారాజ్ అనే సాధువు అందర్నీ తన లుక్స్‌తో స్టన్ చేశారు. మస్క్యులార్ బాబా.. కండల బాబాగా ఆయన్ను అందరూ పిలుస్తున్నారు. ఏడు అడుగుల ఎత్తు ఉన్న ఆ బాబా.. కాషాయం దుస్తుల్లో చాలా స్ట్రాంగ్‌గా కనిపిస్తున్నాడు. మెడలో, చేయిల చుట్టూ రుద్రాక్షలు చుట్టి.. గంభీరమైన లుక్ ఇస్తున్నాడు.

## సూట్‌కేస్‌లో మృతదేహం.. గంగా నదిలో పడేసేందుకు మహిళలు యత్నం



**కోల్‌కతా-నవభూమి:**గంగా నది ఘాట్ వద్దకు ఇద్దరు మహిళలు చేరుకున్నారు. వారి వద్ద ఉన్న సూట్‌కేస్‌ను నదిలో పడేసేందుకు ప్రయత్నించారు. అక్కడున్న వారు ఇది చూసి మహిళలను నిలదీశారు. ఆ సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం ఉన్నట్లు తెలుసుకుని షాక్ అయ్యారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 25న తెల్లవారుజామున కోల్‌కతాలోని కుమార్తులి సమీపంలోని గంగా నది ఘాట్ వద్దకు ఇద్దరు మహిళలు క్యాబ్‌లో చేరుకున్నారు. వెంట తెచ్చిన ట్రాలీ బ్యాగ్‌ను నది వద్దకు భారంగా ఈడ్చుకువచ్చారు.కాగా, ఆ సమయంలో ఘాట్ వద్ద యోగా చేస్తున్న కొందరు వ్యక్తులు దీనిని గమనించారు. ఆ మహిళలపై అనుమానం వ్యక్తం చేశారు. ట్రాలీ సూట్‌కేస్‌లో ఏం ఉందని ప్రశ్నించారు. చనిపోయిన తమ పెంపుడు కుక్క మృతదేహం ఉందని ఆ మహిళలు చెప్పారు. అక్కడ గుమిగూడిన జనం వారు చెప్పింది నమ్మలేదు. ఆ సూట్‌కేస్‌ను తెరువాలని అడగ్గా మహిళలు నిరాకరించారు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ట్రాలీ సూట్‌కేస్‌ను తెరిచి చూశారు. రక్తంతో తడిసిన దుస్తుల్లో చుట్టిన మహిళ మృతదేహం కుక్కి ఉండటం చూసి అంతా షాక్ అయ్యారు. ఆ ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యగ్రామ్ నివాసితులైన ఫల్గుణి ఘోష్, ఆమె తల్లి ఆరతి ఘోష్‌గా వారిని గుర్తించారు.కాగా, సూట్‌కేస్‌లోని మృతురాలు మహిళల బంధువైన సుమితా ఘోష్‌గా పోలీసులు తెలుసుకున్నారు. ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని, భయంతో మృతదేహాన్ని నదిలో పడేసేందుకు ప్రయత్నించినట్లు ఆ మహిళలు చెప్పారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళ మృతిపై వారిని ప్రశ్నిస్తున్నారు.

## ఎయిర్ ఇండియా చెత్త సర్వీస్.. అందుకు ఆస్కార్ కూడా ఇవ్వొచ్చు..: బీజేపీ నేత



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాపై రోజురోజుకూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎయిరిండియా అందిస్తున్న సేవలు మరీ నాసిరకంగా ఉంటున్నాయని తమ ప్రయాణ అనుభవం గురించి రోజుకొకరు సోషల్ మీడియా వేదికగా మండిపడుతున్నారు. మొన్నటికి మొన్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఎయిరిండియాపై మండిపడ్డ విషయం తెలిసిందే. ఎయిరిండియా విమానంలో ప్రయాణించిన తనకు విరిగిపోయిన సీటు కేటాయించారంటూ కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మరో బిజెపి నేతకూ అలాంటి అనుభవమే ఎదురైంది. ఎయిరిండియాకు చెత్త ఎయిర్‌లైన్స్ విభాగంలో ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ ఆయన మరింత ఘాటుగా స్పందించారు.ఈ మేరకు సదరు బిజెపి నేత జైవీర్ షెర్గిల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తన ఎయిరిండియా ప్రయాణం ఏమాత్రం ఆహ్లాదకరంగా లేదని అన్నారు. చెత్త ఎయిర్‌లైన్స్ విభాగంలో ఎయిరిండియా అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని, ఆ విభాగంలో ఎయిరిండియాకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని ట్వీట్ చేశారు. విరిగిన సీట్లు, చెత్త సిబ్బంది, దయనీయమైన గ్రౌండ్ సపోర్ట్ స్టాఫ్ అంటూ పేర్కొన్నారు.%బిజెపి నేత జైవీర్ షెర్గిల్ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ట్వీట్‌పై నెటిజన్లు స్పందిస్తున్నారు. తమకు ఎయిరిండియాతో ఎదురైన అనుభవాలను పంచుకుంటూ సదరు విమాన సంస్థ సేవల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక నెటిజన్ స్పందిస్తూ.. 'నేను బిజినెస్ క్లాస్ టికెట్ బుక్ చేసుకుంటే.. విమానంలో ఎకానమీ విభాగంలో సీటు కేటాయించారు' అని చెప్పుకొచ్చారు. జైవీర్ షెర్గిల్ ట్వీట్ తెగ వైరల్ అవుతుండటం, నెటిజన్లు తమ అనుభవాలను పంచుకుంటుండటంతో ఈ పోస్ట్‌పై ఎయిరిండియా స్పందించింది. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కూడా చెప్పింది.శివరాజ్ సింగ్ చౌహన్‌కు విరిగిన సీటు..కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ గత శనివారం ఎయిరిండియా విమానం ఎక్కారు. పూసాలో జరగనున్న రైతుల ప్రదర్శన శాలను ప్రారంభించి కురుక్షేత్రలో ప్రకృతి సేద్యం మిషన్ సమావేశంలో పాల్గొనేందుకు భోపాల్ నుంచి దిల్లీకి విమానంలో ప్రయాణించారు. ఈ సమయంలోనే కేంద్ర మంత్రి అసౌకర్యానికి గురయ్యారు. ఎయిరిండియా తనకు విరిగిపోయిన, కుంగిపోయిన సీటు కేటాయించింది. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఎయిరిండియా తీరు పట్ల మండిపడ్డారు. పూర్తి చార్జీ వసూలు చేస్తూ విరిగిపోయిన సీట్లు ఇవ్వడాన్ని అనైతిక చర్యగా ఆయన పేర్కొన్నారు. ట్వీట్‌లో తన చేదు అనుభవాన్ని పంచుకున్నారు. ఈ ట్వీట్‌పై ఎయిరిండియా వెంటనే స్పందించింది. కేంద్ర మంత్రికి కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది.

## త్రిభాషా సూత్రాన్ని నిరసిస్తూ బీజేపీని వీడిన నటి రంజన.. నేడు నటుడు విజయ్ పార్టీలో చేరిక



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని అన్ని రాష్ట్రాలు పాఠశాలల్లో త్రి భాషా సూత్రాన్ని అమలు చేయాలన్న కేంద్రం ఆదేశాలను నిరసిస్తూ బీజేపీ నాయకురాలు నటి రంజనా నచియార్ మంగళ వారం ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇవాళ నటుడు విజయ్ కి చెందిన 'తమిళగ వెట్రి కళగం పార్టీలో చేరారు.తమిళనాడు రాజధాని చెన్నైలోని ఓ ప్రైవేట్ రిసార్టులో టీవీకే ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రంజనా నచియార్ తాను టీవీకేలో చేరుతున్నట్లు ప్రకటించారు. నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్‌ని మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్‌తో పోల్చారు. భారత జాతిపైన, ద్రవిడ విధానాలపైన విజయ్‌కి ఉన్న అభిమానం తనకు నచ్చిందని, అందుకే తన రాజకీయ భవిష్యత్తుకు సరైన వేదిక టీవీకేనే అని నిర్ణయించుకున్నానని ఆమె చెప్పారు.విజయ్ ఇప్పుడు తమిళనాడు ముందున్న పెద్ద ఆశ అని రంజనా వ్యాఖ్యానించారు. కాగా త్రి భాషా సూత్రం పేరుతో తమిళనాడుపై బలవంతంగా హిందీ భాషను రుద్దాలని చూసిన కేంద్రంలోని బీజేపీ సర్కారుకు తాజా పరిణామం తొలి ఎదురుదెబ్బగా చెప్పవచ్చు.

## భారత్‌కు అమెరికా అధ్యక్షుడు భారీ షాక్

**న్యూఢిల్లీ-నవభూమి:**భారత్ పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి.. నోటితో పలకరించి నొసటితో వెక్కిరించిన చందంగా ఉంది. ఓవైపు, భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు మంచి మిత్రుడంటూనే.. ఇంకోవైపు పదే పదే భారత్ సుంకాల గురించి మాట్లాడుతున్నారు. తాజాగా, భారత్‌కు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న రెండు నిర్ణయాలు కలకలం రేపుతున్నాయి. ఇరాన్ పెట్రోలియం ఉత్పత్తుల రవాణా, అమ్మకాల బ్రోకరింగ్ రహస్యంగా నిర్వహిస్తున్నారంటూ 30 మంది వ్యక్తులు, నౌకలు, సంస్థలపైనా అమెరికా ఆర్థిక, విదేశాంగ శాఖలు తాజాగా ఆంక్షలు విధించాయి. ఈ జాబితాలో భారత్, చైనాలోని ట్యాంకర్ల ఆపరేటర్లు, మేనేజర్లు, యూఏఈ, హాంకాంగ్‌లోని ఇంధన బ్రోకర్లు, ఇరాన్‌కు చెందిన జాతీయ ఆయిల్ కంపెనీ అధినేత కూడా ఉన్నారు.వందల కోట్ల విలువైన ఇరాన్‌కు చెందిన కోట్లాది బ్యారెళ్ల ముడి చమురును ఈ నౌకలు రవాణా చేస్తున్నాయని అమెరికా ఆర్థికశాఖ ఆరోపించింది. 'ఇరాన్ చమురుకు సంబంధించిన కార్యకలాపాలు సాగించే ఎవరికైనా ఆంక్షల ముప్పు తప్పదు' అని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సంట్ స్పష్టం చేశారు. 'ఇరాన్ తరచూ లక్షల బ్యారెళ్ల చమురును ఎగుమతి చేయడానికి రహస్య ట్యాంకర్లు, షిప్పింగ్ సంస్థలు, బ్రోకర్లపై ఆధారపడుతోంది.. చమురు అమ్మకాల ద్వారా వచ్చిన నిధులను ఇతర దేశాలను అస్థిరపరిచే చర్యలకు వినియోగిస్తోంది.. ఇరాన్ చమురు గొలుసు సరఫరా వ్యవస్థలను దెబ్బతీయడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను అమెరికా ఉపయోగిస్తోంది. ఎవరైనా ఇరాన్‌తో ఆయిల్ డీల్స్ చేస్తే తమ ఆంక్షల పరిధిలోకి వస్తారు' అని హెచ్చరించారు.అమెరికా ఆంక్షల జాబితాలో భారత్‌కు చెందిన బీఎంఎస్ మెరైన్, ఆస్టిన్‌షిప్ మేనేజ్‌మెంట్, కాస్మోస్ లైన్స్ ఇన్క్ సంస్థలు ఉన్నాయి. ఇరాన్‌కు చెందిన పెట్రోలియం ఉత్పత్తుల కొనుగోలు, మార్కెటింగ్, రవాణా, అమ్మకాలను ఇవి రహస్యంగా నిర్వహిస్తున్నాయనేది అమెరికా ప్రధాన ఆరోపణ. దీంతోపాటు భారత్‌కు చెందిన ఫ్లక్స్ మారిటైమ్ ఎల్ఎల్‌పీ..ఓ నౌకకు టెక్నికల్ మేనేజర్‌గా వ్యవహరించి, లక్షల బ్యారెల్ల ముడి చమురును ఒక దానిని నుంచి మరో దానికి మళ్లించే కార్యకలాపాలకు పాల్పడుతోందని అమెరికా ఆరోపించింది.అణు ఒప్పందం నుంచి వైదొలగిన తర్వాత ఇరాన్‌పై ఆంక్షలు విధించిన అమెరికా.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఆర్థికపరమైన ఒత్తిడి తెచ్చేలా ఆర్థికశాఖ మంత్రిని ఆదేశిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. ఇరాన్ చమురు ఎగుమతులను పూర్తిగా అడ్డుకుని.. జీరోకు తీసుకురావాలని ఆయన ఆదేశించారు. అణ్వాయుధ దేశంగా ఇరాన్ అభివృద్ధి చెందకూడదని ట్రంప్ తేల్చిచెప్పారు. అయితే, అమెరికా కఠిన ఆంక్షలు ఉన్నప్పటికీ ఇంధన ఎగుమతుల ద్వారా ఇరాన్ భారీగా ఆర్జిస్తోంది. 2022లో 54 బిలియన్ డాలర్లు(రూ.4.7 లక్షల కోట్లు), 2023లో (53.5 బిలియన్ డాలర్లు) రూ.4.6 లక్షల కోట్లు ఆర్జించినట్టు అమెరికా అంచనా వేసింది.ఇక, దాయాది పాకిస్థాన్‌కు ఎఫ్-16 యుద్ధ విమానాల నిర్వహణ కోసం 397 మిలియన్ డాలర్లు (రూ.3,461 కోట్లు) నిధులను ట్రంప్ యంత్రాంగం మంజూరు చేసింది. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విదేశీ సాయాన్ని నిలిపివేసిన ట్రంప్.. పాక్‌కు తాజాగా నిధులు విడుదల చేయడం గమనార్హం. అమెరికా పర్యవేక్షణ కార్యక్రమం కింద ఈ మొత్తాన్ని ఉగ్రవాద నిరోధక చర్యలకు ఉపయోగించాలని, వాటిని భారత్‌కు వ్యతిరేకంగా వినియోగించకూడదని అగ్రరాజ్యం తేల్చిచెప్పినట్టు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కానీ, ఉగ్రవాదం నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోలేదంటూ 2018లో పాక్‌కు ట్రంప్ రక్షణ సాయం నిలిపివేశారు. కానీ, తర్వాత అధికారంలోకి వచ్చిన బైడెన్ సర్కారు దానిని ఉపసంహరించుకుంది. 2019 పుల్వామా ఆత్మాహుతి దాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య చోటుచేసుకున్న ఉద్రిక్తతల సమయంలో ఎఫ్-16 యుద్ధ విమానాలతోనే దాయాది దాడికి యత్నించింది.



## సమీపిస్తున్న గవర్నర్ డెడ్‌లైన్.. ఆయుధాలు అప్పగిస్తున్న మణిపూర్ ప్రజలు



**ఇంఫాల్:నవభూమి:** మణిపూర్‌లోని కొండ, లోయ ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా ఆయుధాలు అప్పగించాలన్న గవర్నర్ అజయ్ కుమార్ భల్లా పిలుపునకు వారు స్పందిస్తున్నారు. దోచుకున్న, చట్టవిరుద్ధంగా కలిగిన ఆయుధాలను ప్రజలు పెద్ద సంఖ్యలో సరెండర్ చేస్తున్నారు. ఫిబ్రవరి 25 నాటికి 12 సీఎంజీ గన్స్, .303 రైఫిల్స్ 2, 2 ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, 4 ఎస్‌బీబీఎల్ రైఫిల్స్, .303 రైఫిల్స్ మ్యాగజైన్‌లు 2, సీఎంజీ గన్ మ్యాగజైన్‌లు 12, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ మ్యాగజైన్‌లు 2, ఒక ఐఈడీ, .303 రైఫిల్స్‌కు సంబంధించిన 33 లైవ్ రౌండ్లు, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్‌కు సంబంధించిన 32 లైవ్ రౌండ్లు, ఎస్‌బీబీఎల్ రైఫిల్స్‌కు సంబంధించిన 5 లైవ్ రౌండ్లను ప్రజలు అప్పగించారు. ఇంఫాల్‌లోని భద్రతా దళాలు వీటిని మీడియా ముందు ప్రదర్శించారు.కాగా, మణిపూర్‌లో ఏడాదిన్నరకుపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరిగాయి. వందలాది మంది మరణించగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. చివరకు ఫిబ్రవరి 9న సీఎం బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. అక్కడి పరిస్థితుల దృష్ట్యా ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్రం విధించింది.మరోవైపు ఫిబ్రవరి 20న గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక ప్రకటన చేశారు. లూటీ చేసిన, చట్టవిరుద్ధంగా కలిగిన ఆయుధాలను వారం రోజుల్లో ప్రజలు స్వచ్ఛందంగా అప్పగించాలని పిలుపునిచ్చారు. ఆయుధాలు సరెండర్ చేసిన వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు ఉండవని హామీ ఇచ్చారు. గడువు తర్వాత ఆయుధాలు కలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సామాజిక న్యాయంతో సుస్థిరాభివృద్ధి

'పర్యావరణ విధానాలకు ముఖ్య మద్దతు ధనిక దేశాలు, సుఖజీవనులు అయిన సంపన్నులు, మధ్య తరగతి ప్రజల నుంచి రావడం యాదృచ్ఛికమేమీ కాదు. అధికమవుతున్న, ఉద్యోగ, ఉపాధి రాహిత్యంతో కునారిల్లుతున్న పేదలు అధికస్థాయిలో ఆకాంక్షిస్తున్నారు' అని ప్రముఖ మార్క్సిస్టు చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్ బామ్ తన The Age of Extremes (1994)లో రాశారు. పేదలు ఎక్కువగా ఆరాటపడుతున్నది ఏమిటి? మరిన్ని వినియోగ సరుకులు, విలాస వస్తువులు, మరింత ఆర్థికాభివృద్ధిని కోరుతున్నట్టు ఆ చరిత్రకారుడు భావించాడు. పేదలు ఆశిస్తున్నవి సిద్ధించడానికి పర్యావరణ రాజకీయాలు అవరోధంగా, ప్రతిబంధకంగా ఉన్నాయని హాబ్స్ బామ్ ముక్తాయించాడు.

నేను ఈ మాటలను మొదటిసారి చదివిననాటికే, రెండు దశాబ్దాలుగా పేద ప్రజల పర్యావరణ ఉద్యమాలను అధ్యయనం చేస్తున్నాను. చిప్కోగా సుప్రసిద్ధమైన హిమాలయ ప్రాంతాల రైతుల నిరసనోద్యమంపై నా డాక్టోరల్ థీసిస్‌ను రాశాను. సామాజిక న్యాయానికి ప్రాధాన్యమిస్తూ ధ్వంసమైన అడవుల పునరుద్ధరణకు జరిగిన పర్యావరణ పరిరక్షణ మహోద్యమమది. 1973లో ప్రారంభమైన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా అటువంటి ఉద్యమాలు వెల్లువెత్తడానికి స్ఫూర్తిగా నిలిచింది. అడవులు, జలవనరులు, పచ్చిక భూములపై ప్రజల ఉమ్మడి హక్కుల సంరక్షణకు సాగిన ఉద్యమాలవిచిప్కో ఉద్యమం ప్రభావంతో భారత్ ఒక ప్రత్యామ్నాయ, మరింత పర్యావరణ హితకరమైన అభివృద్ధి నమూనాను అనుసరించాల్సిన అవసరమున్నదా అనే విషయమై తీవ్ర చర్చ జరిగింది. వైజ్ఞానికులు, సామాజిక శాస్త్రవేత్తలు, పాత్రికేయులు, ప్రజా ఉద్యమాల క్రియాశీలురు అందరూ ఈ చర్చలో పాల్గొన్నారు. ఉన్నత స్థాయి సైద్ధాంతిక వాదోపవాదాలుగా కాకుండా రంగాల వారీ నిర్దిష్ట ప్రశ్నలపై ఈ చర్చ జరిగింది. అడవులపై రాజ్య వ్యవస్థ యాజమాన్య నమూనా కంటే స్థానిక జనసముదాయాల ఉమ్మడి నియంత్రణ శ్రేయోదాయక, సామాజిక న్యాయసమ్మతమైన ఫలితాలను ఇస్తుందా? హైవేలు, డ్యామ్‌లు మొదలైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల ఫలితంగా నిర్వాసితులు అయిన రైతులు, గిరిజనులకు ఆర్థిక నష్ట పరిహారం చెల్లిస్తే సరిపోతుందా?

లేక వారికి ప్రత్యామ్నాయ జీవనాధారాలు, ఉపాధి ఉద్యోగాలను సమకూర్చాలా? పట్టణీకరణ ప్రక్రియలు గ్రామీణ ప్రాంతాల వనరులను నగరాలు మితిమీరిన స్థాయిలో ఉపయోగించుకునేందుకు దారి తీస్తున్నాయా? వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు పులుల, ఏనుగుల జనాభాను కాపాడడానికే ప్రాధాన్యమిస్తూ మాగాణి భూములు, తుప్పలు, పొదలను, ప్రమాదంలో పడిన సహజావాసాలను పరిరక్షించడాన్ని ఉపేక్షిస్తున్నాయా?ఇవీ, ఇంకా ఇటువంటి ఎన్నో ప్రశ్నలను వైజ్ఞానిక జర్నల్స్, వెబ్‌సైట్‌లు, ఉద్యమ వేదికలపై చురుగ్గా చర్చించడం జరిగింది. అయితే ఇదే సమయంలో 'భారత్ పేద దేశమని, పర్యావరణాన్ని హరితంగా ఉంచుకోగలగడం సాధ్యంకాని విషయమని, అది అభిలషణీయం కూడా కాదు' అన్న అభిప్రాయం ఒకటి మన అధికార, ప్రభావశీలవర్గాలలో బలంగా ఉన్నది.భారతదేశ విద్యావంతుల మాటా మంతీలోగానీ, సామాన్యుల పిచ్చాపాటీలో గానీ పర్యావరణ విషయాలు ఏవైనా ప్రస్తావనకు వస్తే అవి వాతావరణ మార్పుకు సంబంధించినవి మాత్రమే అవుతాయి. ఇక్కడ సైతం వాతావరణ మార్పు పర్యవసానాల తీవ్రతను యథాలాపంగా త్రోసిపుచ్చడం జరుగుతుంది మనం శిలాజ ఇంధనాలపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని, పూర్తిగా స్వచ్ఛఇంధన వినియోగానికి త్వరితగతిన పరివర్తన చెందాలని పాశ్చాత్య సంపన్న దేశాలు మనకు ఉపదేశాలు చేయడాన్ని తీవ్రంగా ప్రశ్నించడం జరుగుతోంది.వర్తమాన భారతదేశం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లలో వాతావరణ మార్పు ఒకటి మాత్రమే. బహుశా అది అంత ప్రధానమైనది కూడా కాదు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారతావని నగరాలలోని వాయు కాలుష్యం స్థాయి ప్రపంచంలో మరెక్కడ కంటే అధికంగా ఉంటోంది. మన మాతృభూమిని పావనం చేస్తున్న నదులలో చాలా భాగం జైవికంగా మరణించినవే. వాటిలో పారుతున్న నీరు నిర్మలమైనది కాదు. మనుషులుగానీ, పశువులు గానీ ఆ నీటిని తాగలేకున్నాయి. భూగర్భ జలాలు అంతకంతకూ ఇంకి పోతున్నాయి. భారతదేశ ధాన్యాగారంగా ప్రసిద్ధి పొందిన పంజాబ్‌లో కూడా భూగర్భ జలాలు ఆందోళనకరంగా అడుగంటిపోయాయి. పంటభూముల్లో రసాయన కాలుష్యం పరిమితులను మించిపోతోంది. సహజ అరణ్యాలను పరసీమల కలుపు మొక్కలు ఆక్రమిస్తున్నాయి. ఫలితంగా జీవ వైవిధ్యం నానాటికీ తరిగిపోతోంది.మన దేశంలో సంభవిస్తోన్న పర్యావరణ దుర్వినియోగం, ధ్వంసాన్ని అర్థం చేసుకునేందుకు నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. మొదటిది%–% పర్యావరణ వినాశనాలలో వేటికీ వాతావరణ మార్పుతో సంబంధం లేదు. అసంబద్ధంగా రూపొందించి, అమలుపరుస్తున్న ఆర్థిక విధానాల ఫలితాలే ఆ విధ్వంసాలు. కార్పొరేట్ కంపెనీల పేరాశ, ప్రభుత్వాధికారుల ధన దాహం అందుకు అధిక భాగం దోహదం చేస్తున్నాయిబీ రెండోది%–% పర్యావరణ నష్టాలు స్వతంత్రంగా సంభవిస్తున్నప్పటికీ వాతావరణ మార్పు ఆ సమస్యలు మరింతగా విషమించేందుకు కారణమవుతోంది. విలువైన జలవనరులు, అపార జీవ వైవిధ్యం ఉన్న పశ్చిమ కనుమలలోను, హిమాలయ ప్రాంతాలలో తరచు చోటుచేసుకుంటున్న భూపాతాలు మొదలైన ప్రాకృతిక విపత్తులే అందుకు నిదర్శనాలు. అనియంత్రిత మైనింగ్ కార్యకలాపాలు, విచక్షణారహితంగా పర్యాటక కేంద్రాల పెరుగుదల, అధ్వాన్న రహదారులు తరచు కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయి. అకాల వర్షాలు మొదలైన వాతావరణ వైపరీత్యాలు ఆ విపత్తుల ప్రభావాలను మరింత తీవ్రం చేస్తున్నాయి. మూడోది కాలుష్యం, పర్యావరణ ధ్వంసం కారణంగా కష్టనష్టాలను ప్రధానంగా ఎదుర్కొంటున్నది పేద ప్రజలే. ఢిల్లీలో కులీన వర్గాలవారు హైటెక్ ఎయిర్ ప్యూరిఫైయర్స్‌తో వాయు కాలుష్యం నుంచి తమను తాము కాపాడుకుంటుండగా విష వాయువును పీల్చి అనారోగ్యం పాలవుతున్నది మురికివాడల వాసులే. ఓపెన్ కాస్ట్ మైనింగ్‌తో గనుల పొరుగున ఉన్న పంట భూములు చవుడు పట్టిపోతున్నాయి. సంపన్నులు రక్షిత మంచినీటిని సమకూర్చుకుంటుండగా పేదలకు కలుషితమైన నదీజలాలు, చెరువులు, బావుల్లో నీరు మాత్రమే అగత్యమవుతున్నది. కలుపు మొక్కల విస్తరణతో అడవులు శిథిలమవుతుండడం వల్ల పశువులకు ఆహారకొరత పెరిగిపోతోంది. చేతి వృత్తుల వారికి ముడిపదార్థాలు అలభ్యమైపోతున్నాయి. ఫలితంగా వేలాది పేద కుటుంబాలు జీవనాధారాలు కోల్పోయి అల్లాడుతున్నాయి.పర్యావరణ విధ్వంసకర అభివృద్ధి మూలంగా పేద ప్రజల ఆరోగ్యం, జీవన సంక్షేమానికి జరుగుతోన్న నష్టాలను నివారించేందుకు అవసరమైన వైజ్ఞానిక, సామాజిక శాస్త్రాల సంబంధమైన ప్రతిభా పాటవాలు మన దేశంలో అపారంగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలలో ప్రతిభావంతులు అయిన పర్యావరణవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జల వాతావరణ శాస్త్రవేత్తలు, పట్టణ ప్రణాళికాకర్తలు, రవాణా, ఇంధన నిపుణులు ఎంతో మంది ఉన్నారు.

# చదవాలి.. గెలవాలి.. ఎదగాలి..



**దొంగ పాలు కాదు దొడ్డ కీర్తిని దెచ్చు**
**పరమ సౌఖ్యమిచ్చు భద్రమిచ్చు**
**యాచకునకు నీయ నా వంతుతరగదు**
**విద్యబోట ధనము పృథివి గలదే!**

దీనికి అర్థం: చదువు ( విద్య ) దొంగల పాలు కాదు, మనకు గొప్ప కీర్తిని తెస్తుంది. సుఖాన్ని ఇస్తుంది, భద్రతను ఇస్తుంది. విద్యను అడిగిన వారికి దానిని ఇచ్చినా కొంచెం కూడా తగ్గదు.

అవును చదువే గొప్ప కీర్తిని తెస్తుంది. అన్నింటినీ సమకూర్చుతుంది. సమాజంలో గుర్తింపును ఇవ్వడం మాత్రమే కాకుండా భద్రతను సైతం ఇస్తుంది. చదువుకు చదువేసాటి. చదువుకు సాటి మరొకటి ఈ ప్రపంచంలో లేదు. చదువుకు మించిన సంపద మరోకటి లేనేలేదు. చదువుకు అంతం, హద్దు, చావులనేవి లేనే లేవు. తెల్లనికాంతి వజ్రం గుండా వెళ్ళినప్పుడు ఎలా దగదగలాడుతుందో చదువు కూడా వ్యక్తిని ప్రకాశింపజేస్తుంది. ఒక్క వాక్యం చెప్పాలంటే చదువే తలరాతను మార్చుతుంది.

అయితే ఆశ్చర్యంగా,కొందరికి చదవడం అంటే అయిష్టం, చిరాకు కూడా! కొందరు చదవడం నా వల్ల కావడంలేదంటారు. మరికొందరు ఎంత చేసినా ఎక్కువ సేపు చదవలేకపోతున్నామంటారు. మీలో ఎవరికైనా చదవంటే భారంగా, శిక్షగా ఉందా? ఒకవేళ ఈ ప్రశ్నకు మీ జవాబు అవునయితే ఇక ఖచ్చితంగా మీ అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిందే! ఎందుకంటే, చదువు గల వ్యక్తులనే సమాజం గుర్తిస్తుంది, గౌరవిస్తుంది. చదువుతోపాటు విలువలు ఉంటే మరింత అమితంగా గౌరవిస్తుంది. అంతే కాదు, ఉన్నత స్థానాలలో నిలబెడుతుంది. చదివితే, చదువే జీవితాలను సమర్థవంతంగా నిర్వహించేలా తోడ్పాటునిస్తుంది. చదువే అనేకులను మహానుభావులుగా, మహాత్ములుగా మార్చింది. ఒకసారి చరిత్రను పరిశీలించండి. చక్కగా చదువుకున్న వారు చరిత్రలో ఘనులుగా నిలిచిపోయారు. నిజానికి ప్రపంచంలో ఎవరూ చదువుకోవద్దు అనేవారు ఉండరు. ఎవరైనా సరే!జీవితంలో బాగుపడాలంటే కచ్చితంగా చదవాల్సిందే! నో ఆప్షన్, మంచి జీవన విధానం, ఉత్తమ జీవనశైలికి పరితపించేవారు చదవాల్సిందేమరి. అందుకే జీవితంలో బాగుపడాలి, ఉన్నతగా బతకాలి అనుకుంటే దృఢనిశ్చయంతో చదవాల్సిందే. దీనికి చదవడం ఒకటే మార్గం. కొందరు తమ బాల్యంలో చదువును నిర్లక్ష్యం చేసి చదువు అంటే ఇష్టం చూపక, చదవకుండా ఎవరి మాట వినకుండా బడిని, చదువును పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వారు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నారో ఒకసారి పరిశీలించండి. చిన్ననాటి తమ చదువుల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వారు ఇప్పుడు బాధపడటం స్వీయ తప్పిదమే.! నేను ఆనాడు పంతులుగారు చెప్పినా చదవకుండా నిర్లక్ష్యంతో ప్రవర్తించడంతో ఇప్పుడు చూడు అనేక ఇబ్బందులు పడుతున్నా, నీవైనా చక్కగా చదవరా! అనే తల్లితండ్రులను నేను చూశాను. ఇది నిజమే. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ విచక్షణ జ్ఞానంతో ఆలోచిస్తే ఇక ఖచ్చితంగా చదవాలనే నిర్ణయించుకుంటారు. జంతువులకు లేని లక్షణం కేవలం మనకు ఉన్నది చదువుకోవడమే కదా! చదువుకోవడం వలన మన నిర్ణయాత్మక శక్తి పెంపొందుతుంది. చక్కని నిర్ణయాలతో ఉన్నత స్థితి ఆపాదించబడుతుంది. స్థితులు మారిపోతాయి. చదవడం ద్వారా వ్యక్తి తన జీవిత పర్యంతం తన చుట్టూ ఉన్న పరిసరాల ద్వారా ప్రభావితమవుతూ, పరిసరాలను, సమాజాన్ని ప్రభావితం చేస్తూ తన జీవన శైలిని నిర్దేశించుకుంటాడు. అందుకే వ్యక్తి జీవితంలో చదువు తిరుగులేనిదిగా ఉంటుంది. ఇక, నేను నా బాల్యంలో అనుకోని కొన్ని కారణాల ప్రభావం వలన చిన్ననాడే కష్టాలను ఎదుర్కొన్నాను. పరిస్థితులు కొన్నిసార్లు అనుకూలించుకున్నా చదువును మాత్రం వదలలేదు. చదువు కోసం పలుమార్గాలలో పయనించి పట్టుదలతో ఉన్నత చదువులు సాధించాను. ఏది చదివినా ఇష్టంతో చదవడం వలన ఈ స్థితికి చేరాను. అందుకే చదవడం,చదువుకునే అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నాలను నిరంతరం కొనసాగించాలి. నేను చేసిందీ అదే! దయచేసి ఒక్కసారి ఆలోచించండి, తల్లిదండ్రులు మన ఉన్నతి భవిష్యత్తు కోసం ఎంతగా శ్రమ పడ్డారో?శ్రమ పడుతున్నారో?గమనించాలి. మనం చక్కగా చదువుకోవాలని తలంపుతోనే వారు కష్టాలను అనుభవించారు. (అనుభవిస్తున్నారు ). అందుకే వారికి మనమిచ్చే గొప్ప బహుమతిగా మన చదువే ఉండాలి. అందుకే చక్కగా చదవాలి, గెలవాలి, ఎదగాలి.





చదువు అనేది భారంగా,శిక్షగా ఏ మాత్రం భావించకూడదు. చదువే అద్భుతమైన శిక్షణగా భావించాలి.

చదువే ఉన్నతికి బీజం వేస్తుంది.కావున చదువుపైనే మనసు లగ్నం చేయాలి.

చదవడం అనేది నా( నీ) కోసమే అని గ్రహించాలి.

అనవసర చెడు ఆలోచనలు, తలంపులు, క్రియలకు అసలు తావివ్వక, చదువు పైనే దృష్టి సారించాలి.

చదువుతోనే జీవితంలో అనుకున్నది సాధించాలి.

కేవలం ఇష్టమైనదే చదవడం కాదు,ఏది చదివినా ఇష్టంతోనే చదివితే అద్భుతాలు జరుగుతుంటాయి.

చదువును నిరంతరం కొనసాగించాలి.

చదువును బరువుగా కాకుండా బాధ్యతగా గుర్తించి ఇష్టంతో చదివితే ఉత్తమ జీవితాలను అనుభవించవచ్చు.

చదువు విశ్వవ్యాప్తమైనది. దీనికి ఏ రకమైన అడ్డంకులు, నిబంధనలు లేవు. చదువుకోవాలనే సంకల్పం, తపన ఉంటే చాలు. ఎంతైనా చదవవచ్చు. తద్వారా దేనినైనా, ఏదైనా సాధించవచ్చు. చదువును సాధించాలనే తపన తప్పక జీవితాలను మార్చి వేస్తుంది. అందుకే శ్రద్ధగా చదవాలి, గెలవాలి, ఎదగాలి.

చదువే (విద్య) అన్నింటికీ పరిష్కార మార్గం అనే సత్యాన్ని గ్రహించాలి.

**డాక్టర్ యం. ప్రభుదయాల్**
**మాజీ సెనేట్ మెంబర్ – కాకతీయ యూనివర్సిటీ,**
**మండల విద్యాశాఖ అధికారి – కొత్తగూడెం**

# మాతృభాష పునాదిగా ప్రపంచ పౌరులమవుదాం !



వ్యక్తుల అభివృద్ధిలోనూ, వ్యవస్థల పురోభివృద్ధిలోనూ భాషల పాత్ర చాలా కీలకం. భాషలు కేవలం మాట్లాడుకోడానికి మాత్రమే కాదు, విద్యను నేర్చుకోడానికి, దాని ద్వారా స్థిరమైన వృద్ధిని సాధించడానికి చాలా అవసరం. మాట్లాడే విధానాలు, నేర్చుకొనే పద్ధతులు, సమాజంతో మెరుగైన సంబంధాలను ఏర్పరుచుకోగలగడం వంటివి భాషా జ్ఞానం వల్లనే సాధ్యపడతాయి. భాషలు అంతరిస్తుంటే ప్రజలలో అవగాహన లోపం పెరుగుతుంది. సాంస్కృతిక వారసత్వం దెబ్బతింటుంది. వ్యక్తి–వ్యవస్థల వృద్ధి కుంటుపడుతుంది. ప్రపంచం అనేకమైన భాషలు మాట్లాడే ప్రజలతో నిండిన బహుభాషా వ్యవహార ప్రాంతం. దేశాలుగా పిలుచుకునే భౌగోళికమైన హద్దులకన్న, ఈ బహుభాషా వ్యవహార ప్రాంతాలు భిన్నం. భౌతికంగా ఒక ప్రాంతానికి పరిమితమైనా, బౌద్ధికంగా ప్రపంచంతో చప్పున అనుసంధానాన్ని సాధించగల తెలివిడి మనకు ఉంటుంది. అనేక భాషలలో మనకు ఉన్న వ్యవహార జ్ఞానం ఇందుకు సహకరిస్తుంది. కాబట్టి, భాషలను వేరుగా ఉంచి ఏ వృద్ధినీ కొలవలేం, ఏ అభివృద్ధినీ సాధించలేం.

యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఎనిమిదివేలకు పైగా భాషలున్నాయి. వీటిలో ఏడువేలకు పైగా భాషలు వాడుకలో ఉన్నాయి. మారుతున్న ప్రపంచం తీసుకొస్తున్న అనేక మార్పుల తాకిడి మాతృభాషలపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతోంది. తక్కువమంది మాట్లాడే భాషలు త్వరగా అంతరించిపోతున్నాయి. భారతదేశం వంటి బహుభాషా వ్యవహార దేశాలలో ఈ మార్పును స్పష్టంగా గుర్తించవచ్చు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అండమాన్ నికోబార్ దీవుల్లోని భాషల్లో ఒకటైన 'బో' భాష మాట్లాడే చివరి వ్యవహర్త కొద్దికాలం క్రితం వచ్చిన సునామీలో చనిపోయింది. దీంతో ఆ భాషావ్యవహర్తల సమూహం అంతరించినట్టయింది. చివరి వ్యవహర్త జీవించి ఉన్నపుడు పరిశోధకులు గుర్తించి సేకరించిన వివరాలు రికార్డుల రూపంలో భద్రంగా ఉన్నాయి. కాని, ఆ సమూహపు వేల సంవత్సరాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యాలకు ఉనికి లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా అనేకానేక కారణాలవల్ల ఇలా తుడిచిపెట్టుకుపోతున్న మాతృభాషల సంఖ్య ప్రతి ఏటా మూడంకెల సంఖ్యలలో పెరిగిపోతుండడం మనల్ని కలవరపెట్టే అంశం.అభిప్రాయాలను వెల్లడించడానికి మాత్రమే కాక, జ్ఞానాన్ని పంచుకోడానికి, పెంచుకోడానికి కూడ భాషే మనకి ఆధారం. ప్రపంచ జ్ఞానం మనకు ఇవాళ అనేకమైన భాషల్లో అందుతోంది. విద్యావ్యవస్థ ఈ జ్ఞానాన్ని మాతృ భాషలలో ఆయా సమాజాలకు అందించాలి. జ్ఞాన శాఖలలోని వైవిధ్యాన్ని మాతృ భాషలలో గ్రహింపుకు తెచ్చుకున్న సమాజాలు సులభంగా, వేగంగా వృద్ధి చెందుతాయి. అందుకే భాషావేత్తలు విద్యను మాతృభాషల్లోనే నేర్పాలి అన్నదానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తారు.ప్రపంచ దేశాలతో అనుసంధానం కావడం అన్నది ఇప్పుడు ప్రతిఒక్కరికి అవసరంగా మారిపోయింది. ఇటువంటి సందర్భాలలో భాష పరంగా మనకు భిన్నమైన అనుభవాలు ఎదురవుతాయి. ప్రపంచవ్యాప్తంగా 37 శాతం కన్నా ఎక్కువమంది తమ మాతృభాషలలో కాకుండా పర భాషలలో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. కొన్ని దేశాల్లో ఇది 90 శాతం దాకా ఉంది. విద్యావ్యవస్థలోని ఈ కల్లోలం ఆయా సమాజాలలోని ప్రజలలో భాషాపరమైన, భావ పరమైన సంఘర్షణలకు కారణమవుతుంది. సాంఘిక, రాజకీయ, వైజ్ఞానిక, కళాత్మక ఆలోచనలను ఇది నిరంతరం అస్థిరపరుస్తుంది. సమాజంలో పుట్టిన ప్రతి వ్యక్తికి తమ భాషలో చదువుకొనే హక్కు ఉంటుంది. సమాజాలను పాలించే వ్యవస్థలు ఈ హక్కును గుర్తించటం, పాటించటానికి అనువైన విధానాలను రూపొందించటం విధిగా భావించి, కార్యాచరణను కట్టుదిట్టం చేయాలి.ఇప్పుడు ప్రపంచమంతా బహుభాషా వ్యవహార ప్రాంతమే. అవకాశాలను, సందర్భాలను అనుసరించి అనేక దేశాలలో బహుభాషా విద్యాప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. మాతృభాషను విడిచిపెట్టకుండా మరిన్ని భాషలలో విద్యను నేర్పడమన్నది ఇప్పుడు ప్రపంచానికి కలిసి వస్తున్న తారకమంత్రం. దీనివల్ల విద్యార్థులలో విద్యార్జన శక్తిని, విద్యాసక్తిని పెంపొందింపజేయవచ్చు. తల్లిదండ్రులలో పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళనలను తగ్గించవచ్చు. అనేక సమాజాలతో కలసి జీవించగలిగే నైపుణ్యాన్ని పిల్లలలో వృద్ధి చేయవచ్చు. నేటి బాలలు రేపటి పౌరులు అన్నది పాతబడిన మాట. నేటి బాలలు రేపటి ప్రపంచ పౌరులు అన్నది కళ్ళకు కడుతున్న సత్యం. మనభాషతో పాటు మరిన్ని భాషలను నేర్చుకోవడం, భిన్నమైన సంస్కృతులను తెలుసుకోవడం అనేవి ఈ కాలపు పిల్లలకు మనం అందించదగిన సంపద. ఇది వారిలో వ్యక్తిగతమైన వృద్ధిని కలిగిస్తూ, సామూహిక చైతన్యానికి బాటలు వేస్తుంది. వృత్తి ఉద్యోగాలలో ఉన్నతిని కల్పించటంతో పాటు, ప్రపంచంతో అర్థవంతమైన భాగస్వామ్యం సాధించేందుకు సహకరిస్తుంది.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటిగా భాషల ప్రాధాన్యాన్ని యునైటెడ్ నేషన్స్ ఏనాడో గుర్తించింది. ప్రపంచం సాధించదగిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా యునైటెడ్ నేషన్స్ పేర్కొన్న పదిహేడింటిలో నాలుగవ లక్ష్యం 'అందరికీ నాణ్యమైన విద్య'. అలాగే 'లింగ సమానత్వం, అసమానతల తగ్గింపు', 'స్థిర అభివృద్ధిని సాధించే సమాజాలు –నగరాలు'... మొదలైన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలన్నిటికీ భాషలతో నేరుగా సంబంధం ఉంది. యునైటెడ్ నేషన్స్ అన్ని దేశాలకు నిర్దేశించిన ఈ లక్ష్యాల సాధనలో మాతృభాషల ద్వారా విద్యాబోధన ప్రాధాన్యాన్ని మన రాష్ట్రాలు, దేశాలు ప్రథమ ప్రాధాన్యాంశంగా గుర్తించాలి. 2015లో ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలను అన్ని దేశాలకు యునైటెడ్ నేషన్స్ సంస్థ పంపించింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆయా దేశాలు సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో 2016 నుంచి మనకు అందిస్తోంది. గడచిన తొమ్మిదేళ్ళ నివేదికల సారం ఏమిటంటే, 'సమాజాల మధ్య సంభాషణకు, విద్యకు, సమ్మిళిత వృద్ధి సాధనకు, సాధికారతకు మాతృభాషలు చాలా కీలకం' అని. 2022–2032 దశాబ్దాన్ని యునెస్కో దేశీయభాషల దశాబ్దంగా ప్రకటించి ప్రపంచదేశాలలో మాతృభాషల ద్వారా సమ్మిళిత, సుస్థిర వృద్ధిని సాధించేందుకు కృషి చేస్తోంది. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంలో మనమూ, మన వ్యవస్థలూ ఈ విషయంపై దృష్టినిలపవలసిన అవసరం ఉంది.

భక్తి

## 'మూడో కన్ను' తెరుద్దాం!



మానవులతో సహా అన్ని జీవులకూ పరిమితులు ఉన్నాయి. ఉదాహరణకు... ఏదైనా వస్తువును మనం చూస్తున్నామంటే... అది కాంతిని నిరోధించి, పరావర్తనం చెందడమే కారణం. గాలిని మనం చూడలేం. ఎందుకంటే అది కాంతిని అడ్డుకోలేదు. అదే గాలిలో కొద్దిగా పొగ ఉంటే... అది మనకు కనిపిస్తుంది. కాంతిని తనలోనుంచీ వెళ్ళనిచ్చే దేన్నీ మనం చూడలేం. ఇంద్రియాలైన మన రెండు కళ్ళ స్వభావం అది. ఈ ఇంద్రియనేత్రాలు భౌతికమైనవాటినే చూడగలుగుతాయి. మరి భౌతికం కాని వాటిని ఎలా చూడాలి? దానికి మూడో కన్ను కావాలి. కానీ ఎలా?

ఆ కథ అంతరార్థం...శివుడు తన మూడో కన్ను తెరవడం గురించి ఒక ప్రసిద్ధమైన కథ ఉంది. కామదేవుడైన మన్మధుణ్ణి జ్వలించే తన మూడో కంటితో శివుడు భస్మం చేసిన కథ అది. ఈ కథకు యోగాకు సంబంధించిన మరో కోణం ఉంది. శివుడు యోగ మార్గంలో కృషి చేస్తున్నాడు. అంటే కేవలం పరిపూర్ణత్వం కోసం కాదు, అపరిమితత్వం కోసం ఆయన ఆ కృషి సాగిస్తున్నాడు. తనలో కామం పెరగడాన్ని ఆయన గ్రహించాడు. ఇక్కడ 'కామం' అంటే అర్థం కేవలం శృంగారపరమైనది అని మాత్రమే కాదు. మనలో కలిగే ప్రతి కోరికా కామమే. అది అధికారం కోసం కావచ్చు, పదవి కోసం కావచ్చు, డబ్బు కోసం కావచ్చు... ఇలా దేని గురించైనా కావచ్చు. మీలో ఒక అసంపూర్ణ భావన ఉంటుంది. 'నాకు అది లేకపోతే... నేను సంపూర్ణం కాదు' అనే భావనతో తపించిపోవడమే కామం. తనలో అలాంటి భావన కలగడంతో... దాన్ని శివుడు దహించాడు. మూడో కన్ను తెరవడం ద్వారా... ఆయన తనలో భౌతికతకు అతీతమైన ఒక పార్శ్వాన్ని చూశాడు. ఇక భౌతికతకు సంబంధించిన నిర్బంధాలన్నీ చెదిరిపోయాయి.మూడో కన్ను అనేది... భౌతికమైనది కానిదాన్ని చూడగలిగే కంటిని సూచిస్తుంది. భౌతికం కాని వాటిని చూడాలంటే మనకు ఒకే ఒక మార్గం... మనం అంతర్ముఖులం కావడం. ఇక్కడ 'మూడో కన్ను' అనే మాట కేవలం ప్రతీక మాత్రమే. అది నుదుటి మీద మొలిచేదో, పొడుచుకువచ్చేదో కాదు. భౌతికతకు అతీతమైన దాన్ని గ్రహించగలిగే దృష్టి కోణం. మరో అంశం ఏమిటంటే... ఇంద్రియ నేత్రాలు కర్మ కారణంగా కలుషితమై ఉంటాయి. 'కర్మ' అంటే గత చర్యల తాలూకు మిగిలిపోయిన జ్ఞాపకం. మీరు చూసే ప్రతిదీ ఆ కర్మ స్మృతులతో ప్రభావితం అవుతుంది. అది జరగకుండా మనం చెయ్యలేం. ఎవరినైనా మనం చూసినప్పుడు... 'అతను బాగున్నాడు, ఇతను బాగోలేడు, అతను మంచివాడు, ఇతను మంచివాడు కాదు' అని ఆలోచిస్తాం. ఉన్నది ఉన్నట్టుగా మనం దేన్నీ చూడలేం. ఎందుకంటే మన దృష్టినీ, మనం చూడగలిగే సామర్థ్యాన్నీ కర్మ స్మృతి ప్రభావితం చేస్తుంది. ప్రతిదాన్నీ ఉన్నది ఉన్నట్టుగా చూడాలంటే... లోతులకు చొచ్చుకుపోగలిగేదీ, జ్ఞాపకాలతో కలుషితం కానిదీ అయిన ఒక కన్ను తెరుచుకోవాలి. సంప్రదాయపరంగా... భారతదేశంలో జ్ఞానం అంటే పుస్తకాలు చదవడం కాదు, ఎవరి మాటలనో వినడం కాదు, సమాచారాన్ని పోగు చేసుకోవడం కాదు. మనం ఏమిటనేది గ్రహించడం కోసం కొత్త దృష్టిని లేదా అంతర్ దృష్టిని తెరవడం. మనకు సంపూర్ణమైన స్పష్టత వచ్చేది... అంతర్ దృష్టి ఏర్పడినప్పుడు మాత్రమే. అప్పుడు మనలోని స్పష్టతను ప్రపంచంలో ఏ వ్యక్తి, ఏ పరిస్థితి చెదరగొట్టడం సాధ్యం కాదు. అదే నిజమైన జ్ఞానం. అది కలగాలంటే... మనలో మూడో కన్ను తెరుచుకోవాలి. అదే శివుడి మూడో కన్ను మనకు ఇచ్చే సందేశం. శివరాత్రి సందర్భంగా... మీలో 'మూడో కన్ను' తెరుచుకోవడానికి సాధన ప్రారంభించండి.



## ఎండకాలం.. కేశాలకు గడ్డుకాలం!



ఎండకాలంలో కొందరు ప్రతిరోజూ తలస్నానం చేస్తుంటారు. దీనివల్ల ఉక్కపోత నుంచి ఉపశమనం లభించినా.. జుట్టు ఆరోగ్యం మాత్రం దెబ్బతింటుంది. రోజూ తలస్నానం చేస్తే.. వెంట్రుకలు నిర్జీవంగా మారుతాయి. క్రమంగా రాలిపోతాయి.

తలస్నానం తర్వాత జుట్టు త్వరగా ఆరాలని బ్లో డ్రయర్స్ వాడుతుంటారు. ఇవి జుట్టుకు ఏమాత్రం మంచిదికాదు. ఇక కర్లర్స్, స్ట్రయిటనర్స్ వంటివి వాడటం కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వీటిలోంచి వెలువడే వేడి.. వెంట్రుకలకు హాని కలిగిస్తుంది. కాబట్టి, జుట్టును మెత్తని టవల్‌తో తుడుచుకుంటూ.. ఉదయపు ఎండలో ఆరబెట్టుకోవడమే మంచిది. ఎక్కువ వేడి జుట్టును బలహీనంగా మారుస్తుందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పరిశోధలోనూ తేలింది.

కాలం ఏదైనా.. వెంట్రుకలకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఎందుకంటే, జుట్టులో తేమశాతం ఎక్కువ సమయంపాటు నిలిపి ఉంచడంలో నూనె సమర్థంగా పనిచేస్తుంది. అందుకే, తలస్నానానికి అరగంట ముందు గోరువెచ్చని నూనెతో జుట్టుకు బాగా మసాజ్ చేయాలి. దాంతో.. జుట్టు కుదుళ్లు బలంగా మారుతాయి.వెంట్రుకలను ఎప్పుడూ ముడివేసి ఉంచడం వల్ల చిక్కులు పడి తెగిపోతాయి. అలాగే, ఈకాలంలో మామూలు దువ్వెన వాడినా.. జుట్టు రాలిపోతుంది. పళ్లు దూరంగా, వెడల్పుగా ఉన్న దువ్వెనలు వాడటం మంచిది.

## రేస్‌లో సరికొత్త సంచలనం







దూసుకుపోయే కార్లు మన కళ్ల ముందు మెదులుతాయి. వారి స్ఫూర్తితో రేసుల్లో దూసుకుపోతోంది పదేళ్ల కశ్మీరు బాలిక ఆతికా మిర్. తాజాగా 'రోటాక్స్ ఛాలెంజ్ ఇంటర్నేషనల్ ట్రోఫీ' గెలిచి, ఈ ఘనత సాధించిన తొలి ఆడపిల్లగా చరిత్ర సృష్టించింది. 'వరల్డ్ సిరీస్ కార్టింగ్' ఛాంపియన్‌షిప్ కోసం సన్నద్ధమవుతున్న ఆతికా కథ ఇది.

గో కార్టింగ్... కారు రేసు ప్రేమికులను ఆకట్టుకునే క్రీడ. ప్రత్యేకించి వరల్డ్ కార్టింగ్ సిరీస్, ఉత్తమమైన డ్రైవర్లనూ, టాప్ కార్ట్, ఇంజన్ ఉత్పత్తిదారులనూ ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇలాంటి ప్రతిష్ఠాత్మకమైన 'వరల్డ్ సిరీస్ కార్టింగ్' (డబ్ల్యుఎస్‌కె) ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనబోతున్న పదేళ్ల భారతీయ బాలికగా ఆతికా మిర్ చరిత్ర సృష్టించబోతోంది. తాజాగా దక్షిణ ఇటలీలోని, లా కొకా సర్క్యూట్‌లో చేపట్టిన టెస్ట్ సెషన్‌లో ఆతికా అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. జమ్ముకశ్మీరుకు చెందిన ఈ రేసర్, 60 కార్టులతో కూడిన మినీ క్లాస్‌లో పాల్గొన్న ఏకైక బాలిక కావడం విశేషం. ఈ పాప ఈ ఏడాది జరగబోయే డబ్ల్యుఎస్‌కె సూపర్ మాస్టర్ సిరీస్, డబ్ల్యుఎస్‌కె యూరో సిరీస్, డబ్ల్యుఎస్‌కె ఫైనల్ కప్ పోటీల్లో పాల్గొనబోతోంది. ఈ పోటీల గురించి మాట్లాడుతూ... 'ఈ పోటీలో పాల్గొనే అవకాశం దొరకడం నా అదృష్టం. ఇది నేను నడపబోతున్న అత్యున్నతమైన కార్టింగ్ కాబోతోంది. ఈ పోటీ కోసం ఎన్నో సర్క్యూట్లలో నేర్చుకోవాల్సిన అవసరం ఉంది.

%పైగా చలి కాలంలో డ్రైవ్ చేయడం చాలా కష్టం. అయినా నేనందుకు అన్ని విధాలా సిద్ధమయ్యాను' అంటూ మీడియాకు వివరించిందీ పాప. డబ్ల్యుఎస్‌కెలో ప్రారంభ రోజుల్లో రేసులో పాల్గొన్న ప్రముఖ డ్రైవర్లలో ఎఫ్1 డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ కూడా ఉన్నాడు. అతనిలాగే ఆతికా కూడా రేసింగ్ కుటుంబ నేపథ్యాన్ని కలిగి ఉంది. ఈ పాప తండ్రి ఆసిఫ్ నజీర్, భారత మొట్టమొదటి జాతీయ కార్టింగ్, ఫార్ములా ఆ సి య్ నా ఛాంపియన్. ఆతికా పాల్గొనే ప్రతి పోటీలో కూతురి వెన్నంటి ఉంటూ, రేసింగ్ మెలకువలను నేర్పిస్తూ ఉంటారు ఆసిఫ్.

**తండ్రి తోడుగా...**

తన కూతురి ప్రతిభ గురించి మాట్లాడుతూ, 'ఆతికా తన అంకితభావంతో, ప్రతిభతో కార్టింగ్‌లో అత్యున్నత స్థానాన్ని అందుకోగలిగింది. అయితే తాజా రేసులో ఆమె కొన్ని మెలకువలను అలవరుచుకోక తప్పదు. కొత్త ట్రాక్స్, కొత్త పరిస్థితులు, కొత్త వాతావరణాలకు కూడా అలవాటు పడాలి. ఈ పోటీ ఆమెకొక పెద్ద సవాలుగా మారబోతోంది" అంటూ కూతురి ప్రతిభను ప్రశంసిస్తూనే, పోటీలో గెలుపు సాధ్యాసాధ్యాల గురించి ప్రస్థావించాడు ఆసిఫ్ నజీర్.

**ఐదేళ్ల వయసులోనే...**

ఐదేళ్ల వయసులోనే ఇండోర్ కార్టింగ్ మొదలుపెట్టిన ఆతికా, ఎంతో వేగంగా యుఎఇ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే స్థాయికి చేరుకుంది. ర్యాంకుల పరంగా కూడా వేగంగా ఎదిగింది. ఆ సందర్భం గురించి మాట్లాడుతూ... 'ప్రతి విజయం తరువాత మా నాన్న నాకు కొత్త లక్ష్యాలను ఇస్తూ ఉంటారు. ఆయన ప్రేరణతో నేను వాటిని అందుకుంటూ ఉంటాను. అలా క్రమేపీ నా వయసు విభాగంలో జాతీయ పోటీల్లో పాల్గొనే స్థాయికి ఎదగగలిగాను' అంటోంది ఆతికా. తన విజయాల గురించి వివరిస్తూ... 'నాకెంతో గర్వంగా ఉంది. మోటార్ స్పోర్ట్‌లో మహిళలకు అవకాశాలు తక్కువ. లె మ్యాన్స్ కార్ట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో విజయం సాధించినందుకు, ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ సిరీస్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే అర్హత పొందినందుకూ నాకెంతో గర్వంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది ఈ చిన్నారి.

ఆతికా మిర్ విజయ పరంపర

మెగా ఛాంపియన్‌షిప్ మీద గురి పెట్టిన ఆతికా ఇప్పటివరకూ పలు పోటీల్లో అత్యద్భుతమైన ప్రతిభ కనబరిచింది. ఆ వివరాలు...

ప్రపంచవ్యాప్త జాతీయా కార్టింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో అత్యధిక ర్యాంకు సాధించిన తొలి మహిళా డ్రైవర్‌గా గుర్తింపు పొందింది

డిఎఎమ్‌సి, మిడిల్‌ఈస్ట్ కప్ 2024లో మూడో స్థానం పొందింది

ఎఫ్ఎమ్ఎస్ఐ జాతీయ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ రౌండ్ వన్‌లో మూడో స్థానం సాధించింది

దుబాయిలోని ల్యాప్ రికార్డును బద్దలు కొట్టిన మొట్టమొదటి భారతీయురాలు

లె మ్యాన్స్ కార్ట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ గెలిచిన తొలి మహిళా డ్రైవర్

ఐరన్ డేమ్స్ యంగ్ టాలెంట్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన తొలి ఆసియా వనిత

రోటాక్స్ ఛాలెంజ్ అంతర్జాతీయ ట్రోఫీ రేసులో గెలిచిన తొలి భారతీయురాలు

## జుట్టుకి అద్దం అతికించేద్దాం!













జడ వేసినా ముడి వేసినా విరబోసినా దానికంటూ ఓ స్టైల్ ఉంటుంది. మనం వేసుకునే దుస్తుల్ని బట్టి హెయిర్ స్టైల్ మారిపోతూ ఉంటుంది. పూలు మొదలు రాళ్ల బ్రూచ్‌ల దాకా సిగను ఎన్నో విధాలుగా సింగారిస్తాం. అందులోనూ ఎవరి మోడల్ వారిది. దేని ఆకర్షణ దానిది. అయితే జడ అలంకారంలో పూలు మినహాయిస్తే మిగిలినవి చేసేందుకు కాస్త శ్రమ అవసరం. సమయమూ పడుతుంది. మనం ఏ తరహా హెయిర్ స్టైల్ వేసినా దాన్ని చిటికెలో వావ్ అనిపించేలా చేసేందుకు 'మిర్రర్ హెయిర్ స్టిక్ ఆన్ యాక్సెసరీలు' వస్తున్నాయి.

ఇవే జడను అలంకరించే అద్దాలు. డైమండ్, త్రికోణం, బొట్టులాంటి మోడళ్లతో పాటు గుండ్రంగా ఉండేవీ ఇందులో వస్తున్నాయి. జడ వేసుకోవడం పూర్తయ్యాక అచ్చం బొట్టు బిళ్లలను అతికించుకున్నట్టు వెనక ఉన్న స్టిక్కర్ తీసేసి వెంట్రుకల మీద అతికించుకోవడమే. సాధారణమైన అద్దాల తరహాలో ఉండేవాటితో పాటు బంగారు రంగులోవీ ఇందులో దొరుకుతున్నాయి. అలంకారం చిటికెలో అయిపోవాలి, కొత్తగానూ కనిపించాలి అనుకుంటే ఇదో మెరుపులాంటి ఐడియా. జుట్టును తళతళా మెరిపించే ప్రక్రియ!

ఈ తరం అతివలను ఆకర్షించేలా కొత్తకొత్త డిజైనర్ నగలు వస్తూనే ఉన్నాయి. ఆధునిక హంగులతో ఎన్ని ఆభరణాలు రూపుదిద్దుకుంటున్నా ప్రాచీన నగల ప్రాధాన్యతే వేరు! సంప్రదాయాన్ని మేళవించుకున్న నయా నగలకు అంతకంతకూ డిమాండ్ పెరుగుతూనే ఉంది. అలాంటి ట్రెడిషనల్ నగల్లో ఒకటి బోహో జువెలరీ. బోహీమియన్ జీవనశైలి నుంచి ఉద్భవించిన బోహో ఆభరణాల విశేషాలేంటో తెలుసుకుందాం..

19వ శతాబ్దిలో పారిస్ వీధుల్లో పుట్టిన కల్చర్ బోహీమియన్. ప్రకృతి ప్రసాదించే సహజ వనరుల నుంచి రూపొందించిన ఆభణాలు ధరిస్తుండేవారు. కలప, పూసలు, పెంకులు, ఈకలు, రాళ్లు, ఇతర లోహాలతో తయారుచేసిన నగలు ఇష్టంగా వేసుకునేవారు. అవే బోహో జువెలరీగా ప్రాచుర్యం పొందాయి. ఇప్పుడు అవే.. సరికొత్త డిజైన్లలో మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి.

లేయర్డ్ నెక్లెస్‌లు, స్టాకింగ్ బ్రేస్‌లెట్లు, పెద్ద సైజు చెవిపోగులు వీటిలో ప్రధానంగా ఆకట్టుకుంటున్నాయి. పగడాలు, గవ్వలు, ఎంబ్రాయిడరీ జోడించిన నగలు మరింత ఆకర్షణీయంగా అలరిస్తున్నాయి. పువ్వులు, ఆకులు, సూర్యచంద్రులు, నక్షత్రాలు, ఖగోళ వింతలూ అన్నీ పొందికగా కుదురుకొని ఉన్న బోహో నగలను చూడగానే 'అహో!' అనాల్సిందే! వీటిలో భారీ కంఠాభరణాలు, పెండెంట్లు, ఉంగరాలూ ఉన్నాయి. సముద్రంలో దొరికే ఆల్చిప్పలు, గవ్వలతో రూపొందినవి బీచ్‌వేర్ నగలుగా ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. ఎకోఫ్రెండ్లీ నగలుగా మంచి పేరు మూటగట్టుకున్న బోహో జువెలరీని మీరూ ఓసారి ట్రై చేయండి.

## అహో.. బోహో!











**క్యాన్సర్ ముప్పు:** ఆల్కహాల్‌కు 'కార్సినోజెన్' అనే పేరుంది. అంటే మద్యంతో రొమ్ములు, కాలేయం, తల, మెడ, గొంతు, పెద్దపేగు.. ఇలా పలురకాల క్యాన్సర్ల ముప్పు పొంచి ఉంటుంది

కాలేయ జబ్బు: తీవ్ర మద్యపాన వ్యసనంతో కాలేయానికి కొవ్వు పడుతుంది. మద్యం సంబంధిత కామెర్లు, కాలేయం గట్టిపడే ఫైబ్రోసిస్, సిర్రోసిస్, కాలేయ వైఫల్యం సమస్యలు పొంచి ఉంటాయి

గుండె జబ్బులు: రక్తపోటు పెరుగుతుంది. గుండె లయ క్రమం తప్పుతుంది. గుండెపోటు ముప్పు పెరుగుతుంది

ఇన్‌ఫెక్షన్లు: వ్యాధినిరోధకశక్తి బలహీనపడుతుంది. ఫలితంగా క్షయ లాంటి ఇన్‌ఫెక్షన్లు సులభంగా సోకుతాయి

నాడీ నష్టం: దీర్ఘకాలం పాటు విపరీతంగా మద్యం తాగితే, జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మద్యం సంబంధిత బ్రెయిన్ డ్యామేజీ జరుగుతుంది

**స్వీయ హాని:** మద్యం నిర్ణయ సామర్థ్యాన్ని కుంటు పరుస్తుంది. ఆత్మహత్య, స్వీయ హాని ఆలోచనలను పెంచుతుంది. భావోద్వేగాలు అదుపుతప్పేలా చేస్తుంది

మానసిక కుంగుబాటు: మద్యంతో మానసిక కుంగుబాటు, ఆందోళనలు పెరుగుతాయి

## మద్యంతో ముప్పులు



# ఎట్టకేలకు లాభాల్లోకి సూచీలు



**ముంబై- నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ మాత్రం వరుసగా ఆరోరోజూ నష్టపోయింది. 5.80 పాయింట్లు కోల్పోయి 22,547.55 వద్దకు జారుకున్నది. ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీ తగ్గుముఖం పట్టింది.
మార్కెట్లో మహీంద్రా అండ్ మహీంద్రా 2.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్ 2.55 శాతం బలపడింది. దీంతోపాటు జొమాటో, నెస్లే, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు నష్టపోయాయి. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు లేదా 2 శాతం మేర నష్టపోయిన విషయం తెలిసిందే.



# ప్రైవేటుకు ఎయిర్‌పోర్టులు?.. వచ్చే ఏడాది మార్చినాటికి అమ్మేయనున్న కేంద్రం!



**న్యూఢిల్లీ-నవభూమి:** విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ఇంటర్-మినిస్టీరియల్ కన్సల్టేషన్‌లో ప్రస్తావనకు తీసుకొచ్చినట్టు కూడా చెప్తున్నారు.
జాతీయ నగదీకరణ ప్రణాళిక కింద 2022 నుంచి 2025 వరకు మొత్తం దేశవ్యాప్తంగా 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని కేంద్రం నిర్ణయించుకున్నది. వీటిలో భువనేశ్వర్, వారణాసి, అమృత్‌సర్, తిరుచ్చి, ఇండోర్, రాయ్‌పూర్, కాలీకట్, కోయంబత్తూర్, నాగ్‌పూర్, పాట్నా, మధురై, సూరత్, జోధ్‌పూర్, రాంచీ, చెన్నై, విజయవాడ, రాజమండ్రి, వడోదర, భోపాల్, తిరుపతి, హుబ్లీ, ఇంపాల్, అగర్తల, డెహ్రాడూన్, ఉదయ్‌పూర్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ముందుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బోర్డు (ఏఏఐ) 13 ఎయిర్‌పోర్టులను గుర్తించింది. దీంతో వీటి ప్రైవేటీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేబినెట్ అనుమతికి సిద్ధమైంది. అయితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం.. రాయ్‌పూర్, ఇండోర్ విమానాశ్రయాల ప్రైవేటీకరణకు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సదరు జాబితా 11 ఎయిర్‌పోర్టులకు తగ్గింది. ఈలోగా గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు రావడంతో ప్రైవేటీకరణకు బ్రేక్ పడింది. కానీ మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో ఇప్పుడిక మళ్లీ విమానాశ్రయాల ప్రైవేటీకరణపై సర్కారు పెద్దలు దృష్టి సారించారు.

**విమర్శలు వస్తున్నా..**

ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై రాష్ట్రాల నుంచి గట్టిగానే విమర్శలు వస్తున్నాయి. లాభాల్లో ఉన్న విమానాశ్రయాలు ఈ దెబ్బతో నష్టాల్లోకి జారుకుంటాయని, ప్రైవేట్ రంగంలో కొన్ని బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి దేశీయ విమానయాన పరిశ్రమ వెళ్లిపోతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్యాసింజర్లపై అనవసరపు చార్జీలు వచ్చిపడతాయని, పారదర్శకత లోపిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా అదానీ గ్రూప్ కోసమే ఈ ప్రైవేటీకరణ తంతు అన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇక ఇప్పటికే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో.. రాబోయే ఐదేండ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి రూ.10 లక్షల కోట్లను ఖజానాకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ తిరిగి పట్టాలెక్కుతున్నది. ఇదిలావుంటే ప్రైవేటీకరణ ప్రక్రియలో భాగంగా తొలిసారి 6 పెద్ద ఎయిర్‌పోర్టులతో 7 చిన్న ఎయిర్‌పోర్టులను కలిపేయాలని భావిస్తున్నారు. వారణాసితో ఖుషీనగర్-గయా, అమృత్‌సర్‌తో కంగ్రా, భువనేశ్వర్‌తో తిరుపతి, రాయ్‌పూర్‌తో ఔరంగాబాద్, ఇండోర్‌తో జబల్‌పూర్, తిరుచిరాపల్లితో హుబ్లీ క్లబ్ చేయాలని చూస్తున్నారు.

# ఈ వృద్ధితో ఉద్యోగాలు పుట్టవ్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను కూడా పెంచుతున్నాయి. అయితే ఈ అంచనాలు ఏమంత గొప్పగా లేవని రాజన్ పెదవి విరిచారు. ప్రస్తుతం చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజన్.. తాజాగా ఓ బ్లూంబర్గ్ టెలివిజన్ ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. దేశ జీడీపీ గాడినపడుతున్నదని ఆనందించాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న వృద్ధి అంచనాలు.. కొత్తగా జాబ్ మార్కెట్‌లోకి రాబోయే వాళ్లకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేవని తేల్చిచెప్పారు.

**ఇంకో 2 శాతం పెరగాలి**

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దేశ జీడీపీ వృద్ధిరేటు 6 శాతానికిపైగానే ఉంటుందన్న అంచనాలు విస్తృతంగా వస్తున్న సంగతి విదితమే. బ్లూంబర్గ్ సర్వేలో ఆర్థికవేత్తలు సైతం ఇదే చెప్పారు. జూలై-సెప్టెంబర్‌తో పోల్చితే (నాడు ఏడు త్రైమాసికాల కనిష్ఠ స్థాయిని తాకుతూ 5.4 శాతంగా నమోదైంది) ఇది ఎక్కువే. అయినప్పటికీ భారత్ ఇంకా మెరుగైన వృద్ధిరేటును సాధించవచ్చని రాజన్ అభిప్రాయపడ్డారు. ఇంకో 2 శాతం పెరిగి 8 శాతం స్థాయిని అందుకోవాలని, అప్పుడే ఏటా మార్కెట్‌లోకి వస్తున్న నిరుద్యోగ యువతకు తగ్గ ఉద్యోగావకాశాలను సృష్టించగలమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారత్‌కు ఇప్పుడున్న స్థాయి వృద్ధి సరికాదన్నారు. కాగా, ఈ శుక్రవారం అక్టోబర్-డిసెంబర్‌కుగాను దేశ జీడీపీ గణాంకాలు అధికారికంగా విడుదల కానున్నాయి.వడ్డీరేట్లు తగ్గిస్తే చాలదు
మందగించిన దేశ జీడీపీ వృద్ధిరేటును పరుగులు పెట్టించేందుకు దాదాపు ఐదేండ్ల తర్వాత ఆర్బీఐ ఇటీవలి ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేటును పావు శాతం కోత పెట్టినది తెలిసిందే. ఈ నెలారంభంలో కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా రెపో రేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తెచ్చారు. దీంతో ఆయా బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. అయితే ఎకానమీని బలపర్చేందుకు ఈ నిర్ణయం ఒక్కటే చాలదని రాజన్ వ్యాఖ్యానించారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేసే చర్యలు కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఉద్యోగావకాశాలు ఎంతగా పెరిగితే ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు అంత గట్టిగా సాగుతున్నట్టవుతుందన్నారు.

**ట్రంప్ టారీఫ్‌లపై..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తు,సేవలపై అధిక సుంకాలను ప్రకటిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ కారణంగానే దేశీయ స్టాక్ మార్కెట్లు సైతం తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే ఈ సుంకాలపై రాజన్ స్పందిస్తూ.. అమెరికాతో సత్సంబంధాలు లాభదాయకమని, ఆ దేశం నుంచి చమురు, రక్షణపరమైన కొనుగోళ్లను పెంచడం మంచిదని అభిప్రాయపడ్డారు. అలాగే చాలా వస్తూత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించే వీలుందన్నారు.

# భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ ఈవి మరింత స్టైలిష్‌గా మారింది: ఎంజీ కామెట్ బ్లాక్ స్టార్మ్





**న్యూఢిల్లీ-నవభూమి:** జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా, దేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ కార తయారీదారు, COMET EV పోర్ట్ ఫోలియోలో బ్లాక్ స్టార్మ్ ఎడిషన్ ను పరిచయం చేసింది, భారతదేశపు స్ట్రీట్-స్మార్ట్ ఈవీ స్టైల్ ఆకర్షణను మెరుగుపరిచింది. ఎక్స్-షోరూం ధర రూ. INR 7.80L విడుదలైన, కామెట్ బ్లాక్ స్టార్మ్ అగ్రగామి వేరియెంట్ గా నిలవనుంది. స్టైలిష్ టెక్ సేవీ సిటీ ప్రయాణికుడు ఇప్పుడు తమకు దగ్గరలో ఉన్న ఎంజీ డీలర్ షిప్ ను సందర్శించవచ్చు రూ. 11,000కి కొత్త ఎంజీ కామెట్ బ్లాక్ స్టార్మ్ ను బుక్ చేయవచ్చు.
ద కామెట్ బ్లాక్ స్టార్మ్ తన 'స్టారీ బ్లాక్ 'ఎక్స్ టీరియర్స్ ద్వారా ఆధునికత స్టైల్ ను ప్రదర్శిస్తుంది. ఇది కారు యొక్క పూర్తి రూపాన్ని మెరుగుపరుస్తుంది. కామెట్ ఈవీ నేమ్ ప్లేట్ డార్క్ క్రోమ్ లో తీర్చిదిద్దబడింది ఇంటర్నెట్ ఇన్ సైడ్ చిహ్నం నలుపు రంగులో పూర్తి చేయబడి చూస్తున్న వారిని ఆకట్టుకుంటుంది. లెదరెట్ సీట్ల పై ఎరుపు రంగులో 'బ్లాక్ స్టార్మ్' పదం ఎంబ్రాయిడరీతే ఇంటీరియర్స్ లో ఉపయోగించిన నలుపు ఇతివృత్తం ప్రీమియం అనుభవాన్ని వాగ్ధానం చేస్తోంది.సంగీత ప్రియుల కోసం, కంపెనీ ఇప్పుడు ట్రాఫిక్ రద్దీతో కొంచెం ప్రశాంతత కలిగించడానికి కామెట్ బ్లాక్ స్టార్మ్ లో 4 స్పీకర్స్ అమర్చింది. ఈ కొత్త ఎడిషన్ లో ఫాస్ట్%-ఛార్జింగ్ ను మద్దతు చేసే 17.4 బ్యాటరీని కలిగి ఉంది ధృవీకరించబడిన రేంజ్ 230 కిలోమీటర్లను అందచేస్తుంది. కస్టమర్లు తమ కామెట్ బ్లాక్ స్టార్మ్ ను విలక్షణమైన బ్యాడ్జీ, వీల్ కవర్, హుడ్ బ్రాండింగ్ స్కిడ్ ప్లేట్స్ వంటి ఐచ్ఛిక స్టైలింగ్ అంశాలతో ప్రత్యేకమైన యాక్ససరీ ప్యాక్ తో మరింత వ్యక్తిగతం చేయవచ్చు.
దీనిపై వ్యాఖ్యానిస్తూ, రాకేష్ సేన్, సేల్స్ హెడ్, జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఇలా అన్నారు, "ఆధునిక కాలానికి చెందిన భారతదేశపు కారు బయ్యర్లు విలక్షణమైన ఎంపికలను తమ వ్యక్తిత్వాన్ని సూచించేవి కోరుకుంటున్నారు. తమను ప్రత్యేకంగా నిలిపి తమ ఎంపికలను విలక్షణంగా ఉంచే స్పష్టమైన రంగుల ఆప్షన్స్ తో ఆకర్షితులవుతున్నారు. స్టైల్ ఆధునికతలను అందచేయడం ద్వారా రోజూవారీ ప్రయాణాన్ని మెరుగుపరచడాన్ని వాగ్ధానం చేసిన కామెట్ బ్లాక్ స్టార్మ్ ను విడుదల చేయడానికి ఆనందిస్తున్నాము. మా శ్రేణిని క్రమం తప్పకుండా పునరుత్తేజం చేయడం ద్వారా మా కస్టమర్ల పెరుగుతున్న అవసరాలను నిరంతరం నెరవేర్చడానికి మా యొక్క అంకిత భావాన్ని ద కామెట్ బ్లాక్ స్టార్మ్ తెలియచేస్తుంది."
ద MG COMET EV పట్టణ ప్రయాణికుడికి అవసరమైన అవసరమైన పనితీరును వారు కోరుకున్న స్టైల్ తో కలుపుతుంది ఇవన్నీ సురక్షితమైన స్మార్ట్ ప్యాకేజీ లో లభిస్తాయి. కామెట్ EV సేల్స్ CY23 కంటే CY'24లో ప్రభావితపరిచే 29% పెరిగాయి, ఇది కారు బయ్యర్లలో శక్తివంతమైన స్వీకరణను సూచిస్తున్నాయి. దీని వినూత్నమైన డిజైన్ ఆచరణీయతలు దేశవ్యాప్తంగా వినియోగదారుల పై ప్రభావం చూపిస్తూ స్టైలిష్, పర్యావరణానుకూలమైన సంచార పరిష్కారాన్ని కోరుకునే నగరంలో జీవించే వారు ప్రాధాన్యతనిచ్చే ఎంపికగా చేసాయి.

# 15వ ఏజిస్ గ్రాహం బెల్ అవార్డ్స్ ఫర్ సోషల్ గుడ్ ఇన్నోవేషన్ విత్ పాథోరోల్‌లో ఫైనలిస్ట్‌గా ఎంపికైన కెమిన్ ఆక్వాసైన్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రతిష్టాత్మకమైన 15వ ఏజిస్ గ్రాహం బెల్ అవార్డ్స్‌లో సామాజిక మంచిలో ఆవిష్కరణ విభాగంలో ఫైనలిస్ట్‌గా కెమిన్ ఆక్వాసైన్స్ గుర్తింపు పొందింది. దాని అద్భుతమైన పరిష్కారం, పాథోరోల్ కోసం దీనిని ఎంపిక చేశారు. గ్లోబల్ రీసెర్చ్ -డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రాజలక్ష్మి అసోసియేట్ సైంటిస్ట్ రీసెర్చ్ -డెవలప్‌మెంట్ హరికుమార్ ఎస్, కెమిన్ ఆక్వాసైన్స్ తరఫున ఈ అవార్డును అందుకున్నారు. పర్యావరణ అనుకూలమైన లాభదాయకమైన రొయ్యల పెంపకంలో పాథోరోల్ భాగస్వామ్యాన్ని ఈ ప్రశంసలు వేడుక జరుపుకుంటాయి.సైన్స్ - టెక్నాలజీ శాఖ భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మద్దతు ఇచ్చే ఏజిస్ గ్రాహం బెల్ అవార్డులు సానుకూల సామాజిక ప్రభావాన్ని నడిపించే ఆవిష్కరణలను గుర్తించి గౌరవిస్తాయి. కేంద్ర వాణిజ్య - పరిశ్రమ , ఎలక్ట్రానిక్స్ - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి శ్రీ జితిన్ ప్రసాద పాల్గొన్న ఈ అవార్డు ప్రదానోత్సవంలో రొయ్యల వ్యాధి నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో పాథోరోల్ సామర్థ్యాన్ని పరిశ్రమపై దాని సానుకూల ప్రభావాన్ని వెల్లడించింది."ఏజిస్ గ్రాహం బెల్ అవార్డులలో ఈ ఫైనలిస్ట్ గుర్తింపు ఆక్వాకల్చర్‌లో ఆవిష్కరణ సస్టైనబిలిటీ పట్ల కెమిన్ ఆక్వాసైన్స్ యొక్క నిబద్ధతను, సానుకూల సామాజిక ప్రభావానికి దాని అంకితభావాన్ని నొక్కి చెబుతుంది" అని కెమిన్ ఆక్వాసైన్స్ అధ్యక్షులు సబీన్ ముల్లర్ అన్నారు. " రొయ్యల రైతులకు వ్యాధి నిర్వహణ పరంగా సమర్థవంతమైన సహజమైన విధానాన్ని పాథోరోల్ అందిస్తుంది, వారి దిగుబడిని మెరుగుపరుస్తుంది మరింత స్థిరమైన ఆహార సరఫరాకు దోహదపడుతుంది" అని అన్నారు.

# గుడ్ న్యూస్.. భారీగా పతనమైన బంగారం ధరలు..



**ముంబై- నవభూమి:**పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. బంగారం ధరలు భారీగా తగ్గాయి. కొన్ని నెలలుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ ధరలు నేడు (26-02-2025) భారీగా తగ్గుముఖం పట్టాయి. ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీలో నిన్న (మంగళవారం) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.78,953 ఉండగా.. ఇవాళ (బుధవారం) రూ.78,421కి తగ్గింది. అలాగే 24 క్యారెట్ల తులం పసిడి ధర నిన్న రూ.86,130 కాగా.. నేడు రూ.85,550కు పడిపోయింది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర నిన్న రూ.78,907 ఉండగా.. నేడు 78,558కు పడిపోయింది. అలాగే 24 క్యారెట్ల తులం పసిడి ధర మంగళవారం రూ.86,280 కాగా.. బుధవారం రూ.85,700కు తగ్గింది.
హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో నిన్న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,218 ఉండగా.. నేడు రూ.78,678కు పడిపోయింది. అలాగే 24 క్యారెట్ల తులం గోల్డ్ ధర నిన్న రూ.86,420 కాగా.. నేడు రూ.85,830కు తగ్గింది.
ప్రధాన నగరాల్లో బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..
బెంగళూరు- రూ.78,613, రూ.85,760
కోల్‌కతా- రూ.78,448, రూ.85,580
చెన్నై- రూ.78,778, రూ.85,940
జైపూర్- రూ.78,540, రూ.85,680
దిస్పూర్- రూ.78,723, రూ.85,880
పుణె- రూ.78,558, రూ.85,700
భోపాల్- రూ.78,641, రూ.85,790
ముంబై- రూ.78,558, రూ.85,700
భువనేశ్వర్- రూ.78,577, రూ.78,577
కోయంబత్తూర్- రూ.78,778, రూ.85,940
వెండి ధరలు ఇలా..ఇక దేశవ్యాప్తంగా వెండి ధరలూ భారీగా తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం కిలో వెండి ధర రూ.95,290 ఉండగా.. బుధవారం రూ.94,040కి తగ్గింది. ముంబైలో నిన్న కేజీ వెండి రూ.95,450 కాగా.. నేడు రూ.94,200కు పడిపోయింది. అలాగే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో కిలో వెండి ధర నిన్న రూ.95,600 ఉండగా.. నేడు రూ.94,350కి పడిపోయింది.

# ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, హైదరాబాద్ కు చెందిన 28 మంది విద్యార్థులు జెఇఇ మైన్స్ 2025లో 99 పర్సంటైల్ అంతకన్నా ఎక్కువ సాధించారు!



**హైదరాబాద్ - నవభూమి:** టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో దేశీయంగా ప్రముఖమైన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ , JEE మైన్స్ 2025 (సెషన్ 1)లో హైదరాబాద్‌కు చెందిన 23 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ అంతకన్నా ఎక్కువ స్కోర్ సాధించినట్లు గర్వంగా ప్రకటిస్తోంది.
ఉన్నత స్కోర్లు సాధించిన విద్యార్థులు:
హర్ష్ ఎ గుప్తా కోత ధనుష్ రెడ్డి - 99.97 పర్సంటైల్
సంహిత పొలాది రాఘవన్ ఎపురి- 99.94 పర్సంటైల్
విశ్వ నవదీప్ గుంజే - 99.87 పర్సంటైల్
హర్షవర్ధన్ రవిచందర్ - 99.81 పర్సంటైల్
భరత్ నాయుడు కిలారి - 99.74 పర్సంటైల్
గమనించదగిన విషయం ఏమిటంటే, హర్ష్ ఎ గుప్తా భౌతికశాస్త్రం గణితశాస్త్రం లో 100% స్కోర్ సాధించగా, కోత ధనుష్ రెడ్డి రసాయన శాస్త్రం లో 100% స్కోర్ సాధించారు.ఈ ఫలితాలు భారతదేశంలో అత్యంత క్లిష్టమైన పరీక్షలలో ఒకటైన జెఇఇ మైన్స్ లో విద్యార్థుల కఠోర శ్రమ అకాడమీక్ ప్రతిభను చూపిస్తున్నాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిన్న ఈ ఫలితాలను ప్రకటించింది, ఇది ఈ సంవత్సరం జరగనున్న రెండు జెఇఇ సెషన్లలో మొదటిది.ఈ విద్యార్థులలో చాలా మంది ఆకాష్ క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ లో చేరి, ప్రపంచవ్యాప్తంగా అత్యంత క్లిష్టమైన ప్రవేశ పరీక్షలలో ఒకటిగా పేరుగాంచిన IIT జెఇఇ లో ఉత్తీర్ణులవ్వడానికి సిద్ధమయ్యారు.విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, చీఫ్ అకాడమిక్ - బిజినెస్ హెడ్ శ్రీ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ,"జెఇఇ మైన్స్ 2025లో మా విద్యార్థులు సాధించిన అద్భుత విజయానికి మేము గర్విస్తున్నాం. వారి కృషి, పట్టుదల, సరైన మార్గదర్శకత్వం ఈ అసాధారణ ఫలితాలకు కారణమయ్యాయి. ఆకాష్‌లో, విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాన్ని అవిష్కరించుకునేందుకు అత్యున్నత విద్యను అందించడమే మా లక్ష్యం. విజయవంతమైన మా విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు, వారి భవిష్యత్ ప్రయాణానికి శుభాకాంక్షలు!"జెఇఇ (మైన్స్) రెండు సెషన్లలో నిర్వహించబడుతుంది, తద్వారా విద్యార్థులు తమ స్కోర్లను మెరుగుపరచుకోవడానికి బహుళ అవకాశాలను పొందుతారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ మాత్రమే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ ప్రవేశానికి అనుమతిస్తే, జెఇఇ మైన్స్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ ఇతర కేంద్ర-ఆధారిత ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రవేశ ద్వారం వంటిది. జెఇఇఅడ్వాన్స్‌డ్ రాయడానికి ముందు జెఇఇ మైన్స్ రాయడం తప్పనిసరి.ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ NEET & JEE వంటి అత్యున్నత స్థాయి వైద్య ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల కోసం సమగ్రమైన సమర్థవంతమైన కోచింగ్ ప్రోగ్రామ్‌లను అందించడంలో ప్రఖ్యాతి పొందింది. NTSE, ఒలింపియాడ్‌ల వంటి పోటీ పరీక్షల కోసం కూడా ఈ సంస్థ విద్యార్థులకు సమగ్ర మార్గదర్శకత్వాన్ని అందిస్తోంది. ఉన్నత స్థాయి పరీక్షల కోసం శాస్త్రీయమైన శిక్షణ అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.

# ఇండోర్ గాలికి సంబంధించిన వాస్తవాలు: మీరు నమ్మడం మానేయాల్సిన 5 అపోహలు



**ఇండోర్- నవభూమి:**ఇండోర్ గాలి కాలుష్య కారకాలతో నిండిపోతుందని, కాలక్రమేణా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందని చాలా మంది అర్థం చేసుకోరు. మనం 2025లోకి అడుగుపెట్టినప్పటికీ, వాయు కాలుష్యంతో భారతదేశం పోరాటం మరింత దిగజారుతోంది. గత 2024లో, అధ్యయన నివేదిక ప్రకారం, ప్రపంచంలో మూడవ అత్యంత కలుషిత స్థానంలో మన దేశం ఉంది. కలుషితమైన గాలి ప్రభావం చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ అనేక అపోహలు కొనసాగుతున్నాయి. అటువంటి వాటిని తొలగించేందుకు, డైసన్ ఇంజనీర్ షాన్ నవరెడ్నం సాధారణ వాయు కాలుష్యానికి సంబంధించిన అపోహలను తోసిపుచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అధ్వాన్నమైన గాలి నాణ్యత కలిగిన 145 నగరాల్లో, ఆశ్చర్యకరంగా 125 నగరాలు భారతదేశంలోనే ఉన్నాయి.
అపోహ 1: ఇంట్లోనే ఉంటే వాయు కాలుష్యం బారిన పడకుండా మీరు తప్పించుకోవచ్చు
వాస్తవం: ఇంట్లో ఉండటం వల్ల హానికరమైన గాలి నుంచి మీకు రక్షణ లభించదు. వంట, శుభ్రపరిచే ఉత్పత్తులు పేలవమైన వెంటిలేషన్ కారణంగా ఇంటి లోపల గాలి బయటి గాలి కన్నా 10 రెట్లు ఎక్కువ కలుషితం అవుతుంది. తలుపులు, కిటికీలు మూసివేయడం వల్ల కాలుష్యం బయటకు రాకుండా ఉంటుందని చాలామంది నమ్ముతారు. కానీ, అది లోపల కాలుష్య కారకాలను బంధించి, పేరుకుపోయేందుకు అవకాశం కల్పిస్తుంది.
అపోహ 2: కాలుష్యం శీతాకాలపు సమస్య మాత్రమే
వాస్తవం: ఇది సంవత్సరం పొడవునా ఉండే సమస్య! ఉష్ణోగ్రత, వాతావరణం, మానవ కార్యకలాపాల కారణంగా కాలుష్య కారకాలు సీజన్‌ను బట్టి మారుతూ ఉంటాయి. డైసన్ గ్లోబల్ కనెక్టెడ్ ఎయిర్ క్వాలిటీ డేటా ప్రాజెక్ట్ భారతదేశం అత్యధిక వార్షిక ఇండోర్ 2.5 స్థాయిలను నమోదు చేసిందని గుర్తించింది- 55.18 '- ప్రతి నెలా ప్రపంచ ఆరోగ్య సంస్థ రోజువారీ మార్గదర్శకాన్ని ఇది అధిగమించింది. వాయు కాలుష్యం కారణంగా ప్రతి ఏడాది దాదాపు 7 మిలియన్ల మంది అకాల మరణాల బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక పేర్కొనగా, ఇది నిరంతరం ఆందోళన కలిగిస్తుంది.
అపోహ 3: మీరు కాలుష్యాన్ని చూసినప్పుడు మాత్రమే చర్య తీసుకోండి
వాస్తవం: కాలుష్యం ఎల్లప్పుడూ కనిపించదు. అయినప్పటికీ దాని ప్రభావాలు వాస్తవమైనవి. నైట్రోజన్ ఆక్సైడ్లు వంటి అదృశ్య కాలుష్య కారకాలు ఏడాది పొడవునా ఉంటాయి. అలాగే అవి హాని కలిగిస్తాయి.
అదృశ్య వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు ఒక మార్గం ఎయిర్ ప్యూరిఫైయర్‌ను ఉపయోగించడం. డైసన్ ఎయిర్ ప్యూరిఫైయర్‌లు మూడు-దశల ప్రక్రియను ఉపయోగిస్తాయి- సెన్స్, క్యాప్చర్ ప్రాజెక్ట్. ఇవి 0.1 మైక్రాన్ల వరకు చిన్న కణాలలో 99.95% మేర తొలగిస్తాయి. వీటిలో %PM10, PM2.5, NO2, VOC%\T, అలెర్జీ కారకాలు, బ్యాక్టీరియా %ఎ1చీ%1 వంటి వైరస్‌లు ఉన్నాయి.
అపోహ 4: ఇండోర్ మొక్కలు మాత్రమే గాలిని శుద్ధి చేయగలవు
వాస్తవం: సౌందర్యపరంగా ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ, మొక్కలు గాలిలో కాలుష్య కారకాలను సమర్థవంతంగా తొలగించలేవు. అర్థవంతమైన శుద్ధీకరణను సాధించేందుకు చదరపు మీటరుకు 10 నుంచి 1,000 మొక్కలు అవసరమని 2019 అధ్యయనం పేర్కొంది- ఇది ఆచరణాత్మకం కాని పరిష్కారం. డైసన్ తాజా ఎయిర్ ప్యూరిఫైయర్, డైసన్ ప్యూరిఫైయర్ బిగ్+క్వైట్, కేవలం 56 డెసిబెల్స్ వద్ద పనిచేస్తూ 10 మీటర్ల ప్రొజెక్షన్ కోసం కోన్ ఏరోడైనమిక్స్‌ను ఉపయోగించి 1,000 చదరపు అడుగుల వరకు కవర్ చేస్తుంది - డైసన్ నిశ్శబ్దంగా పని చేసినా అత్యంత శక్తివంతమైన ప్యూరిఫైయర్.

# హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం పెంపుదలపై ఐఆర్‌డిఏఐ కీలక నిర్ణయం

**ముంబై- నవభూమి:**సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా విషయంలో భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రతి ఏటా పరిమితికి మించి పెంచుతున్న రేట్లకు పరిమితి విధించి, బీమా కంపెనీలు పాటించాలని ఆదేశించింది.సాధారణంగా మాములు వ్యక్తులతో పోల్చుకుంటే ఆరోగ్య బీమా సీనియర్ సిటిజన్లకు ఎక్కువగా ఉంటుంది. అయితే వీరికి ప్రతి ఏటా కూడా ప్రీమియం మారిపోతూ ఉంటుంది. దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసిన పలువురు ఆశ్రయించారు. దీంతో భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య బీమా ప్రీమియం విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో సంవత్సరానికి 10 శాతం కంటే ఎక్కువ ప్రీమియం పెంచొద్దని బీమా కంపెనీలను ఆదేశించింది. దీంతో సీనియర్లు బారీగా పెరుగుతున్న ప్రీమియం పెంపుదల నుంచి ఉపశమనం పొందనున్నారు.ఈ నిర్ణయంపై పెరుగుతున్న ప్రీమియం రేట్ల వల్ల సీనియర్లపై ఆర్థిక ఒత్తిడి ఎక్కువగా పడుతుందని ప్రోబస్ డైరెక్టర్ రాకేష్ గోయల్ తెలిపారు. ఆ క్రమంలో కొన్ని సార్లు అనేక మంది సీనియర్లు కొన్ని సార్లు సంవత్సరాలకు 20 నుంచి 30 శాతం పెరుగుదలను కూడా చూశారని తెలిపారు. దీని వల్ల పలువురు వారి బీమాను మధ్యలోనే ఆపేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తీసుకున్న నిర్ణయం ద్వారా అనేక మంది సీనియర్లకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. దీంతో పాటు ప్రీమియంలో ప్రతి ఏడాది ఊహించని విధంగా పెరుగుదల మార్పు ఉండదు కాబట్టి, సీనియర్లు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు.పాలసీదారులపై ప్రభావం..గతంలో ప్రతి సంవత్సరానికి వీటి ధరల్లో పెరుగుదల ఎక్కువగా ఉండేది. దీని వల్ల వయోవృద్ధులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో పాలసీదారులకు ఆకస్మిక ఆర్థిక భారం లేకుండా కవరేజీని కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది. వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో సీనియర్లకు ఆరోగ్య బీమా చాలా కీలకమని చెప్పవచ్చు.



## టికెట్ లేకుండా ఏసీ కోచ్‌లో ప్రయాణించిన పోలీస్.. టీటీఈ ఏం చేశాడంటే?




**న్యూఢిల్లీ-నవభూమి:** ఒక పోలీస్ ఎలాంటి టికెట్ లేకుండా ఏసీ కోచ్‌లో ప్రయాణించాడు. ఒక బెర్త్‌పై హాయిగా నిద్రించాడు. దీనిని గుర్తించిన టీటీఈ ఆ పోలీస్‌ను నిలదీశాడు. రైలు మీ ఇల్లు అని అనుకుంటున్నారా? అని మందలించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. యూనిఫార్మ్‌లో ఉన్న ఒక పోలీస్ రైలులోని ఏసీ కోచ్‌లో ప్రయాణించాడు. ఖాళీగా ఉన్న బెర్త్‌పై నిద్రించాడు. ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ) ఆ బెర్త్ వద్దకు వచ్చాడు. టికెట్ చూపించాలని ఆ పోలీస్‌ను అడిగాడు.కాగా, ఆ పోలీస్ టికెట్ లేకుండా ఏసీ కోచ్‌లో ప్రయాణిస్తున్నట్లు టీటీఈ తెలుసుకున్నాడు. దీంతో యూనిఫార్మ్ ధరించిన పోలీస్‌ను టికెట్ చూపించమని టీటీఈ అడగకూడదని మీరు అనుకుంటున్నారా? అని ప్రశ్నించాడు. 'కనీసం జనరల్ కోచ్ టికెట్ కూడా మీ వద్ద లేదు. కానీ ఏసీ కోచ్‌లో నిద్రపోతున్నారు. ఎక్కడ కావాలంటే అక్కడ పడుకోవడానికి ఇది మీ ఇల్లని అనుకుంటున్నారా? లేచి వెళ్లండి' అని మండిపడ్డాడు. దీంతో ఆ పోలీస్ బెర్త్ నుంచి లేచి తన బ్యాగ్ తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

# రాజ్యసభకు అరవింద్ కేజ్రీవాల్.. !



**న్యూఢిల్లీ-నవభూమి:**ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి దారుణ ఓటమి ఎదురైంది. ఆ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సైతం తాను పోటీచేసిన న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓడిపోయారు. ఈ క్రమంలో ఆయన పంజాబ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని, త్వరలోనే జరగబోయే లూధియానా వెస్ట్ ఉప-ఎన్నికల్లో పోటీ చేస్తారని మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. కానీ, అనూహ్యంగా రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోరాను ఉప-ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో కేజ్రీవాల్ రాజ్యసభకు వెళ్లే యోచనలో ఉన్నారని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నారు. లూధియానా వెస్ట్ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ గోగి మరణంతో అక్కడ ఉప-ఎన్నిక అనివార్యమైంది. తుపాకిని శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ పేలి ఆయన మృతిచెందారు.

ఇక, వ్యాపారవేత్త అయిన సంజీవ్ అరోరాను 2022లో పంజాబ్ నుంచి రాజ్యసభకు నామినేట్ చేశారు. ఆయన పదవీకాలం 2028వరకు ఉన్నా.. ఉప-ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో రాజ్యసభ సభ్యత్వానికి ఆయన తప్పనిసరిగా రాజీనామా చేయాలి. ఆ సీటును కేజ్రీవాల్‌కు కేటాయిస్తారని ప్రచారం సాగుతోంది. కానీ, ఈ ప్రచారాన్ని ఆప్ ఇప్పటి వరకూ ఖండించింది. అయితే,. దీనిపై చర్చ జరుగుతోందని తెలుస్తోంది. లూధియానా వెస్ట్ ఉఫ-ఎన్నికలో తనను పోటీకి దింపడానికి ఆప్ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు అరోరా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు."లూధియానా వెస్ట్ ఉప ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చి నాపై విశ్వాసం ఉంచినందుకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.. నా స్వస్థలంతో లోతైన సంబంధం ఉన్న వ్యక్తిగా, అంకితభావం, నిజాయితీతో నా ప్రజలకు సేవ చేయడానికి నేను ఎదురు చూస్తున్నాను" అని ట్వీట్ చేశారు. ఉప-ఎన్నికల్లో ఆయన గెలిచి ఎమ్మెల్యే అయితే.. కేజ్రీవాల్ కోసం ఎంపీ పదవి వదులుకున్నందుకు మంత్రవర్గంలోకి కూడా తీసుకుంటారని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి.

ఢిల్లీలో అధికారం కోల్పోయిన కేజ్రీవాల్‌కు ప్రస్తుతం పంజాబ్ సురక్షితం. ఎందుకంటే అక్కడ ఆ పార్టీ అధికారంలో ఉంది. గతేడాది సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాత ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేసిన కేజ్రీవాల్.. పంజాబ్‌కు చెందిన ఆప్ ఎంపీ అశోక్ మిట్టల్ ఇంటికి మకాం మార్చారు.

## మీ కంటే కోతులు నయం కొంచెం తక్కువ తింటాయ్..

### పాక్ క్రికెటర్లపై వసీం అక్రమ్ ఫైర్



'**న్యూఢిల్లీ-నవభూమి:**ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ %- 2025 లో పాకిస్థాన్ కథ ముగిసింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగిన పాకిస్థాన్.. గ్రూప్ స్టేజిలోనే వరుసగా రెండు మ్యాచ్‌లలో ఓటమిపాలై మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి మ్యాచ్‌లో న్యూజీలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో ఓడిన రిజ్వాన్ టీమ్.. తర్వాత మ్యాచ్‌లో భారత్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయింది.పాక్ జట్టు గ్రూప్ స్టేజిలోనే ఇంటిముఖం పట్టడాన్ని ఆ దేశ మాజీ క్రికెటర్లు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. యావత్ పాకిస్థాన్ తమ క్రికెట్ జట్టు ప్రదర్శనపై మండిపడుతోంది. పాక్ మాజీ క్రికెటర్‌లు పలువురు తమ జట్టు ఆటతీరును ఏకి పారేస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజం వసీం అక్రమ్ రిజ్వాన్ సేనపై విమర్శలు గుప్పించాడు. భారత్‌తో మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లు సరైన డైట్ కూడా పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు.డైట్ పాటించకపోవడంతో ఆటగాళ్లు ఫిట్‌గా లేరని, భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో డ్రింక్స్ సమయంలో ఆటగాళ్ల కోసం ఒక ప్లేట్ నిండా అరటిపండ్లు ఉండటం చూశానని, కోతులు కూడా అన్ని అరటి పండ్లు తినవని, మా ఆటగాళ్లు మాత్రం కోతుల కంటే ఎక్కువగా తింటున్నారని వసీం అక్రమ్ మండిపడ్డారు. చెత్త ప్రదర్శన చేసినందుకు జట్టుపైన, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపైన తీవ్ర చర్యలు తీసుకోవాలని, పాకిస్థాన్ జట్టులో ఏమాత్రం పురోగతి లేదని విమర్శించారు.పాక్ జట్టులో మార్పులు జరగాలని, భయంలేని క్రికెటర్‌లు, యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకోవాలని, ప్రస్తుత జట్టులో కచ్చితంగా ఐదారు మార్పులు చేయాలని వసీం అక్రమ్ సూచించారు. ఇప్పటికైనా తప్పులు తెలుసుకుని 2026 టీ20 ప్రపంచకప్‌కు జట్టును సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన పాకిస్థాన్ జట్టు గురువారం బంగ్లాదేశ్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

## కోర్టుల్లో కేసుల వాదనకు.. రూ.400 కోట్లకుపైగా ఖర్చు చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ-నవభూమి:** కోర్టుల్లో కేసుల వాదనకు కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో రూ.400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వ్యాజ్యాల కోసం కేంద్రం రూ.66 కోట్లు వ్యయం చేసింది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది రూ.9 కోట్లు ఎక్కువ. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. 2014-15లో వ్యాజ్యాల కోసం రూ.26.64 కోట్లు, 2015-16లో రూ.37.43 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. 2014-15 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరాల మధ్య గత పదేళ్లలో కోర్టుల్లో వ్యాజ్యాల కోసం రూ. 409 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.కాగా, దేశంలోని పలు కోర్టుల్లో పెండింగ్ ఉన్న సుమారు ఏడు లక్షల కేసుల్లో కేంద్రం ఒక పార్టీగా ఉందని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ ఇటీవల రాజ్యసభకు తెలియజేశారు. సుమారు రెండు లక్షల కేసుల వ్యాజ్యాల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖ మాత్రమే లిటిగెంట్‌గా ఉందని చెప్పారు. లీగల్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ బ్రీఫింగ్ సిస్టమ్ డేటా ఆధారంగా ఈ వివరాలు వెల్లడించారు.మరోవైపు పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ప్రయత్నించే జాతీయ వ్యాజ్య విధానంపై ప్రభుత్వం కృషి చేస్తోందని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మార్పులు చేర్పులతో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదిత ముసాయిదాపై కేంద్ర మంత్రివర్గం త్వరలో తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## బీహార్ క్యాబినెట్ విస్తరణ.. ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం



**న్యూఢిల్లీ-నవభూమి:**బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇవాళ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. కొత్తగా ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేల కు మంత్రివర్గం లో చోటు కల్పించారు. ఈ ఏడాది నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా ఇప్పుడు సీఎం నితీశ్ తన క్యాబినెట్‌ను విస్తరించడం ప్రాధాన్యం సంతరించుకుంది.కొత్తగా నితీశ్ క్యాబినెట్లో చేరిన ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేల్లో సంజయ్ సరోగి, సునీల్ కుమార్, జిబేశ్ మిశ్రా, మోతీలాల్ ప్రసాద్, క్రిషన్ కుమార్ మాంటూ, రాజు కుమార్ సింగ్, విజయ్ కుమార్ మండల్ ఉన్నారు. వారందరూ బుధవారం సాయంత్రం 4 గంటలకు మంత్రులుగా ప్రమాణ స్వీకారాలు చేశారు. బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ వారి చేత ప్రమాణస్వీకారాలు చేయించారు.ఇటీవల బీహార్ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో ఆ రాష్ట్ర రెవెన్యూ మంత్రి దిలీప్ జైస్వాల్ తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఒక వ్యక్తికి ఒకే పదవి అనే పార్టీ పాలసీకి అనుగుణంగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఆరుగురు నూతనంగా మంత్రులుగా ప్రమాణం చేసినందున.. జైస్వాల్ రాజీనామా చేస్తే బీహార్ మంత్రి వర్గంలో మొత్తం ఆరుగురు మంత్రులు పెరగనున్నారు.

## టీవీకే వార్షికోత్సవ సభ.. ఒకే వేదికపై విజయ్, ప్రశాంత్ కిషోర్



**చెన్నై- నవభూమి:** విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఆవిర్భావ దినోత్సవాన్ని మహాబలిపురంలో నిర్వహిస్తున్నారు. ఈ సభ నుంచి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు విజయ్ సమర శంఖం పూరించనున్నారు. ఆయనతో పాటు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా వేదికను పంచుకుంటున్నారు. అంతేకాదు, ఎన్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని కూడా ఆహ్వానించారు. పార్టీ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించే వేడుకలో లక్షలాది మంది కార్యకర్తలు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఈ వేడుకల్లో పార్టీ సర్వసభ్య మండలి, కార్యాచరణ మండలి సమావేశాల తేదీలను కూడా విజయ్ ప్రకటించనున్నారు.

ఇటీవలే విజయ్‌తో భేటీ అయిన ప్రశాంత్ కిషోర్ అనేక విషయాలపై చర్చించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ పనిచేయడానికి అంగీకరించారు. ఆ పార్టీ ప్రత్యేక సలహాదారుడుగా వ్యవహరిస్తానని, తన మద్దతు, మార్గదర్శకత్వం అందిస్తానని విజయ్‌కి పీకే హామీ ఇచ్చారు.టీవీకే అధినేత హ్యాష్‌ట్యాగ్‌తో క్యాంపెయిన్ ప్రారంభించారు. ఇటీవల అధికార డీఎంకే బీజేపీ ట్రెండ్ అయిన విషయం తెలిసిందే. అయితే, విజయ్ మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పేరు ఎత్తకుండానే క్యాంపెయిన్ చేపట్టం గమనార్హం. రహస్య కూటమి తమిళనాడు ప్రయోజనాలను విస్మరిస్తోందని ఆరోపిస్తూ టీవీకే ఫ్లెక్సీలను వేయించారు.

విజయ్ రాజకీయ ప్రవేశాన్ని సినిమా రంగం నుంచి వచ్చి ముఖ్యమంత్రులైన ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్), జయలలిత వంటి దిగ్గజాలతో పోల్చుతున్నారు. కానీ, శివాజీ గణేశన్, విజయ్‌కాంత్, కమల్ హాసన్ వంటి నటులు రాజకీయాల్లోకి వచ్చినా ప్రభావితం చేయలేకపోయారు. తమిళ సూపర్‌స్టార్ రజినీ కాంత్ సైతం ఈ విషయంలో వెనుకడుగు వేశారు. అయినప్పటికీ, తానే ప్రత్యామ్నాయం అని విజయ్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పాలన, శాంతిభద్రతలు, కుటుంబ రాజకీయాలపై తరుచూ విమర్శలు చేస్తున్నారు.

అలాగే, కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూడా ఆయన విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' బిల్లుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, జయలలిత మరణం తర్వాత నాయకత్వ లేమితో సతమతమవుతోన్న అన్నాడీఎంకేతో పొత్తుపెట్టుకుంటారనే ప్రచారం కూడా సాగుతోంది. ఇదే జరిగితే అధికార డీఎంకేకు వచ్చే ఎన్నికల్లో గట్టిపోటీ తప్పదు. ఇక, గత ఎన్నికల్లో డీఎంకే వ్యూహకర్తగా పనిచేసిన ప్రశాంత్ కిషోర్.. ఈసారి విజయ్ కోసం వ్యూహాలు రచించనున్నారు. మరి ఆయన వ్యూహాలు ఏ మేరకు విజయ్‌ను విజయ్ తీరాలకు తీసుకెళ్తాయనేది 2026 వరకూ వేచిచూడాల్సిందే.

## ఏప్రిల్ 2వ విచారణకు హాజరుకావాలి..



**బెంగళూరు-నవభూమి:** చిత్ర దుర్గ రేణుకాస్వామి హత్యకేసులో నటుడు దర్శన్‌తోపాటు నిందితులు అందరూ కోర్టు ముందు హాజరయ్యారు. మంగళవారం విచారణకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉండడంతో అందరూ వచ్చారు. నిబంధనల బెయిల్‌పై విడుదలైన వారు కోర్టు విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలనే షరతులు ఉన్నాయి.ఈమేరకు బెంగళూరులోని 57వ సెషన్స్ కోర్టుకు వచ్చినవారి హాజరును సిబ్బంది సేకరించారు. ఏ1 నటి పవిత్రాగౌడ, ఏ2 దర్శన్‌లు ఎదురెదురుగా కోర్టులో తారసపడినా దర్శన్ పలకరించలేదు. విచారణ అనంతరం దర్శన్ నేరుగా రాజరాజేశ్వరినగర్‌లోని ఇంటికి వెనుతిరిగారు. విచారణలు ఏప్రిల్ 2వ తేదీకి వాయిదాపడ్డాయి.

## ఆ వ్యవహారంలో ఎలాంటి విచారణకైనా సిద్ధమే..



**బెంగళూరు-నవభూమి:** మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో నివేశనం స్థళాల పంపిణీకి సంబంధించి ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరపలేదని రాయచూరు ఎంపీ, అప్పటి మైసూరు జిల్లాధికారి జీ కుమార్ నాయక్ తెలిపారు. ప్రస్తుతం లోకాయుక్త అధికారులు జరుపుతున్న ఎలాంటి విచారణకైన తాను సిద్ధమేనని అన్ని వివరాలు ఇప్పటికే లోకాయుక్త విచారణ అధికారులకు తెలియజేశానన్నారు.మంగళవారం నగరంలోని తనను కలిసిన విలేఖరులతో మాట్లాడిన కుమార్ నాయక్, ఇటీవల లోకాయుక్త అధికారులు ఇచ్చిన నివేదిక అంశాలను తాను ఇంకా చూడలేదని పూర్తి వివరాలు అందిన అనంతరం అన్ని వివరాలతో మాట్లాడగలనన్నారు. అప్పటి జిల్లాధికారిగా తాను తహసీల్దార్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నిబంధనల మేరకు నివేశన స్థళాల పంపిణీకి ఆదేశాలు ఇచ్చామని ఇందులు ఎలాంటి రాజకీయ ఒత్తిడులు దురుద్దేశాలు అవినీతికి తావివ్వలేదని కుమార్ నాయక్ స్పష్టం చేశారు.

## సాక్ష్యం చెప్పేందుకు వయసుతో పని లేదు..

### చిన్నపిల్లలు చెప్పినా చెల్లుతుంది..: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:**చిన్న పిల్లలు చెప్పే సాక్ష్యం చెల్లందంటూ మధ్య ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఓ తీర్పును సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. తన తల్లిని తండ్రే చంపాండటూ ఓ ఏడేళ్ల బాలిక సాక్ష్యం చెప్పగా.. దాన్ని పరిగణలోకి తీసుకుని సదరు నిందితుడికి జీవితఖైదు శిక్షను విధించింది. అలాగే అందరి సాక్ష్యుల్లాగే పిల్లల వాంగ్మూలాన్ని కూడా తీసుకోవాలని సూచించింది. పిల్లలు చెప్పారన్న ఒక్క కారణంతో దాన్ని పక్కన పెట్టడం సరికాదని వివరించింది. అయినా సాక్ష్యం చెప్పే వారికి నిర్దిష్ట వయసు నిర్దేశించిలేదని స్పష్టం చేసింది. ఆపూర్తి వివరాలు మీకోసం.

**బాలిక సాక్ష్యాన్ని పక్కన పెట్టేసిన హైకోర్టు..**

మధ్య ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి.. ఇంట్లో ఉన్న భార్యను హత్య చేశాడు. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న వారి కూతురు తండ్రి తల్లిని చంపడాన్ని కళ్లారా చూసింది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి రాగా.. అక్కడే ఉన్న బాలిక అసలు విషయం చెప్పింది. తన నాన్నే.. అమ్మను చంపాడంటూ వివరించింది. ఈ కేసు కోర్టుకు కూడా వెళ్లగా బాలిక ఇదే విషయాన్ని వివరించింది. కానీ హైకోర్టు మాత్రం దీన్ని తీసిపుచ్చింది. బాలిక వయసు తక్కువగా ఉందని.. ఆమె నిజం చెబుతుందో లేదో కూడా తెలియదని పేర్కొంది.ఈక్రమంలోనే పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం చిన్న పిల్లలు చెప్పిన సాక్ష్యం కూడా చెల్లుతుందని వివరించింది. బాలిక వయసు తక్కువగా ఉందనే ఒకే ఒక్క కారణం వల్ల దీన్ని పరరిగణలోకి తీసుకోకపోవడం సరికాదని చెప్పింది. మధ్య ప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును న్యాయమూర్తులు జె.బి పార్థివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. ఎవిడెన్స్ చట్టం.. సాక్షులకు ఎలాంటి కనీస వయసును నిర్దేశించలేదని వెల్లడించింది. చిన్న పిల్ల సాక్ష్యాన్ని పూర్తిగా తిరస్కరించలేమని పేర్కొంది.పిల్లల వాంగ్మూలంలో చిన్న చిన్న మార్పులు ఉన్నా, స్వల్ప తేడాలు ఉన్నా పూర్తిగా తిరస్కరించకూడదని హైకోర్టుకు సూచించింది. బదులుగా దీన్ని జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని వెల్లడించింది. బాలిక సాక్ష్యాన్ని అభినందిస్తూనే.. పిల్లలు నిజం చెబుతున్నారా, ఎవరైనా ప్రోత్సహిస్తేనే వారిలా మాట్లాడు తున్నారా అనేదాన్ని కూడా కోర్టులు అంచనా వేయాలని చెప్పుకొచ్చింది. అంతేకాకుండా బాలలతో సాక్ష్యం చెప్పిస్తుంటే.. దాని ధ్రువీకరణ విషయంలో పోలీసులు జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. ఒకవేళ నిందితుల నుంచి సాక్షులపై ఎలాంటి ఆరోపణలు లేకపోతే వారి వాంగ్మూలాన్ని తీసుకోవచ్చని తేల్చి చెప్పింది.

## మహా కుంభమేళా చివరిరోజు

### నాగ సాధువుల డ్రోన్ విజువల్స్.. తర్వాత మేళా ఎక్కడంటే..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**మహా కుంభమేళా 2025ఈరోజు (ఫిబ్రవరి 26) చివరి రోజు అయిన నేపథ్యంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరుగుతున్న ఈ వేడుకకు ఇప్పటివరకు 65 కోట్లమందికిపైగా భక్తులు హాజరయ్యారు. చివరి రోజు మహాశివరాత్రి సందర్భంగా నాగ సాధువులు కాశీ విశ్వనాథ ఆలయం వైపు వెళ్లి శివుడికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందుకు సంబంధించిన దృశ్యాలను డ్రోన్ విజువల్స్ ద్వారా షూట్ చేశారు. ఈ వీడియోలో ఒకేసారి అనేక మంది సాధువులు ఒక్కసారిగా వెళ్లిన దృశ్యం ఆకట్టుకుంటోంది. ఇది ఆధ్యాత్మికంగా కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పవచ్చు.

**నాగ సాధువుల ప్రత్యేక పూజలు..**

నాగ సాధువులు కుంభమేళా ముగిసిన తర్వాత, తమ ఆధ్యాత్మిక సాధన కొనసాగించడానికి మళ్లీ హిమాలయాలకు తిరిగి వెళతారు. నాగ సాధువులను సాధారణంగా హిందూ సన్యాసులుగా పరిగణించబడతారు. వీరు సాధారణ జీవనం వదిలేసి ఆధ్యాత్మికతను పాటిస్తూ కఠినమైన ధ్యానం, యోగా, ప్రార్థనలను చేస్తారు. అయితే ఈసారి మహా కుంభమేళా ముగుస్తున్న తరుణంలో మళ్లీ ఎప్పుడు ప్రారంభమవుతుందనే విషయాలను కూడా ఇక్కడ తెలుసుకుందాం.

**తర్వాత కుంభమేళా ఎక్కడ..**

వచ్చే ఐదేళ్లలో హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రయాగ్ రాజ్ ప్రాంతాల్లో కుంభమేళా జరగనుంది. 2027లో హరిద్వార్‌లో అర్థ కుంభమేళా నిర్వహించనున్నారు. అర్ధ కుంభమేళా అంటే ఆరేళ్లకు ఒకసారి వస్తుంది. పూర్ణ కుంభమేళా ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. చివరి అర్ధ కుంభమేళా 2021లో హరిద్వార్‌లో జరిగింది. ఈ క్రమంలో 2027లో అర్ధ కుంభమేళా నిర్వహించేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. మరోవైపు 12 ఏళ్ల తర్వాత వస్తున్న పూర్ణ కుంభమేళా ఈసారి 2027లో నాసిక్‌లో జరగనుంది. తర్వాత మహా కుంభమేళా 2169లో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతుంది.

సమాచారం ప్రకారం ఈ కార్యక్రమం జూలై 17, 2027న ప్రారంభమై, ఆగస్టు 17, 2027న ముగియనున్నట్లు తెలుస్తోంది. ఇది నాసిక్ నుంచి సుమారు 38 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర్‌లో జరగనుంది. 2028లో 12 ఏళ్లకు ఒకసారి జరిగే పూర్ణ కుంభమేళా ఉజ్జయినిలో జరగనుంది. ఆ తర్వాత 2030లో ప్రయాగ్‌రాజ్ లో అర్ధ కుంభమేళా నిర్వహించనున్నారు.

కుంభమేళా ఎన్ని రకాలో తెలుసా..

కుంభమేళా - ప్రతి నాలుగేళ్లకు ఓసారి నిర్వహిస్తారు

అర్ధ కుంభమేళా - ఆరేళ్లకు ఓసారి జరుగుతుంది

పూర్ణ కుంభమేళా -12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు

మహా కుంభమేళా - 144 సంవత్సరాలకు ఓసారి నిర్వహిస్తారు

## రద్దీ బస్టాండ్‌లో ఆగి ఉన్న బస్సులో.. మహిళపై అత్యాచారం



**ముంబై-నవభూమి:** రద్దీగా ఉన్న బస్టాండ్‌లో ఆగి ఉన్న బస్సులో మహిళపై అత్యాచారం జరిగింది. ఆమె వెళ్లే బస్సు అక్కడ ఉందని ఒక వ్యక్తి నమ్మించాడు. ఎవరూలేని బస్సులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. ఔంధ్ బనేర్ ప్రాంతంలో నివసించే 26 ఏళ్ల మహిళ ఒక ఆసుపత్రిలో కౌన్సెలర్‌గా పనిచేస్తున్నది. ఫిబ్రవరి 25న ఉదయం 6 గంటల సమయంలో స్వర్గేట్ బస్టాండ్‌కు చేరుకున్నది. ఫల్తాన్‌కు వెళ్లే బస్సు కోసం ఒక ప్లాట్‌ఫామ్ వద్ద వేచి ఉన్నది.కాగా, ఒక వ్యక్తి ఆ మహిళ వద్దకు వచ్చాడు. ఆమె ఎక్కాల్సిన బస్సు మరో ప్లాట్‌ఫామ్ వద్దకు వచ్చిందని చెప్పాడు. నమ్మిన ఆ మహిళ అతడి వెంట వెళ్లింది. ఎవరూలేని చోట చీకటి ప్రదేశంలో పార్క్ చేసిన శివషాహి బస్సు వద్దకు ఆమెను తీసుకెళ్లాడు. ప్రయాణికులు ఎవరూ లేరని ఆమె ప్రశ్నించగా బస్సు లోపల కూర్చొన్నారని అతడు చెప్పాడు. ఆ మహిళ బస్సులోకి ప్రవేశించగానే లోపలి నుంచి డోర్ లాక్ చేశాడు. ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.

మరోవైపు తొలుత పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఆ మహిళ భయపడింది. ఈ విషయాన్ని తన స్నేహితురాలికి చెప్పింది. ఆమె సహాయంతో స్వర్గేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో వైద్య పరీక్షల కోసం బాధితురాలిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, బస్టాండ్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని దత్తాత్రాయ్ రామ్‌దాస్ గడేగా గుర్తించారు. శిక్రపూర్, శిరూర్ పోలీస్ స్టేషన్లలో అతడిపై దొంగతనం కేసులున్నాయని పోలీస్ అధికారి తెలిపారు. నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు 8 పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.



# తెలుగులోకి 'ఛావా'.. విడుదల ఎప్పుడంటే.!

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం ఛావా . ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్‌జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు నమోదు చేస్తుంది. ఇప్పటికే రూ.370 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.400 కోట్ల మార్క్‌కి దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే విడుదల కావడంతో వేరే భాషలో చూద్దామనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైన విషయం తెలిసిందే.మరోవైపు ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేయాలని కూడా పెద్ద ఎత్తున్న డిమాండ్ వచ్చింది. దీంతో చిత్రయూనిట్ దిగివచ్చి తెలుగులో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను మార్చి 07న తెలుగులో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగు వెర్షన్‌కి డబ్బింగ్ పనులు జరుగుతుండగా.. త్వరలోనే మూవీ నుంచి అధికారిక ప్రకటన వెల్లడించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో విక్కీ కౌశల్ పాత్రకి తెలుగు అగ్ర హీరోతో డబ్బింగ్ చెప్పిస్తున్నట్లు సమాచారం.



# పూజా హెగ్డేతో పెద్ద రిస్క్



కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ నటుడిగా, దర్శకుడిగా కాంచన సిరీస్‌తో మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు కాంచన సిరీస్‌లో మూడు పార్ట్‌లు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన దర్శకుడు లారెన్స్ ప్రస్తుతం కాంచన ఫ్రాంచైజీలో నాలుగో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాడు. ఈ సినిమాలో ఎప్పటిలాగే రాఘవ లారెన్స్ హీరోగా కనిపించనున్నాడు. ఇక హీరోయిన్‌గా పూజా హెగ్డేను ఎంపిక చేశారు. కాంచన 4లో పూజా హెగ్డే కన్ఫర్మ్ అయిన వార్తలు చాలా రోజుల నుంచి వస్తున్నాయి. కానీ తాజాగా సినిమాలో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ఆసక్తికర పుకారు ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పూజా హెగ్డే అనగానే గ్లామర్ పాత్రలు గుర్తుకు వస్తాయి. కెరీర్ ఆరంభంలో ఒకటి రెండు సినిమాల్లో మినహా అన్ని సినిమాల్లోనూ ఫుల్ గ్లామర్ రోల్స్ చేసింది. ముఖ్యంగా ఈమె డీజే, అల వైకుంఠపురంలో ఇంకా చాలా సినిమాల్లో పూజా హెగ్డే గ్లామర్ షోతో అలరించింది. అందుకే పూజా హెగ్డేను ఎక్కువగా స్కిన్ షో పాత్రల్లోనే చూడాలని ప్రేక్షకులు కోరుకుంటారు. ఆమెను కెరీర్ ఆరంభం నుంచి కథలో ప్రాముఖ్యత ఉన్న పాత్రల్లో చూడలేదు, ఒకవేళ అలాంటి పాత్రల్లో నటించినా ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. స్కిన్ షో పై ఆధార పడ్డ కారణంగానే పూజా హెగ్డే ఈ మధ్య కాలంలో సినిమా ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. టాలీవుడ్‌లో ఈ అమ్మడు సినిమాలకు కమిట్ అయి చాలా కాలం అయింది. ఆ మధ్య బాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేసింది. కానీ అక్కడ కూడా పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ప్రస్తుతం లారెన్స్ దర్శకత్వంలో వస్తున్న 'కాంచన 4' సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో చెవిటి - మూగ అమ్మాయి పాత్రలో పూజా హెగ్డేను రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని ప్రచారం జరుగుతోంది. తన గత చిత్రాల్లో హీరోయిన్‌ను గ్లామర్‌గానే చూపించిన లారెన్స్ కాంచన 3 లో నిత్యా మీనన్‌ను డీ గ్లామర్‌గా చూపించాడు. ఇప్పుడు కాంచన 4 లోనూ హీరోయిన్ పూజా హెగ్దేను డీ గ్లామర్‌గా చూపించబోతున్నట్లు తెలుస్తుంది. వరల్డ్ వైడ్ ఆడియన్స్ ను ఆకట్టుకునేలా.. పూజా హెగ్డే వంటి గ్లామర్ హీరోయిన్‌ను డీ గ్లామర్ పాత్రలో చూపించడం అనేది కచ్చితంగా పెద్ద సాహసం అని చెప్పాలి. అది కాకుండా చెవిటి మూగ అమ్మాయిగా పూజా హెగ్దేను చూపించాలి అనుకోవడం ద్వారా లారెన్స్ చాలా పెద్ద రిస్క్ తీసుకుంటున్నాడు అనే అభిప్రాయంను సినీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పాత్రలకు ప్రత్యేకంగా కొందరు హీరోయిన్స్ ఉన్నారని, వారిని కాకుండా ఇలా పూజా హెగ్దేను తీసుకోవడం వల్ల సినిమాను రిస్క్‌లో పెట్టినట్లు అవుతుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. లారెన్స్ పెట్టుకున్న నమ్మకంను పూజా హెగ్డే ఎంత వరకు నెరవేరుస్తుందో చూడాలి.

# అది నా ఫస్ట్ లవ్.. ఇక సినిమాలకు విరామం ఉండదు : సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది.ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

# రాజమౌళి బ్యూటీ సెలూన్‌కి పంపారన్న నటి



జాతీయ ఉత్తమ నటి ప్రియమణి పరిశ్రమలోని అగ్ర కథానాయకులు, టాప్ డైరెక్టర్లతో పని చేసారు. మణిరత్నం, రాజమౌళి, రాజ్ అండ్ డీకే సహా చాలా మంది అగ్ర దర్శకులకు ప్రియమైన నటి. తన కెరీర్ ఆరంభంలోనే ప్రియమణి రాజమౌళితో కలిసి పని చేసారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన యమదొంగచిత్రంలో ప్రియమణి ఒక చార్ట్ బస్టర్ పాట(రబ్బరు గాజులు రబ్బరు గాజులు)లో నర్తించిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్ సమయంలో తనలోని అలసట చూసిన రాజమౌళి వారం పాటు సెలవు ఇవ్వడమే గాక బ్యూటీ సెలూన్ కి వెళ్లాల్సిందిగా సూచించారని ప్రియమణి చెప్పింది. రాజమౌళి గురించి మాట్లాడుతూ..నేను పనిచేసిన కూల్ డైరెక్టర్లలో ఆయన ఒకరు అని ప్రియమణి తెలిపారు. ఆయన మీ గురించి అదనపు శ్రద్ధ తీసుకుంటారు. తీవ్రమైన వేడి వాతావరణంలో పరుత్తివీరన్ కోసం పని చేసిన తర్వాత నేను యమదొంగ సెట్స్‌కి వెళ్ళాను. నా చర్మం టాన్ అయింది. నేను బ్రేక్‌అవుట్‌లతో బాధపడుతున్నాను. రెండు రోజుల షూటింగ్ తర్వాత, రాజమౌళి సార్ నా కళ్ళలో అలసటను గమనించాడు. ఆయన నన్ను పక్కకు పిలిచి ఒక వారం సెలవు ఇచ్చారు. ఆయన బ్యూటీషియన్, సెలూన్‌ను కూడా సిఫార్సు చేశారు. నన్ను ఫ్రెష్‌గా ఉండమని కోరుకున్నారు. అది చాలా ఆలోచనాత్మకం. సెట్‌లో చిరునవ్వుతో నటీనటుల నుంచి ఉత్తమమైన వాటిని వెలికితీయాలని ఆయనకు తెలుసు. మీకు సిద్ధం కావడానికి సమయం కావాలంటే, ఆయన దానిని ఇస్తాడు. మీరు అలసిపోతే, ఆయన మిమ్మల్ని ముందుగానే వెళ్లిపోవాలని చెబుతారు. నేను ఆయనతో పనిచేయడం మిస్ అవుతున్నాను అని ప్రియమణి అన్నారు. బాలీవుడ్‌లో తన ప్రయాణం, పని చేసిన దర్శకుల గురించి ప్రియమణి మాట్లాడారు. హిందీ చిత్రసీమకు ప్రయాణం మణిరత్నం రావణ్‌తో మొదలైంది. కానీ ఆ తర్వాత కొంత గ్యాప్ వచ్చింది. చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో (1,2,3,4 ... డ్యాన్స్ ఫ్లోర్‌లోకి రండి) పాట చేశాను. ఆ తర్వాత కూడా కొంత గ్యాప్ వచ్చింది. ది ఫ్యామిలీ మ్యాన్‌లో నా పాత్రను అందరూ నన్ను గమనించడం మొదలుపెట్టారని నేను అనుకుంటున్నాను. దానికి దర్శక ద్వయం రాజ్ - డికెకి కృతజ్ఞురాలిని. మొదట్లో ఉత్తరాది ప్రజలు నన్ను గుర్తించలేదు. నేను చెన్నై ఎక్స్‌ప్రెస్‌లోని అదే అమ్మాయిని. ది ఫ్యామిలీ మ్యాన్ తర్వాత నార్త్ అంతటా ప్రేక్షకులు నన్ను గుర్తించారని నేను అనుకుంటున్నాను. ఫ్యామిలీమ్యాన్ లో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రను చూసి కొందరు తిట్టుకున్నారు. దాని అర్థం.. నేను ఏదో సరిగ్గా చేసాననే..(నవ్వుతూ). ప్రజలు ఆ పాత్రను ద్వేషిస్తారు. వారు నన్ను ద్వేషించరు. ప్రేక్షకులు నా పాత్రలతో మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరితోనూ కనెక్ట్ అవుతున్నారని నేను భావిస్తాను. రాజ్ అండ్ డీకే ఫ్యామిలీమ్యాన్ స్క్రిప్ట్ ఎంతో బాగా రాసారు. అంతకుమించి అద్భుతంగా తెరకెక్కించారు.రాజ్ అండ్ డికె గురించి ఒక అద్భుతమైన విషయం ఏమిటంటే, వారు ఒక షాట్ తర్వాత వెంటనే కట్ కోసం ఎప్పుడూ అడగరు. ఏదైనా ఆకస్మిక క్షణాలు, లైన్లు బయటపడతాయో లేదో చూడటానికి వారు సన్నివేశాన్ని సహజంగా ప్రవహించేలా చేస్తారు. ఆ ఆకస్మికత నిజమైన మ్యాజిక్‌ను సృష్టిస్తుందని రాజ్ అండ్ డీకేని ప్రియమణి ప్రశంసించారు. సహనటులపైనా .... నటుడు మనోజ్ భాజ్ పాయ్ ఎవరి నటనలోనూ జోక్యం చేసుకోరు. తెరపైకి వచ్చినప్పుడల్లా తన మ్యాజిక్‌ను చూపిస్తాడు. రిహార్సల్స్ చేస్తాడు.. డైలాగ్స్ నేర్చుకుంటాడు. ఖచ్చితత్వంతో ప్రతిదీ తన పాత్రకు అందిస్తాడు అని అతడి గొప్పతనం గురించి ప్రియమణి చెప్పారు. మనోజ్ సర్, మమ్ముట్టి సర్, లేదా మోహన్ లాల్ సర్ లతో కలిసి నటించేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలని నేను ఎప్పుడూ చెబుతాను. రిహార్సల్స్ సమయంలో వారు స్క్రిప్ట్‌కి కట్టుబడి ఉండవచ్చు కానీ వాస్తవంగా టేక్‌లో వారు సీన్ ని ఇంప్రూవైజేషన్ చేస్తారు. మీరు వారి సూచనలపై చాలా శ్రద్ధ వహించాలి. తదనుగుణంగా ఇంప్రూవైజ్ చేయాలి... అని ప్రియమణి చాలా సంగతులే ముచ్చటించారు.

# ఉపాసన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవం.. క్లీంకారతో కలిసి సందడి చేసిన చరణ్ దంపతులు..



టాలీవుడ్ స్టార్ నటుడు రామ్‌చరణ్ సతీమణి, మెగా కోడలు ఉపాసన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. ఫ్యామిలీకి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా తన తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన క్యూట్ వీడియో ఇన్‌స్టా వేదికగా ఉప్సీ షేర్ చేసింది.ఉపాసన తల్లిదండ్రులు శోభన, అనిల్ కామినేని వివాహ వార్షికోత్సవ వేడుకలను కుటుంబ సభ్యులు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. దుబాయ్ బీచ్‌లో కుటుంబం అంతా కలిసి సందడి చేశారు. ఈ వేడుకల్లో ఉపాసన, రామ్ చరణ్‌తోపాటు వారి ముద్దుల కుమార్తె క్లీంకారప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇందుకు సంబంధించిన క్యూట్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఉప్సీ తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక క్లీంకార పుట్టి ఈ జూన్ 20వ తేదీకి రెండేళ్లు పూర్తి కానున్న విషయం తెలిసిందే.

# రేసు రసవత్తరం.. గ్రూప్- బీలో నాలుగు జట్లకూ నాకౌట్ అవకాశం!



**రావల్పిండి-నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు, వర్షానికి అవినాభావ సంబంధం ఉన్నట్టుంది. 2009వ ఎడిషన్ నుంచి ఆ జట్టు ఈ టోర్నీలో ఆడిన 8 మ్యాచ్‌లలో వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అవడం ఇది నాలుగోసారి. రావల్పిండి వేదికగా దక్షిణాఫ్రికాతో జరగాల్సిన మ్యాచ్ వాన వల్ల టాస్ కూడా పడకుండానే రైద్దైంది. దీంతో ఇరు జట్లు తలా ఒక పాయింట్ పంచుకున్నాయి. ఆసీస్, సఫారీ మ్యాచ్ రద్దవడంతో గ్రూప్- బీ లో సెమీస్ పోరు రసవత్తరంగా మారింది. ఈ గ్రూప్‌లో ఉన్న నాలుగు జట్లకూ సెమీస్ అవకాశాలు ఉన్నాయి. అవి ఎలాగంటే..గ్రూప్-బీ లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తలా ఒక మ్యాచ్ గెలిచి మరో మ్యాచ్ రద్దవడంతో చెరో 3 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. తమ తొలి మ్యాచ్‌లలో ఓడిన ఇంగ్లండ్, అఫ్గానిస్థాన్ ఇంకా ఖాతా తెరవలేదు. ఆస్ట్రేలియా, సఫారీలు తమ తర్వాతి మ్యాచ్‌లలో గెలిస్తే మిగిలిన సమీకరణాలతో సంబంధం లేకుండా ఆ జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. కానీ ఇంగ్లండ్, అఫ్గానిస్థాన్‌లతో జరిగే తమ చివరి మ్యాచ్‌లలో ఓడితే అప్పుడు ఆ జట్లకు తిప్పలు తప్పవు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంగ్లండ్, అఫ్గాన్ పోరు.. సెమీస్ రేసులో అన్ని జట్లకూ కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు.. టాప్-2 టీమ్స్‌తో సెమీస్ ఆశలను సజీవంగా నిలుపుకుంటుంది. ఓడిన జట్టు తట్టాబుట్టా సర్దుకోవడమే.ఒకవేళ వర్షం కారణంగా బుధవారం ఇంగ్లండ్, అఫ్గాన్ మ్యాచ్ కూడా రద్దు అయితే అప్పుడు సెమీస్ రేసు మరింత రసవత్తరమవుతుంది. ఇంగ్లండ్.. తమ చివరి మ్యాచ్‌లో సఫారీలను ఓడించి.. అఫ్గాన్లు కంగారూలను మట్టికరిపిస్తే అప్పుడు నాలుగు జట్లకూ తలా 3 పాయింట్లు చేరతాయి. అప్పుడు నెట్ రన్ రేట్ కీలకమవుతుంది. ప్రస్తుతం సౌతాఫ్రికా.. ం2.140 నెట్ రన్‌రేట్‌తో అగ్రస్థానంలో ఉండగా ఆస్ట్రేలియా ం0.475తో రెండో స్థానంలో ఉంది.

# చాంపియన్స్ ట్రోఫీ భద్రతా విధులకు నిరాకరణ.. 100 మంది పోలీసులపై పాక్ ప్రభుత్వం వేటు



**రావల్పిండి-నవభూమి:** ఈ సారి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కి పొరుగుదేశం పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ దేశంలో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన దాదాపు 100 మందికిపైగా పోలీసులపై అధికారులు వేటు వేశారు. చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా కేటాయించిన భద్రతా విధులను నిర్వర్తించేందుకు నిరాకరించిన కారణంగా అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు.పంజాబ్ పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. పలు సందర్భాల్లో వారికి కేటాయించిన విధులకు గైర్హాజరైనందుకు 100 మందికిపైగా పోలీసులను విధుల నుంచి తొలగించారు. 'చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లాహోర్ లోని గడాఫీ స్టేడియం నుంచి జట్లు బస చేసే హోటళ్ల వరకు ఆటగాళ్ల కోసం భద్రతను కేటాయించాం. అందుకోసం పోలీసు అధికారులను నియమించాం. అయితే వారిలో కొందరు విధులకు హాజరుకాలేదు. కొందరు బాధ్యతలను స్వీకరించడానికి పూర్తిగా నిరాకరించారు. ఎవరైనా సరే విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని పంజాబ్ ప్రావిన్స్ ఐజీపీ ఉస్మాన్ అన్వర్ స్పష్టం చేశారు. తొలగింపునకు గురైన వారంతా పోలీసు దళంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్నట్లు తెలిసింది.

# మళ్లీ టాప్‌లోకి కోహ్లీ.. రోహిత్‌కే స్పాట్ పెట్టాడుగా..



**న్యూఢిల్లీ-నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు వరకు టీమిండియాను ఓ సమస్య వేధిస్తూ వచ్చింది. అదే సీనియర్ల ఫామ్. సారథి రోహిత్ శర్మతో పాటు టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పరుగులు చేయడానికి ఆపసోపాలు పడుతుండటంతో మెగా టోర్నీలో భారత్ పరిస్థితి ఏంటి? అని అంతా ఆందోళన పడ్డారు. కానీ ఇంగ్లండ్‌తో సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఫామ్ అందుకోవడం, చాంపియన్స్ ట్రోఫీతో కోహ్లీ టచ్‌లోకి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా విరాట్ మునుపటి స్టైల్‌లో పాకిస్థాన్‌పై ఆడిన యాంకర్ ఇన్నింగ్స్, సెంచరీ కొట్టిన తీరు, మ్యాచ్ ముగిసేవరకు క్రీజులో నిలబడిన విధానానికి అంతా ఫిదా అయ్యారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్‌లో మరింత జోష్ పెంచుతూ టాప్‌లోకి దూసుకొచ్చాడు కింగ్.ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో కోహ్లీ తిరిగి టాప్-5లోకి ఎంట్రీ ఇచ్చాడు. 743 రేటింగ్ పాయింట్లతో అతడు 5వ స్థానంలో నిలిచాడు. పాక్‌పై సెంచరీ అతడికి కలిసొచ్చింది. దీని వల్ల ఒక స్థానం మెరుగవడంతో టాప్-5లోకి దూసుకొచ్చాడు. వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో కోహ్లీ కంటే ముందు హెన్రిచ్ క్లాసెన్ (749 పాయింట్లు), భారత కెప్టెన్ రోహిత్ శర్మ (757 పాయింట్లు), బాబర్ ఆజం (770)లు నాలుగు, మూడు, రెండు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ జాబితాలో భారత వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (817 పాయింట్లు) టాప్‌లో కంటిన్యూ అవుతున్నాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**